
జూలై '63

07-1963

60 N.P




సంసారానికి సరియైన కొలబద్ద లేమిటి?
పెద్ద చదువులా?
మంచి మనసులా?
మధు పిక్చర్స్
కొడుకులు కోడళ్ళు
దర్శకత్వం: మాటలు పాటలు: సంగీతం:
భీమ్‌సింగ్ • శ్రీశ్రీ • పామర్తి
నవయుగ



తొలిమాట



అందగాళ్ళ జాబితాలో బొత్తిగా చేర్చడానికి వీల్లేని హీరో, హీరోయిన్లతో, అదే పాయింటుతో హాలీవుడ్ వాళ్ళు "మార్టీ" అనే అందమైన సినిమా తీశారు. కాథరీన్ హెబ్బర్న్ హీరోయిన్‌గా బోలెడు సినిమాలు తీశారు. మనవాళ్ళు తియ్యలేరని కాదుగాని, అందుకు మరో ఐదారు దశాబ్దాలు పోవాలేమో.

"కురూపి" కథ రాయడానికి కూడా దమ్ములుండాలి. అవి కొడవటిగంటి కుటుంబరావుగారికి పుష్కలంగా వున్నాయి. గడచిన తరంలోంచి ఈ తరం మీదుగా ముందు తరంలోకి తొంగి చూసే ఇద్దరు ముగ్గురు రచయితలలో ఆయన ఒకరిద్దరు. శిల్పంపై ప్రభుత్వం, దృక్పథంలో నవత్వం, ఎప్పటికీ మిసిమి తగ్గని యువత్వం ఆయన కథా లక్షణాలు. ఇవే ఈ సంచికలో [73 వ పేజీ] మేము ప్రచురిస్తున్న పెద్ద కథలోకూడా కనిపిస్తాయి. అది సీరియల్‌గా వేయదగిందైనా, పాఠకులకు నవరసోపేతమైన విందు చేయాలనే ఉద్దేశంతో పూర్తిగా ప్రచురిస్తున్నాము.



జ్యోతి సచిత్ర మాసపత్రిక
బకింగ్‌హామ్ పేట, విజయవాడ-2.

మేనేజింగ్ ఎడిటర్: వి. వి. రాఘవయ్య
విడిప్రతి వెల : 60 న. పై. ఏడాది చందా ఏడు రూపాయలే
సంపుటి 1 జులై 1963 : : సంచిక 6



పాఠక మహాశయా! ఈ నెల

కెనో వారస...

ముఖ్యచిత్రం : డి. బి. ఎన్. వారి "దాగుడు మూతలు"లో సరోజాదేవి. ఎన్. టి. రామారావు.

సంపాదక వర్గం :
నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ,
బాపు, వి. ఎ. కె. రంగారావు, రావికొండలరావు

Edited and Published by V. V. Raghavaiah and
Printed by him at Andhra Printers Ltd.,
Buckinghampet post· Vijayawada-2.

వచ్చే నెల వచ్చేదే



కృష్ణపత్రిక

ఆగస్టు 12వ తేదీ కృష్ణాష్టమి. (మరే. కృష్ణుడు పుట్టిన మూణ్ణాళ్ళకే మనకి స్వతంత్రం వచ్చింది) కనుక వచ్చే సంచిక ఆయన పుట్టినరోజు సంచిక. అంటే విశేషించి కృష్ణలీలల సంచిక. కథలు, నాటికలు, గేయాలు,కార్టూనులు, జోకులు వీలైనంత కృష్ణపక్షంగా వుంటాయి.

పౌరాణిక దృష్టితోనేకాక సాహితీ దృష్టితో చూసినా—కృష్ణుడి పాత్ర లోకోత్తరమైన కల్పన. ఎందరో కవులను,గాయకులను ఉత్తేజపరచిన కల్పన. ప్రేమకు రూపకల్పన. సంగీతానికి స్వరకల్పన.

ఈ పుట్టినరోజు సంచికకు మీకు తోచిన కల్పన మీరూ చేసి పంపండి. అందరం కలిసి అందమైన సంచికను కల్పన చేద్దాం.

ఉత్తరాయణం

మావృత్తి సందేహ నివృత్తికాదు.

* *

మీ (మా) - సారీ - మా (మీ) - వెరీ సారీ. మన 'జ్యోతి' లో వస్తున్న 'మెథడుకు మేథ' 'సాహిత్యపరిచయం' 'క్విజ్' లు వంటివి చూస్తుంటే పిల్లలపత్రిక జ్ఞాపకం వస్తున్నది. అవి మానివేసి, వాటికి బదులు కార్టూన్లో,జోకులో ప్రచురిస్తే బావుంటుందని నా సలహా.

నీలవేణి, మద్రాసు.

* *

'జ్యోన్' నెల సంచికలో వేసిన "పాడిందే పాట"కు అర్థమేమిటో అవగాహన కాలేదు. కాస్త తెలిసేలా వేస్తే ధన్యులము.

కుమార్, జి. రాజమండ్రి

* *

జ్యోతికి శుభాకాంక్షలు !
ఇర్రింకి నరసింహారావు, భీమవరం
థాంక్స్. ఇప్పటికైనా మీకంటపడ్డాం.

* *

"జ్యోతి"ని ముప్పయ్యేళ్ళ లోపువాళ్లే చదవాలని నా అభిప్రాయం. మీరేమంటారు?
ఎస్. నాగేశ్వరరావు, హైదరాబాదు
ఈమాట మీ నాన్నగారుఒప్పుకోరేమో.

* *

ఆ చేతిలో జ్యోతి
ఈ చేతిలో జ్యోతి
అన్నిచేతులలోన
అమరియున్నది జ్యోతి

మీవాడు,
వి. వెంకటేశ్వరరావు, ఏలూరు

* *

సంపాదకులకు లేఖలు వ్రాయడం దాదాపు నాకు వృత్తిలాంటిది. నాకు కొన్ని సందేహాలున్నాయి. తీరుస్తారా ?

కె. రంగారావు, హైద్రాబాదు

* *

....జ్యోతిలో రాను రాను జోకులు తగ్గిపోతున్నాయి. మొట్టమొదట జోకినంత ఎక్కువగా జోకటంలేదు. నారదగారి పోటీ. జోకులపోటీ ఐడియా బాగున్నాయి.

ఆర్వీ సుబ్బారావు, న్యూఢిల్లీ

* *

మీ పద్ధతే నేనూ అవలంబించాను. ఎలా వుంది ? ఇబ్బందిగా వుందా? అంచేత దయ చేసి ఇకనుంచీ తలకిందులుగా జోకులు వగైరా అచ్చెయ్యడం మానెయ్యండి.

ఎన్. చంద్రశేఖరరావు, హైద్రాబాద్

* *

నేను భోజనముందు కూర్చున్నప్పుడు సాధారణంగా ఏదైనా పేపరో, పుస్తకమో పట్టుకుని తింటూ (ఐమీన్ భోజనాన్ని) చదువుతాను. మీ సచిత్ర హాస్యపత్రిక "జ్యోతి"ని మాత్రం భోంచేస్తూ(అన్నాన్ని) చదవడం (జ్యోతిని) పక్కవాళ్ళకి ప్రమాదకరమని ఒకానొక నాటి సంఘటనతో తెలిసొచ్చింది. మరీ అంత నవ్వొచ్చే విట్టులు, కార్టూన్లు వేస్తే ఎలాగండీ ?

టి. ఏ. రాఘవరావు, మద్రాసు

వెయ్యకపోతే ఎలాగ ?

* *

ఆరుద్ర పాదాలు

రసికజన వేద్యమ్ము
లారుద్ర పద్యమ్ము;
లవి స్కాచ్చి మద్యమ్ము
లో కూనలమ్మ

మొదటి మూడు పదమ్ము
లందు లోకవిధమ్ము;
ఇక నాల్గవ పదమ్ము
—ఓ కూనలమ్మ

ప్రాస ఆతని దగుత
బాస ఆతని దయిత;
ఆరుద్రదే కవిత
ఓ కూనలమ్మ

పత్రికలు, సినిమాలు
కవితావధానాలు
ఎంత ఓపిక నీకు
ఓ కూనలమ్మ !

రావి సూర్యప్రకాశరావు, విశాఖపట్నం

* *

రెండు మూళ్ళ ధరించి
రుద్ర ముద్ర ధరించి
రాయు పాటలు దంచి
ఓ కూనలమ్మ !

వి. బి. రెడ్డి, హైద్రాబాద్

* *

ఒకానొక బస్టాప్ దగ్గిరలో ఒక తల్లీ ఆరేళ్ళ కొడుకూ నిలబడ్డారు. వాన కురిసిన రోడ్డుమీద నూనె ఒలికింది కాబోలు రంగులు తేరి మెరుస్తోంది. కుర్రవాడు దానికేసి చూసి "అమ్మా ఇంద్రధనస్సు రోడ్డు మీద పడిపోయిందే" అన్నాడు.

పసివాడి నోట అంత గొప్ప వాక్యం విని ముగ్ధుణ్ణి అయిపోయిన నేను ఆ ఆనందం మీతో పంచుకుందికిది రాస్తున్నాను.

యడ్లపాటి శాయి, 1-9-286/3, విద్యానగర్, హైద్రాబాద్

* *

మీకు తెలుసునో లేదో నేను నాలుగు నెల్లనించి మిమ్మల్ని ఒక్కొలాగ అగ్ని పరీక్ష చేస్తున్నాను. చివరికి మీరే నెగ్గారు. కిందటినెల చందా కట్టేశాను. మీరు గుర్తు పట్టారా ?

ఊ....న....హా....వు

లేదు. మనియార్డరొచ్చిందని పోస్టుమాన్ చెప్పినప్పుడుకూడా కనుక్కోలేము. డబ్బు చేతికిచ్చాక గుర్తించాం. తాంక్యూ.

* *

చందా కట్టమని సూటిగా అడగడానికి మొహం చెల్లక్కాబోలు—మీరు జోకుల రూపంలో డొంకతిరుగుడుగా అడుగుతున్నారు. బాగానే వుంది. కాని అది మరీ టూమచ్ అవుతోంది. నేను ఎరువు తీసుకుని చదివే పాఠకులలో ఒకణ్ణి. కాని ఒకణ్ణే కానని మనవి.

మీరు ఓవర్డూ చేస్తే నేను ఎరువుది కూడా చదవను.

సి. హెచ్. ప్రభాకరశాస్త్రి, వైజాగ్

* *

జానీ జోకర్

మీ పత్రికలో కొన్ని ఎల్లో జోక్సుకూడా వేస్తూవుంటే బాగుంటుంది.

వి. సత్యన్నారాయణ

* *

స్వామీ ! గోపులు అన్న పేరుతో బొమ్మ వేస్తున్న వారు బాపులుగారు కాదు కదూ ?

ఎమ్. కోటేశ్వరరావు, బందరు

కారు. ఆయన తమిళనాడులో అగ్రశ్రేణి చిత్రకారులు. ప్రముఖ తమిళ వారపత్రిక "ఆనంద వికటన్" ముఖచిత్రాలు - లోపల కథలకు చిత్రాలు, కార్టూనులు అసంఖ్యాకంగా వేసినవారు; వేస్తున్నవారు. జ్యోతి ఆరంభ సంచిక ముఖచిత్రం వేసి యిచ్చిన వారు వారే.

రాజకీయ వాతావరణం

మే నెలలో ఇండియాలో అందరి దృష్టిని ఆకర్షించిన సంఘటనలు అమ్రోహా ఫరూకాబాద్, రాజకోట ఉపఎన్నికలలో కృపలానీ, రామమనోహర్ లోహియా, మసానీగార్ల విజయాలుకాగా, జూన్‌లో పెద్ద సంఘటన ఇద్దరు కేంద్రమంత్రుల రాజీనామాలకు ప్రధానమంత్రి ఆమోదం.

వారిలో ఒకరు కేంద్రంలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీం. మరొకరు గనులు, ఇంధనం శాఖల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ. హాఫిజ్ సాహెబ్ రాజీనామాకు కారణం పైన పేర్కొన్న అమ్రోహా ఉపఎన్నికే. సమర్థుడైన మంత్రిగా ఆయన అందరి మన్ననలు చూరగొన్న వ్యక్తి. ఇటీవల కృష్ణా, గోదావరి నదీజలాల వివాదంపై కడునేర్పుతో, దాదాపు నిష్పక్షపాతంగా ఆయన నిర్ణయం చేశారు. అమ్రోహా ఉపఎన్నికలో పోటీ చేయడానికి ఆయన యిష్టపడకపోయినా హైకమాండు ఆయనను నామినేట్ చేసింది. ఆయన పోటీ చేయక తప్పలేదు. ఆయనకు ప్రత్యర్థిగా నిలిచిన వారు భారత రాజకీయాలలో ఉద్దండుడు. ప్రధాని నెహూ్రకు, ఆయన విధానాలకు ప్రబల విరోధి అయిన ఆచార్య జె. బి. కృపలానీ. ఆయనతో పోటీచేసి ఓడిపోవడం కారణంగానే హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీం తన మంత్రిపదవికి రాజీనామా యిచ్చేశారు. నిజానికి, రాజీనామా ఇవ్వవలసిన అగత్యంలేదు. రాజ్యసభ సభ్యులుగా ఆయన మంత్రిపదవిని కొనసాగించి వుండవచ్చు. కాని, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించి, తన ఓటమిని తనపై ప్రజల తీర్పుగా పరిగణించి ఆయన రాజీనామా చేశారు.

ఇక శ్రీ కె. డి. మాలవీయ రాజీనామా మరింత విషాదకర పరిస్థితులలో జరిగింది. కాంగ్రెస్ సోషలిస్టుగా ఆయనపట్ల దేశంలో ప్రతిపక్షాల వారికి ఇదివరకే ద్వేషభావం వుంది. పెట్రోల్ కంపెనీలపట్ల ఆయన విధానాలకు ఆయన సోషలిజమే కారణమని చాలా కాలంగా విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్ ఎన్నికల నిధికి సెరాజుద్దీన్ కంపెనీ అనే ప్రయివేట్ సంస్థచేత కొంత ధనసహాయం చేయించారనే ఆరోపణపై అయనపై పెద్దగా గాలిదుమారం లేచింది. ఈ వ్యవహారాన్ని దర్యాప్తు చేసిన జస్టిస్ దాస్ నివేదికలో ఏమి అభిప్రాయం వెల్లడించబడిందో తెలియదుగాని, ప్రతిపక్షాల ఒత్తిడికి తలొగ్గి ప్రధాని నెహ్రూ శ్రీ మాలవీయ రాజీనామాను ఆమోదించారు.

అనుభవజ్ఞులు, సమర్థులు అయిన ఈ యిద్దరు మంత్రులు కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పుకొనడం విచారకరమైన విషయమే. వారి రాజీనామాల కారణంగా త్వరలో ప్రధాని తన మంత్రివర్గాన్ని పున



ఇద్దరు ప్రెసిడెంట్లు

ర్వ్యవ స్వీకరించనున్నారు.

*　　*

రాష్ట్రపతి రాధాకృష్ణన్ అమెరికా, బ్రిటన్‌ల పర్యటన ఇటీవలే జయప్రదంగా ముగిసింది. డాక్టర్ రాధాకృష్ణన్ ఆ రెండు దేశాలకు కొత్తవారు కాకపోయినా, రాష్ట్రపతిగా ఆయన మొదటిసారిగా వాటిని సందర్శించడం చరిత్రాత్మకమైన సంఘటన. ఉభయదేశాలలోను ఆయనకు అపూర్వ గౌరవసత్కారాలు జరిగాయి. చైనా దురాక్రమణ తరవాత అవి మనకు చేసిన సహాయానికి స్వయంగా వెళ్ళి కృతజ్ఞత తెలుపుకోవలసివున్న తరుణంలో ఆయన ఆ దేశాలలో పర్యటించారు. ప్రెసిడెంట్ కెనెడీ ఇండియాకు సహాయం చెయ్యాలని గాఢంగా వాంఛిస్తున్నారని ఆయనతో సంభాషణలు జరిపిన తరవాత డాక్టర్ రాధాకృష్ణన్ ప్రకటించారు. ఆయుధసహాయం చేయవలసిందిగా అమెరికాను అభ్యర్థించడం ఆయన పర్యటనోద్దేశం కాకపోయినా, మన సైనికావసరాలను గురించి కొంతవరకైనా ఆయన ముచ్చటించి వుంటారని మనం ఊహించవచ్చు. అమెరికా ఉద్దేశాలను గురించి ఇటీవల కలిగిన అనుమానాలు ఆయన, కెనెడీ చేసిన ప్రకటనలు తొలగిస్తున్నవనే చెప్పాలి.

*　　*

జూన్‌లో అంతర్జాతీయ రంగంలో అతి ముఖ్యమైన సంఘటనలే జరిగాయి. వీటిలో ఒకటి అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ముఖాముఖీ చర్చలు జరపాలని అమెరికా, రష్యాలు నిర్ణయించడం ఒకటి.

ఇప్పటికి ఆరేళ్ళనుంచీ ఈ సమస్యపై జరిగిన చర్చలన్నీ విఫలమవుతూనే వచ్చాయి. ఒకరిదేశంలో ఒకరు తనిఖీలు జరిపే వీలులేనంతకాలం అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒడంబడిక వృథా అని అమెరికా మొదటినుంచీ వాదిస్తున్నది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చిన రష్యా చివరకు సూత్రప్రాయంగా అందుకు అంగీకరించింది. సంవత్సరానికి మూడుసార్లు తన దేశంలో తనిఖీ జరగడానికి తాను అంగీకరించగలనని తెలియజేసింది. కాని, కనీసం ఏడెనిమిది సార్లయినా తనిఖీ జరగాలని అమెరికా పట్టుదల. ఈ స్వల్ప విషయంపై జెనీవాలో జరిగిన 17 దేశాల మహాసభ విఫలమైపోయింది.

ఒడంబడిక ఆవశ్యకతను అమెరికా, రష్యాలు రెండూ గుర్తిస్తున్నాయి. అందుచేతనే జులైనెలలో ఉభయదేశాల ప్రతినిధులు మాస్కోలో చర్చలు జరపాలని కెనెడీ, కృశ్చేవ్‌లు నిర్ణయించారు. ఈ చర్చలు జెనీవాలో వలె బహిరంగంగా జరగవు కనుక, రహస్యంగానే జరుగుతాయి కనుక ఉభయులు నిర్మొగమాటంగా బేరాలాడ్డానికి వీలు కలుగుతుంది. ఈ చర్చలు ఫలించి ఒడంబడికే జరిగితే ప్రపంచాన్ని వేధిస్తున్న పెద్ద సమస్య ఒకటి తీరిపోయినట్టే.

*　　*

ప్రెసిడెంట్ కెనెడీ పదవికి వచ్చేముందు, వచ్చిన తరువాత ఆయన అభ్యుదయవాది కావడం మూలంగా అమెరికా విధానాలలో పెద్ద మార్పులు జరుగుతాయని ప్రపంచ ప్రజలు ఆశించారు. ఆ తరవాత ఒకటి రెండు సంఘటనలలో ఆయన నిరాశ కలిగించినా, వెంటనే తేరుకుని స్వతంత్ర విధానాలను అతిసమర్థంగా అవలంబించడం ప్రారంభించారు. ఆయన అభ్యుదయ కాముకత్వం ఇటీవల ఆయన విధానాలలో స్పష్టంగా కనిపిస్తున్నది. దీనికి ప్రబల దృష్టాంతం అమెరికన్ నీగ్రోల పట్ల ఆయన అవలంబించిన దృఢవైఖరి. అబ్రహాం లింకన్ నీగ్రోలకు దాస్యత్వం నుంచి విముక్తి కలిగించి నూరేళ్ళయినా, నేటికీ వారికి ప్రాథమిక స్వత్వాలుకూడా మృగ్యంగానే వున్నాయి. వారు తెల్లవారితో సమానంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థలలో పాల్గొనలేక పోతున్నారు. హోటళ్ళలో, రెస్టారెంటులలో, థియేటర్లలో, బస్సులలో, విద్యాలయాలలో, వారిపట్ల వివక్షణ చూపబడుతున్నది అమెరికా దక్షిణరాష్ట్రాలలో ఈ వివక్షణ మరీ దారుణంగా వుంది.

కాని, ఈనాడు నీగ్రోలు తమ హక్కులకై తలయెత్తున ఉద్యమం సాగిస్తున్నారు. మార్టిన్ లూథర్‌కింగ్ నాయకత్వాన గాంధీజీ పద్ధతులలో శాంతియుత సత్యాగ్రహంద్వారా తమ హక్కులను సంపాదించుకొనడానికై పోరాడుతున్నారు. అర్కాన్సాస్, అలబామా, మిసిసిపీ, జార్జియా, ఫ్లారిడా మొదలైన దక్షిణరాష్ట్రాలలో జాతి వివక్షణ ఎంత



ప్రబలంగావుందో, నీగ్రోల ప్రతిఘటనోద్యమం అంత ప్రబలంగా వుంది.

మొన్న అలబామా యూనివర్సిటీలో చేరడానికి వచ్చిన ఇదరు నీగ్రోవిద్యార్థినీ, విద్యార్థులను గవర్నర్ వాలెస్ స్వయంగా అడ్డగించాడు. ఇది అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పుకు, ప్రెసిడెంట్ ఉత్తర్వులకు ధిక్కారం. చివరకు ప్రెసిడెంట్ దృఢవైఖరి అవలంబించి ఫెడరల్ సైనికదళాల సహాయంతో ఆ ఇద్దరు నీగ్రోలను యూనివర్సిటీలో చేర్పించారు. ఇది అమెరికన్ నీగ్రో ఉద్యమానికే కాక, ప్రెసిడెంట్ కెనెడీ, ఆయనతో పాటు తమ సాంఘిక వ్యవస్థకు చీడపురుగువంటి జాతి విచక్షణను అసహ్యించుకొంటున్న లక్షలాది అమెరికన్ అభ్యుదయ వాదులకు కూడా గొప్ప నైతిక విజయం.

జాతి విచక్షణను అంతం చేయడానికి కెనెడీ మరికొన్ని చర్యలు గైకొన్నారు. హోటళ్ళు, థియేటర్లు మొదలైన వాటిలో నీగ్రోలపట్ల విచక్షణ చూపడాన్ని చట్ట విరుద్ధం చేయాలని కాంగ్రెస్‌ను కోరడం వీటిలో ముఖ్యమైనది.

*　　　*

అంతర్జాతీయంగా అందరి దృష్టిని ఆకర్షించిన మరొక మహత్తర సంఘటన రష్యా తాజాగా సాధించిన మరొక రోదసీ విజయం.

ఇప్పటికి అమెరికా నలుగురిని, రష్యా నలుగురిని రోదసిలోకి ప్రయోగించి సురక్షితంగా తిరిగి నేలకు దింపగలిగారు. అయితే ఈ ఎనిమిదిమంది పురుషులే ఈసారి రష్యా ఒక పురుషునితోపాటు స్త్రీనికూడా రోదసిలోకి పంపించింది ఆమె పేరు వాలెంటీనా తెరిష్కోవా. 26 సంవత్సరాల అందమైన యువతి. ఆమెకంటె రెండురోజులు ముందుగా రోదసిలోకి వెళ్ళిన కర్నల్ బైకోవ్‌స్కీతోపాటు ఆమె కూడా జయప్రదంగా రోదసీ యాత్ర చేసి తనదేశానికి ఘనకీర్తి నార్జించింది. వారిరువురు ప్రయాణం చేసిన రోదసీ నౌకలు ఒక దానికొకటి అతి



వాలెంటినా తెరిష్కోవా

సమీపంలో తిరగడం, వారు పరస్పరం టెలిఫోన్‌లద్వారా సంభాషించుకొనడం జరిగింది. ఇతర గ్రహాలకు మానవులను పంపించాలని రష్యా చేస్తున్న ప్రయత్నాలు ఈ ప్రయోగంతో సాఫల్యానికి మరింత చేరువైనాయి. రోదసీ యాత్రలకు, ముఖ్యంగా రాకెట్ ప్రయోగ సమయంలో కలిగే కుదుపునకు, రోదసీ నౌకలో భారరహిత స్థితికి పురుషులతో సమానంగా స్త్రీలుకూడా తట్టుకోగలరనేదికూడా దీనితో ఋజువైంది.

*　　　*

సామ్రాజ్యాలు పతనం కావడానికి, మహాయుద్ధాలు జరగడానికి పూర్వకాలంలో స్త్రీల బాధ్యత ఎంతవరకూ వుండేదో తెలియదుగాని, ప్రస్తుతం మాత్రం ఒక స్త్రీ కారణంగా ఒక ప్రభుత్వం పతనం కావడానికి సిద్ధంగా వుంది. ఆ స్త్రీ పేరు మిస్ క్రిస్టైన్ కీలర్. ఆ ప్రభుత్వంపేరు మాక్మిలన్ ప్రభుత్వం.

బ్రిటన్‌లో టోరీ ప్రభుత్వానికి సూయజ్ రభస తరవాత పెద్ద ప్రమాదంగా పరిణమించింది మిస్ కీలరేనని "టైమ్" పత్రిక వ్రాసింది. సూయజ్ కారణంగా ఆంథొనీ ఈడెన్ రాజకీయ జీవితం నుంచి నిష్క్రమించినట్టే, ఇప్పుడు హెరాల్డ్ మాక్మిలన్ నిష్క్రమించగల సూచనలు కనబడుతున్నాయి.

ఆయన ప్రభుత్వంలో యుద్ధశాఖామంత్రిగా వున్న జాన్ ప్రొఫ్యూమో మిస్ కీలర్ అనే "మోడల్" యువతితో సంబంధం పెట్టుకున్నాడు. ఇలాంటివి ఇదివరలో బ్రిటిష్ చరిత్రలో ఎన్నో జరక్కపోలేదు గాని ప్రొఫ్యూమో ఉదంతం ఇంత రభసగా తయారు కావడానికి వేరే కారణాలున్నాయి. మిస్ కీలర్‌కు ప్రొఫ్యూమోతోపాటు మరొక ప్రియుడుండేవాడు. అతడు బ్రిటన్‌లోని సోవియట్ దౌత్యకార్యాలయోద్యోగి ఇవానోవ్. ప్రొఫ్యూమో ఒక తలుపు తెరుచుకుని వెళ్ళిపోతే, మరొక తలుపు తెరుచుకుని ఇవానోవ్ వచ్చేవాడట. యుద్ధశాఖా మంత్రిత్వం కీలకమైన పదవి. రక్షణ రహస్యాలను కాపాడవలసిన బాధ్యతగల పదవి. మరి కీలర్ ఇంటిలోనో, మరొక చోటనో ప్రొఫ్యూమో, ఇవానోవ్‌లు కలుసుకోకుండా వుండి వుంటారా? ప్రొఫ్యూమో బ్రిటిష్ రక్షణ రహస్యాలను ఇవానోవ్‌కు చెప్పకుండా వుండి వుంటాడా? అని సహజంగానే బ్రిటన్‌లో అనుమానాలు కలిగాయి. ఈ అనుమానాలు నిరాధారాలో కాదో తెలియదుగాని, అవి మొత్తం మాక్మిలన్ ప్రభుత్వానికే అప్రతిష్ఠ తెచ్చిపెట్టాయి.



జాన్ ప్రొఫ్యూమో

అంతేకాదు; ప్రొఫ్యూమో ఉదంతంపై కామన్సు సభలో కొన్ని నెలల క్రితం చర్చ వచ్చినప్పుడు అతడు తనకు కీలర్‌తో అక్రమ సంబంధమేమీలేదని బొంకాడు. కాని క్రమంగా తన రహస్యం బయటపడడం ప్రారంభించేసరికి తను బొంకినమాట నిజమేనని ఒప్పుకుంటూ మంత్రిపదవికి రాజీనామా పెట్టేశాడు. తనిపై యింత పెద్ద రగడ జరగడానికి కారణం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా అబద్ధాలాడడమే.

అతనితోపాటు ప్రధాని మాక్మిలన్ వ్యక్తిగతంగా అపకీర్తి పాలుకావడానికి కారణం - అటువంటి అబద్ధాలకోరును ఆయన మంత్రివర్గంలో ఎలా వుండనిచ్చాడని. దేశమంతటికీ తెలిసిపోయినా కీలర్‌తో వ్యవహారాన్ని గురించి ఆయన ఎందుకు తెలుసుకోలేక పోయాడని. వదంతులు చెలరేగిన తరవాతకూడా వాటిని నిర్లక్ష్యం చేసి ఎందుకు వూరుకున్నాడని. చివరకిది ఆయన ప్రధాన మంత్రిత్వానికే ఎసరు పెట్టగలదిగా పరిణమించింది అంతేకాదు; తిరిగి త్వరలో ఎన్నికలు జరిగితే టోరీ పరిపాలనకే స్వస్తి చెప్పించగలదిగా పరిణమించింది. ●

మీ లో మీ కు పో టీ

1,116 (న.పై.) బ హు మ తి

వచ్చేనెల పోటీకి 'విషయం.' మీరు కొత్తగా ఏం సృష్టించక్కర్లేదు. జూను నెల ముప్పయి రోజుల్లోనూ తెలుగుపత్రికల్లో ప్రచురితమైన ఏ నవ్వొచ్చే నిజమైన వార్తనయినా సరే కత్తిరించి కార్డుమీద అంటించి పోస్టు చేయండి. ఏ పత్రికలోదో, ఏ తారీఖో చెప్పాలి సుమండీ. వచ్చిన వాటిలో నచ్చిన దానికి వెయ్యినూట పదహారు (న. పై.లు) బహుమానంగా యివ్వమని 'నారద' గారు సిఫార్సు చేస్తున్నారు.

ఈ నెల పోటీ రిపోర్టు : నారదగారికి సంపాదక వర్గంలో ఒకరైన నండూరి రామమోహనరావుగారు రాసిన ఉత్తరంలోంచి ఒక వాక్యం. "వేలం పోటీ అంతగా జనాన్ని ఆకర్షించలేదో, అర్థంకాలేదో మరీ బాగా తక్కువొచ్చాయి"

పట్టుమని పదిమందికూడా పాల్గొనలేదు. అనంతపురం నుంచి పి. నాగ రాజారావుగారు ఒక వేలము ప్రకటన పంపారు. "ఇందు దగా, మోసములేదు" అని హరిశ్చంద్రుడి చేత అనిపించారు గాని అందులో చమత్కారం, కల్పన మొదలైనవి లేవు. విజయవాడనుంచి 'తార' అనే మారుపేరు వారు 'గొప్ప బహిరంగ వేలం నోటీసు పంపారు. అది 'దండోరా' కి పనికొస్తుందిగాని దైనిక పత్రికల్లో వేసేదికాదు. చిలకలపూడి నుంచి పింగళి విజయ సూర్యనారాయణరావుగారు నక్షత్రకుడి "బహిరంగ ప్రకటన" పంపారు. పంపడం బాగానేవుంది గాని పంపించినది బాగాలేదు. ఇతరుల గురించి చెప్పక్కర్లేదు.

ఇక గెలిచిన నోటీసు ప్రకటిస్తున్నాం. పంపిన వారికి బహుమతి పంపుతాం.

వేలం ప్రకటన

కాశీ సబుకోర్టులో....

O. S. 22/62 E. P. 76/63

Between :-

విశ్వామిత్రమహర్షి—D. H. R. &

సత్యహరిశ్చంద్ర —J. D. R.

ఈ నెంబరు దావాలో విశ్వామిత్రమహర్షిగారు డిక్రీ హోల్డరై యున్నారు. D. H. R. గారి బాకీ కొంతవరకు తీర్మానమయినది. సదరు మిగిలిన బాకి పూర్తి తీర్మానము కొరకు ఈ వేలం అవసరమయి వున్నది. J. D. R కి నేడు స్థిరాస్తులు ఏమియు లేనందున చరాస్తి వేలం వేయబడు చున్నది.

ఈ నెంబరు J. D. R. తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి డి. 21–6–'63వ తేదీన వేలము వాయిదా అయివున్నది. సదరు వేలము రోజు ఉదయము 11 గంటల లగాయితు పై కోర్టులో పాట పాడబడును. కావలసినవారు కొనుక్కోవచ్చని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూలు

ప్రస్తుతం కాశీ సబురిజిష్ట్రారు వారి యిలాకా కాశీ మునిసిపాలిటీ యేరియాలో వున్నటువంటిన్నీ యీ నెంబరు ప్రతివాదికి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగినటువంటిన్నీ, మహా పతివ్రత, సాధ్వి అయినటువంటి ప్రతివాది భార్య శ్రీమతి చంద్రమతి.

Up get price 25, 000 రూపాయలు

N. B :- E. C. దాఖలా ఏ విధమైన అన్యాక్రాంతములు లేవు. "ఈ చరాస్థిని వేలములో ఖరీదుచేసిన వారు ఈ **J. D. R.** కుమారుడైన చి॥లోహితాస్యుని పోషించవలెను" అన్న షరతుకు లోబడి వేలము కావలెను.

కె. సీతారామారావు B. A. LL. B
Advocate J. D R.
(చెమ్మనగిరిపేట, మచిలీపట్నం)

జోకుల పోటీ

ఈ పోటీలో పాల్గొన్న వాళ్లు పంపించిన ఏ ఒక్క జోకులోనూ జోక లేదని కిందటి నెలలోనే చెప్పాం. మళ్ళా అదే ఈనెల కూడా మేము పునరుక్తి చేస్తే పోటీదారులు దానిని ఒక తెలుగు జోకు కింద తీసుకుంటారేమో అని భయపడుతున్నాం. (అన్నట్టు—తెలుగు జోకుకీ ఇంగ్లీషు జోకుకీ తేడా మీకు తెలుసనుకుంటాం. ఇంగ్లీషులో 'జోకు' అనే మాటకు అర్థాలు చతురోక్తి, హాస్యోక్తి అనేవి. అసలు సిసలు అచ్చ తెలుగులో 'జోకు' అనే మాటకు 'తిట్టు' 'తిట్టుట' అనే అర్థాలున్నాయి. ఏఒట్టు పెడితే ఆ ఒట్టు. కావలిస్తే శబ్ద రత్నాకరం చూడండి. తెలుగు జోకు శుద్ధ తిట్టు!)

'జోక' అనే అకారాంతమైన మాటకు కూడా మీకు అర్థం తెలుసు. జోక అనగా అందం, బాగు, వగైరాలు. (జోకుల పోటీ రామాయణంలో ఈ అర్థాల పిడకలవేట సంపాదకుడు ఎందుకు చేస్తున్నాడా అని మీరు ఆశ్చర్య పడిపోతూ వుండవచ్చు. వచ్చిన జోకులు ఏమంత చెప్పుకోదగివి కావు కనుక జోకు జోకడాల అంతరార్థాలు తీయడంవల్ల పేజీ నిండుతుందనే సదుద్దేశం తప్ప ఇంకొకటి ఎంతమాత్రం కారణం కానేకాదు.)

మేంకోరినదిఒకానొక పాత జోకు తీసుకొని దానికి కొద్దిగా మెరుగులు దిద్ది కొత్తదాన్ని చెయ్యమన్నాము. కాని, పెక్కుమంది ఈ షరతును పాటించనేలేదు. పాటించినవారు పక్కగా పాటించలేదు.

పంపిన పాత జోకులలో "మీరు మాల - అవును మాదిగా" వంటివి, "కుక్కపిల్ల, కోడిపెట్ట, కుమ్మరిమొల్ల" వంటివీ కూడా వున్నాయి.

ఒకే ఒక్క జోకు ఏకమేవా అద్వితీయం అంటూ మేం పెట్టిన షరతుకు దగ్గరోవుంది. అది పంపినవారికి ధన్యవాదాలు చెప్తూ వెయ్యినూట పదహారు నయాపైసలు పంపుకొంటున్నాము.

బహుమతి పొందిన జోకు

పోలీసు : ఏయ్. సైకిలాపు.

సైకిలువాడు : దీనికి బెల్లు ఒక్కటే కాదు. బ్రేకులుకూడా లేవు.

పోలీసు : అదికాదు లేవయ్యా! నన్నుకూడా డబుల్ లోడు తీసుకుపోవయ్యా. కొంచెం పనుంది అటుపక్క.

పంపినవారు :

—కొంచాడ సోమేశ్వరరావు, (సోంపేట)

రాజధాని కైఫియత్

సంజీవరెడ్డి : సంజీవయ్య

"శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రంలోనే వుంటారా ? ఊరువదలి వెళ్ళిపోతారా ?

ఇదీ యిప్పటి ప్రశ్న.

"సంజీవరెడ్డిగారికి అక్కడెక్కడో గవర్నరు పదవి యిస్తామన్నారట; ముఖ్యమంత్రి పదవిని ఖాళీచేసి కేంద్రంవాళ్ళ రమ్మంటున్నారట".

"శ్రీ సంజీవయ్యనే ముఖ్యమంత్రిగా మళ్ళీ రాష్ట్రానికి వెళ్ళమంటున్నారట"

"అబ్బే కాదండీ. సంజీవయ్య అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగానే వుంటారు. ముఖ్యమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగాని. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగాని అవుతారట...."

ఇదుగో ఈ టాటాల చిచ్చుబుడ్డి వార్తలు యెప్పటికప్పుడు మహా తాజాగా వినిపిస్తున్నాయి. రాజధానిలో, మరి ఇతర ప్రదేశాల్లో కూడా.....

చాలామందికి చిత్రంగానే వుంది.

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రానికి తిరిగి వచ్చి, ముఖ్యమంత్రి పదవిని చేబట్టి, సంవత్సరంపైన యింకా అర్థ సంవత్సరమైనా కాలేదే- "అయిదేళ్ళ జీవితం"లో ఇంకెంతో భాగం మిగిలివుంది గదా ?

అప్పుడే యెందుకు ఈ వదంతులు వగైరాలు ?

ఈమాటే సంజీవరెడ్డి కూడా అంటున్నారు—ఇంటా, బయట కూడా (ఇంటా అంటే అసెంబ్లీలోలెండి)

మొన్నకూడా రాసుకున్నారు ప్రభుత్వం ప్రకటించే "ఆంధ్రప్రదేశ్" పత్రికలో.

(ఆయన ఇక్కడ పత్రికలవాళ్ళను కలుసుకోవటం లేదుగా. అందుకే ఆయన తన ఉద్దేశ్యాలన్నీ 'ఆంధ్రప్రదేశ్" లోనే రాసుకుంటున్నారు. ఆయన పత్రికలవాళ్ళను కలుసుకోకపోవటానికి గల కారణం అంటారా ? అది అడగ్గూడదు మీరు.)

తాను రాష్ట్రం వదలి వెళ్ళిపోతున్నట్టు యెవరో "గాసిప్ మాంగర్సు" పత్రికల వాళ్ళచేత రాయిస్తున్నారంటా రాయన.

"నాకు పెద్ద పదవు లక్కరలేదు అంటుంటే, అబ్బే. మీకు తెలియదు. మీరు చాలా పెద్దవాళ్ళు, పెద్ద స్థానాల్లోనే వుండాలి, అంటూ యెందుకు చెప్పండి వీళ్ళంతా" అని అడుగుతారు ఆయన. ఇది ధర్మమేనా అంటారాయన.

శ్రీ సంజీవరెడ్డి అనుయాయులు "చూశారా ! ఇదే ఈ 'డిసిడెంట్లు' (తిరుగుబాటు దార్లంటే సరిపోదు)చేసే కుతంత్రం" అంటారు.

"కాంగ్రెసుపార్టీ యెన్నికలు రేపొద్దున వస్తున్నాయని, సంజీవరెడ్డి వెళ్ళిపోతున్నారంటూ, బూచి, బూచి అని చూపించి, మా వాళ్ళనందరిని బెదరకొట్టి చీలదీద్దామని చూస్తున్నారు. అదీ అసలు విషయం"

"సంజీవరెడ్డిగారెక్కడికి వెళతారండీ!" అంటారు.

వీధి మానిసికి అంతా అయోమయంగా వుంది.

ఆఫీసర్లకు అంతకంటె మరీనూ.

అంతా అస్తవ్యస్తమే.

ఆఫీసులో కాయితాలు కూడా బెదిరిపోయి అయోమయంగా వున్నాయి .... కదలటం లేదు.

అసలింతకీ సంజీవరెడ్డి వెళతారా ? వుంటారా ?

వెళితే ఆఖాళీలో యెవరిని భర్తీ చేస్తారు?

అసలు ప్రమాద మేమిటంటే,

ఆ రెండవ విషయాన్ని సంజీవరెడ్డిగారి మంత్రివర్యుల్లో అతి ముఖ్యులే. అద్దాల్లోకి చూచుకుంటూ తర్కించుకుంటున్నారట.

కాలర్లు సర్దుకొని, కాస్తంత భుజా లెగరేసుకుంటూ. యెవరికీ అర్థంకాని చిరునవ్వులు తమలోతాము నవ్వుకుంటూ ముందడుగు లేస్తున్నారట....

సరిగ్గా ఈ విషయమే శ్రీ సంజీవరెడ్డిని మరింత ఆందోళన పరుస్తోంది. మైనారిటీ వెళ్ళిన కొడుకును చూస్తూ తండ్రి పడే ఆందోళనే ఆయనా పడుతున్నారట.

"జూలియస్ సీజర్ల" కు, "బ్రూటస్" లు కూడా వుంటారుగా అంటున్నారు రాజధానిలోని రాజకీయ వ్యాఖ్యాతలు.

దేశంలో "ఫార్వర్డు ట్రేడింగ్"కు అత్యయిక పరిస్థితి అడ్డులేకుండా మొరార్జీభాయి వసతి కలిగించారుగా !

ఇహ నేం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్పెక్యులేషన్ వ్యాపారం చాల ముమ్మరంగా సాగుతోంది.

అసలింతకీ బలం యెవరికి ఎక్కువ వుందంటారు ? సంజీవయ్యకా ? సంజీవరెడ్డికా? అని అడిగాడు ఒక సుబ్బారాయుడు అమధ్య.

ఓయి సుబ్బారాయుడూ ! అసలు మెజారిటీ సంజీవయ్యదీ కాదు, సంజీవరెడ్డిదీకాదు.

రాజకీయాల్లోని "గోడమీద పిల్లులదే" అసలు మెజారిటీ అన్నారు రాజకీయ పిష్టాతులంతా ఒక్కుమ్మటుగా గందరగోళంగా నవ్వుతూ.

ఏది యేమైనా పార్టీ యెన్నికలు సెప్టెంబరు నాటికి పూర్తికావాలి. అప్పుడుగాని యెవరిసరుకూ అంతుతేలదు. మొగ్గు యెటు వేపో అప్పుడే సరిగ్గా తెలుస్తుంది.

అప్పుడే గోడమీద పిల్లులన్నీ గోడదిగి వచ్చి ఓదరంగంలో యేదో ఒక పక్క జేరతాయి. ఇహ అక్కడనుంచీ సాగుతుంది, ఆట ముమ్మరంగా.

శ్రీ సంజీవరెడ్డి వుంటారా, లేకపోతే వెళ్ళిపోతారా అనేది తరువాతే తేలుతుంది.

రాబోయే అయిదారేళ్ళ రాజకీయ భవిష్యత్తు రాబోయే అయిదారు నెలల సంఘటనల మీదే ఆధారపడివుంది.

ఏం జరుగుతుందో చూద్దాం.

ఇది భాగ్యనగరమేనా ?

ముక్కోటి ఆంధ్రుల ముఖ్యపట్టణం భాగ్య నగరంలో లోపించిందల్లా 'భాగ్యమే'. సుఖ జీవనమే.

అన్నం తింటుంటే నోట్లోకి ముద్దెక్కకముందే సర్కారువారి దీపాలు ఆరిపోని రోజంటూ లేదు. మళ్ళీ యెప్పుడు ప్రత్యక్షమవుతాయో యెవరికీ నమ్మకం లేదు.

పంచదార కోసం బజారుకెళ్ళిన మనిషి పసిపిల్లాడి పాలల్లోకైనా పంచదార తెచ్చుకోగలడనే నమ్మకం పంపించే యింట్లోవాళ్ళకు లేనేలేదు.... వెళ్ళేమనిషికి అసలే లేదు.

బస్సులు సకాలంలో నడుస్తాయని, ఆఫీసుకు వేళకు వెళ్ళగలమని యెవరికీ నమ్మకం లేదు. కుస్తీ పట్టకుండా, చొక్కాలు పాడు చేసుకోకుండా కోతిలా యెన్నడైనా బస్సు యెక్కగలమని యెవరికైనా నమ్మకం వుందా

క్షణక్షణానికి తారాపథంలోకి పారిపోతున్న ధరలు....

పంచదార దొరకటంలేదని హోటళ్ళల్లో కాఫీ ధర పెంచారంటే కొంతవరకు మనను మనం సముదాయించుకోవచ్చేమో (చేసేదిలేక)

కాని ఇడ్లీ, పెసరట్టు వగైరా ధరలుకూడా పెంచటానికి కారణ ?

కోపంవచ్చి ఆ హోటలు కెళ్ళి కాఫీ తాగవద్దనుకుంటే.... ఖర్మ ! ప్రతి హోటలు అంతేగా !

హోటళ్ళవాళ్ళకు సంఘం వుంది. అందుకే వాళ్ళంతా ఒక్కమాటు రేట్లు పెంచేసి అచ్చు కాయితాలు అంటిస్తే - యే సంఘాలు లేని "కచటతప"ల లాంటి కాఫీలు తాగే వాళ్ళంతా చచ్చినట్టు వాళ్ళడిగిన డబ్బులిచ్చేస్తున్నారు.

....

నెల నెల తారుమారయే లెఖలతో నెలసరి బ్రతుకుల "గుమాస్తాగాళ్ళు" యేనెలా బడ్జెట్టు సర్దుకోలేక "డెఫిసిట్ ఫైనాన్సింగ్" లో భారత ప్రభుత్వాన్ని మించిపోతున్నారు.

ఇదీ వరస.

యేదీ నమ్మకంలేదు.

అన్నీ నమ్మకంలేని బ్రతుకులే.


నమ్మకం వున్నదల్లా ఒక్క విషయంలో. ఎంత అల్లరి చేసినా, యెంత జట్టు పీక్కున్నా మధ్యతరగతి గాళ్ళ త్రిశంకు స్వర్గం మాత్రం యెప్పుడూ యింతకంటె దిగజారిపోతుందని యెప్పుడూ మనం నమ్మవచ్చు.

మన రాజధాని !

సరిగ్గా శాసనసభకుముందు ఐస్ఫ్యాక్టరీ వెనుకగా, ఆలిండియా రేడియోకు ప్రక్కగా వున్న పోస్టాఫీసు బోర్డు చూడండి.

"తంతె తపాలాశాఖ" అని వుంటుంది.

—అనంతం


నా మీసాల మీద నిమ్మకాయలు నిలబెడతా


కూనలమ్మ పదాలు

ఆరుద్ర




అతివ పురుషుని దీటు
అనుచు నభమున చాటు
ఆడ కాస్మోనాటు
ఓ కూనలమ్మా !

ప్రజలు చేసెడి పొదుపు
ప్రభుత ఫ్యాడుల మదుపు
సంసు. యాత్రలో కుదుపు
ఓ కూనలమ్మా !



[illegible]ుని సన్నని నఖము
చంద్ర బింబపు ముఖము
గిల్లినపుడే సుఖము
ఓ కూనలమ్మా !

నరములందున కొలిమి
నాగుపాముల చెలిమి
అల్పబుద్ధుల కలిమి
ఓ కూనలమ్మా !



గడ్డిపోచలు పేని
గట్టి ఏనుగు నేని
కట్టువాడే జ్ఞాని
ఓ కూనలమ్మా !

మమత పగిలే గ్లాసు
మనికి గుర్రపు రేసు
చిట్టచివరకు లాసు
ఓ కూనలమ్మా !

కసిని పెంచే మతము
కనులుకప్పే గతము
కాదు మన అభిమతము
ఓ కూనలమ్మా !



కయ్యమాడెడి యువతి
తియ్య విలుతుని భవతి
తనకు తానే సవతి
ఓ కూనలమ్మా !

ఎద్దునెక్కెను శివుడు
గద్దపై మాధవుడు
ఘనుడు మన మానవుడు
ఓ కూనలమ్మా !




తెల్లవారల హాజము
తెల్లవారుట నిజము
లేచె నీగ్రో వ్రజము
ఓ కూనలమ్మా !

కటిక మూర్ఖుల క్రొవ్వు
కరగజేసెడు నవ్వు
పాప చల్లని నవ్వు
ఓ కూనలమ్మా !



పెరుగుచుండే అప్పు
కరచుచుండే చెప్పు
కాను పించని నిప్పు
ఓ కూనలమ్మా !

కసరు తేనెల వంటి
కథలు కుత్తుక బంటి
నింపు కొడవటిగంటి
ఓ కూనలమ్మా !



సీతాపతి మేడెక్కుతూ మెట్లు వంకర తిరిగిన చోట ఆగాడు. అక్కడ నుంచి అతనికి కనబడ్డ దృశ్యం అతన్ని అడుగు ముందుకి వెయ్యనివ్వలేదు.

వెంటనే మొహం తిప్పుకున్నాడు సీతాపతి. కిందకి దిగిపోదా మన్నట్టుగా మనిషి తిరిగాడు.

రవణమ్మా, అప్పారావూ ముందు పడిపడ్డారు, ఒకరి చేతుల్లోంచి వొకరు. తరవాత ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. నవ్వుకుందామని యిద్దరికీ అనిపించింది, గాని ఒకరూ నవ్వలేకపోయారు. ఒక్కక్షణం ఇద్దరికీ

ఏమీ తోచక బెరుగ్గా చూసుకున్నారు. మాటా రాలేదు, ఎవరికీను.

ఆఖరికి రవణమ్మే ముందు మాట్లాడింది.

"ఏంకావాలి నాన్నా ? రా !—" అంటూ చక చకా తండ్రి నుంచున్న వేపు వెళ్ళింది.

"ఏం లేదులే అమ్మా"- అని అప్పటి కప్పుడే ఐదారు మెట్లు దిగిపోయాడు సీతాపతి.

సీతాపతి వెళ్ళడం గమనించిన అప్పారావు మెట్ల చివరదాకా వొచ్చేసి "వెళ్ళి కనుక్కో- ఏం కావాలో పాపం !" అన్నాడు.

"అబ్బా. నే వెళ్ళను" అంది రవణమ్మ సిగ్గుతో.

"ఏడిసినట్టుంది తెలివి. ఏమిటానిగ్గు ! - ఇంతలోనే ఏం కొంప మునిగింది ? వెళ్ళు వెళ్లు -"

"అయినా మీరు మరీనండీ - పట్టపగలు ఆరుబైట. ఛీ-" అని సిగ్గుపడింది రవణమ్మ.

అప్పారావు శృంగారంగా నవ్వాడు. తల గోక్కున్నట్టు నటించి "ఓహో—పగలు కదూ, మరిచేపోయాను ! సరేలే చీకటడ్డాకే వస్తాను" అని చిరునవ్వుతోనే చక చకా మెట్లు దిగి వెళ్ళాడు.

సీతాపతి మెట్లగది అవతల స్తంభం దగ్గిర ఏమీ తోచక నిలబడ్డాడు.

అప్పారావు రావడం, విసుక్కుగా కింది గదిలోకి వెళ్ళి తల దువ్వుకోడం, చొక్కా మార్చుకోడం, చెప్పులు తొడుక్కొని బైటికి వెళ్ళిపోడం, క్రీగంట గమనిస్తూ నించు న్నాడు సీతాపతి.

"ఇందులో ఎవరి తప్పు మాత్రం ఏముంది ?" అనుకున్నాడు.

లేదు. ఇప్పుడు జరిగిందాల్లో ఎవరి తప్పూ లేదు.

రెండేళ్ళ గుడ్డుని తన చేతుల్లోవొదిలి - ఆనాడు నరసమ్మ కన్ను మూసినప్పుడే జరిగిపోయింది తప్పు....

లేని పోని బాధలు వూహించుకొని, పచ్చని జీవితమూ, వెచ్చని వయసూ వొదిలి, రెండేళ్ళ పాపని అక్కగారు పార్వతమ్మ చేతుల్లో వొదిలి కొత్త బాధలు సృష్టించుకోకుండా, మిలిట్రీలో చేరి పోకుండా ఆనాడు సరిదిద్దుకోవలిసిన తప్పు అది.

ఇప్పుడనుకుంటే మాత్రం ఏం లాభం ?

పన్నెండేళ్ళ సర్వీసు పూర్తిచేసుకొని, సందిటినిండా డబ్బూ ఆర్జించుకొని, తిరిగొచ్చిన వేళకి—

రవణమ్మ గుమ్మటంలా ఎదిగి పోయి ప్రతిలా అలంకరించుకొని గుమ్మంలోనే ఎదురొస్తే -

చూసీ చూడగానే ఇది వాళ్ళమ్మా, ఇదేనా—అని ఓ లిప్త కంగారు పడ్డాడు.

ఎదిగొచ్చిన అమ్మాయిని చూస్తే కలిగిన ఆనందంతోబాటు ఎదురొచ్చిన సమస్య కూడా స్ఫురించి బెదురూ పడ్డాడు.

అయినా అతనికేం లేదా, పోదా ?

ఉన్నవూళ్ళో సొంత ఇల్లూ, మొగుడు లేకపోబట్టి కాబోలు....పదిమంది మొగాళ్ళ పెట్టుగా యిల్లూ పొలమూ దిద్దుకొస్తూ ఏడాదేడాదీ తమ్ముడు పంపిన డబ్బూ పొలం మీది డబ్బూ వడ్డీకే వేస్తూ లోటే లోటుగా వొప్పచెప్పిన విధవక్కగారూ.

వీటన్నిటికీ తోడు ప్రాజ్ఞతతో జాగ్రతతో నిలవచేసి తనతో తెచ్చుకున్న ముల్లె—

చుట్టుపట్ల ఈ రేడు వూళ్ళల్లో ఆరేడు లోకాల్లో 'సమానంగో యింతకంటే మెరుగులే' దనిపించే సంబంధం తెచ్చికట్టేడు, కూతురికి ఏడాది గిర్రున తిరిగేసరికి.

ఎవరో అనడం, ముఖప్రీతి అనవసరం: సీతాపతే అనుకున్నాడు తన మామగారు నరసమ్మకి చెయ్యని న్యాయం తను రవణమ్మకి చెయ్యగలిగాడని. రవణమ్మా అప్పారావూ ఈడే కాకుండా జోడున్నకావడం వాళ్ళిద్దరూ వొకళ్ళని చూసుకుని వొకళ్ళు తృప్తిపడిపోడం అలా తృప్తిపడి పోడంలో ఆకలీ, వేళా, కూడా మరిచిపోడం చూసుకుని -

'ఏ పిల్లకి ఏ తండ్రి చేశా డిలాగా ?' అని గర్వమూ పడ్డాడు సీతాపతి. 'కార్య'మైన తరవాత తొలి సంక్రాంతిది.

"అచ్చటా, ముచ్చటా అచ్చటేం జరిగేను—కోడల్ని తీసుకుని తమరే మా యింటికి దయచెయ్యండి. మీ పండుగ సంబరం మేమూ పంచుకుంటాం అన్నగారూ :" అని వియ్యపురాలు పొడిస్తే—

"మాకేం లోటు ? డబ్బులేదనా, చేసేవాళ్ళు లేరనా ? ఆ మాటకొస్తే రవణమ్మకి పార్వతమ్మ చేసినట్టు ఏ పిల్లకి ఏ తల్లి చేసిందీ" అనుకొని అక్కాసూ పంతమూ పట్టి.

అల్లుణ్ణి తీసుకొచ్చాడు....

ఎక్కడా ఏదీ బెడిసికొట్టలేదు.

బెడిసి కొట్టకపోడమే కాదు—శ్వశుర గృహం ధారవికి కష్టంగా తోచడ మెందుకో అప్పారావు కర్థమవలేదు; జామాతా దశమ గ్రహః అన్న నుడిలో ముడి విడనూలేదు సీతాపతికి ఈ రెణ్ణెల బట్టీనూ.

ఇప్పుడు ఈ సాయంకాలం ఓ దృష్టితో చూడ్డం అలవాటైన కళ్ళకి ఓరకం దృశ్యం కనబడేసరికి తప్పొప్పుల ప్రసక్తి వొచ్చేసి జరుగుతున్నదంతా జరిగిందాంతో తూకం పడుతోంది !

ఏది ఒగ్గో ఏది మొగ్గో తెలీడం లేదు.

కూతుర్నీ, అల్లుణ్ణీ చూసుకుంటూ గడిపేస్తున్న సీతాపతికి—

'ఈ సుఖం వెనుక వో సమస్య వుంద'ని. 'ఏ వయస్సుకైనా ఆ వయసు చెలిమే ఎక్కువ అవసరం' మనీ.

మబ్బుతెర విడిపోయిన ఎండలాగ

ఎవరో స్పష్టమైన భాషలో చెప్పేస్తున్నట్టు

తీక్షణంగా, కష్టంగా తోచసాగింది !

ఎందుకా ?

సీతాపతి వయస్సు అరవై కాదు.... యాభై రాలేదు....నలభయ్యీ వెళ్ళలేదు.... ముచ్చటగా ముప్ఫయి వెళ్ళి అందంగా అరు దాటాయి.

ఆ తరం ప్రారంభంలో—

ఇలాంటి పొంగే కాబోలు అదీను—

లక్షణాలు వేరయినా లక్ష్యం వొకటే గనక రవణమ్మ భూమ్మీద పడేసరికి నరసమ్మకి పదిహేడూ, సీతాపతి కిరవై. పెళ్ళై ఏడాదీ !

పట్టుమని పది నిమిషాలపాటు ఇరుగు పొరుగు వాళ్ళ పాపల్నయినా ఎత్తుకోడం నేర్చుకోని కుర్రాళ్ళకి—

వాళ్ళకి వో పాప

ఏడిస్తే ఎత్తుకోడానికీ, ఏడవకపోతే ఎత్తుకోడానికీ ఓ పాప—

వొచ్చేసిందంటే—

ఆశ్చర్యానికి మించి సిగ్గే వేసింది.

ఇప్పుడు మళ్ళీ అలాటి సిగ్గే వేస్తోంది.

అల్లుడు అలా వెళ్ళి వెళ్ళగానే గాలి తెరల్లాంటి ఆలోచనల్ని తోసేసుకుంటూ మేడెక్కాడు సీతాపతి. అలమార్లో అలవాటైన పుస్తకాన్నే పరధ్యానంగా వెతుకుతూ వుంటే కేవలం చూడ్డానికొచ్చి అక్కడ నిలబడ్డ రవణమ్మని చూస్తే అలాటి సిగ్గే వేస్తోంది !

ఇంతకు ముందే ఆ పుస్తకం పట్టుకొని ఎటో వెళ్ళివుంటే అల్లుడు పాపం ఈ అందమైన సాయంకాలం ఇంటిదగ్గిర ఈ డాబా మీద గడిపేవాడు గదా అనిపించింది. అసా లనిపించింది—సిగ్గుచేతే అనకేపోయాడు.

విసురుగా మెట్లు దిగి వీధివేపు వెళతా వుంటే—

హాల్లో అద్దం 'హల్లో' అంటూ పలకరించింది.

మొహం చూసుకో అని హెచ్చరించింది.

అద్దంతో మొహం చూసి సీతాపతి మొహం ముడుచుకుపోయింది. ఛీ, ఇదేమిటీ మొహం ?

ఇలా వుందేమిటి, నలిగిన పట్టుబట్టలాగ, ఎండిన అప్పడంలాగ, వాడిపోయిన జీడి పండులాగ ?

ఇన్ని మడతలు, ఇన్ని ముడతలు. ఇన్ని పగుళ్ళు వున్నాయేమిటి ఈ మొహంలో ?

ఇదెవరిదో తప్పుచేసినవాడి మొహం, ముసిలాడి మొహం !

తనే, తప్పుచేసినవాడు.... తనే ముసిలాడు....

తనే; తనే; తనే !

తనదే ఆ మొహం....తనే తప్పుచేసిన వాడు....ఛీ !

ప్రొద్దు పోయింది.

అల్లుడు ఇంటికెళ్ళి వుంటాడు. తనకోసం చూడకుండా భోంచేసి 'వాళ్ళు' మేడెక్కి పడుకున్నారనిపిస్తే బాగుండుననిపిస్తోంది సీతాపతికి. ఎందుకో అతనికి తెలియటంలేదు.

అల్లుడు మర్యాదిచ్చి మర్యాద పుచ్చుకునే రకం. తను రాకుండా భోజనం చెయ్యడు. చేసిన ఆలస్యానికి నొచ్చుకుంటూ చకచకా అడుగులెయ్యసాగాడు.

చెరువుకొమ్ము పుంత దగ్గిర పలకరింపు విని వొక్కక్షణం "నన్నేనా" అని సస్తాయించి ఆగాడు.

"తంవంర్నేనండి బాబుగారండి. ఇల్లా వొస్తన్నా రెక్కణ్ణించండి ?"

"ఎవరే అది ? బుచ్చి !"

"మరేంనండి బాబుగారు....కాస్త మోపెత్తి పెడతారండి ? సాలాసేపు నిలబడి పోయానండి. ఎవరూ ఒస్తల్లేదండి"

పుల్లలమోపు ముందుంచుకొని ఎత్తేవాళ్ళు లేక నుంచున్నది బుచ్చి. ఆమెని గురించి వొక్క మాటలో చెప్పాలంటే 'గత వైభవ చిహ్నం' బుచ్చి ఆ వూరికి మత్స్య గంధి ఇంటా బయటానూ.


అయితేనేం, ఆమె చరిత్ర వ్రాయాలంటే మళ్ళీ ఏ వ్యాస మహర్షో రావలిసిందే. అయితే యీ మాటు భాగవతం రచించే శృంగార ఘంటంతో ఒస్తే మంచిది.

ఆమె లీలలు ఇంటింటా శిలా శాసనాల్లా వెలిసి వున్నాయి.

రసికావతంసులై యిళ్లాళ్ళ నేలుతున్న ఊరి చాతుర్వర్ణ్యమూ కూడా వొకనాడు బుచ్చి శిక్షణ పొందాలని ఉవ్విళ్ళూరిన వాళ్ళే....ఆమె దగ్గిర గొప్పా బీదా లేవు....

'ఉండిపో' మని ఎందరు సుఖవంతంగా రసవంతంగా బలవంతం చేసినా వొప్పుకో లేదు....ఊరిచివర ధాన్యంమిల్లు పెట్టడానికి ఆ రాచవారు వొచ్చేవరకూనూ.

మిల్లు వుందిగాని 'వారు' లేరిప్పుడు....



ఎవరున్నా ఎవర్లేక పోయినా- ఏమున్నా ఏం లేకపోయినా -

బుచ్చినెవరూ మరిచిపోలేరు.

ఇప్పటికైనా దాని బింకమూ,పొంకమూ, పెంకెతనమూ—టంకంలాటి మంకుతనాన్నైనా సరే రంకెలేయిస్తుందనడానికి—దేహం వున్నవాడెవడికీ సందేహం కలగదు.

మోమోట పడ్డా మోపెత్తి పెట్టాడు సీతాపతి.

"మీ నాన్న బావున్నాడ్టే ?"

"ఏం బాగు సామీ—'సావా సావడు సాపా నివ్వ' డన్నట్టుంది ఆడిపని.. ఇంకా ఆడి సేసల దుకాణం, మిల్లు దొరగోరూ ఉన్నారనే నండి ఆడి బెను....అత్తుమానం తే తే అంటాడండి—ఏంటే తెచ్చేది !"

మిల్లు వూడ్చడానికీ, అక్కడ నీళ్లూ అవీ వుంచడానికీ ఇలా ఏదో పేరుచెప్పి. రాజుగారు బుచ్చికి పట్టీకున నెలకి యింతా అని ముట్టజెప్పేవాడు. ఆయన పోగానే ఆ ఉద్యోగంలో మర్యాద పోయింది. కొన్నాళ్ళకి ఆ ఉద్యోగమూ ఎవరికి చెందాలో వారికి చెందింది.

ప్రజాస్వామ్యం వొచ్చాక రాజాదరణ తగ్గిపోయిన కళలా బుచ్చి మూలపడి"పువ్వులమ్మిన ఊళ్ళోనే పుడకలమ్ము కుంటోంది".

కదిపితే కందిరీగల పుట్ట—అని తెలిసినవాడు గనక సీతాపతి ఆ పలకరింపుతోనే చాలించుకొని మరేమీ కదపకుండానే నడక సాగించాడు.

ఎవరికెంత హీనమైన కథైనా బుచ్చి తన కథకి తనే నాయకురాలు గనక—

మాష్టారని భీష్మించుకున్న సీతాపతి చేత మొహమాటం మాటలు పలికిస్తూ, తన కథంతా చెప్పుకుంటూ అడుగులేస్తోంది బుచ్చి.

స్వాప్త పవీనమైన సఖ్యం దానావు మూడు ఫర్లాంగులు సాగిన ఇటు బుచ్చి పక్కవారికి మళ్ళడమూ, అటు రెండే రెండడుగులు వెనకనించి ఒక సకిలింపుకోనాటు వొక కొత్త పలుకరింపు వినబడ్డమూ జరిగాయి.

"ఎక్కణ్ణించోయ్ ! ఇట్లాగ ?"

సీతాపతి పులిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు.

"శంకరయ్య మాఁ వాఁ ?"

"ఆఁ, ఆఁ, - చీకట్లో కనబట్టం లేదుగా వున్ను ! ఏమిటీ, ఇట్లా బయల్దేరావు ? - అల్లుడావ వెళ్ళాడా ?"

"లేదు-"

"ఏం వెళ్లాడులే....వెళ్ళక్కర్లేదు గూడా గావున్ను."

"అంటే ?"

"ఉద్యోగం సద్యోగం యిహాటి బాదర బందీల్లేవుగా."

సీతాపతి నవ్వుకున్నాడు. ఏమిటో - తన అల్లుడు తనింట్లో తింటూ పదిరోజులపాటు ఆనందంగా వున్నా ఆ ముచ్చట్లూ లోకానికే కావాలి !

"ప్చ !- వాళ్ళకెందుకు మామా ఉద్యోగాలూ వూడిగాలూ."

"అంతేలే ! - అయినా ఇప్పుడేం తెలుస్తుంది ? ఆ వున్న విప్పి పేసరూ నలుగురన్నదమ్ములూ పంచుకోవాలి - నీ కూతురు నలుగుర పిల్లల్ని కనాలి - అప్పుడు గదా ఎంతొస్తోందీ, అన్న ప్రశ్న ! అందరూ నీలాగా దీపంవుండగానే ఇల్లు చక్కబెట్టుకోగలరా ?"

సీతాపతి మాట్లాడలేదు.

"చెప్పవేం ? - పదెకరాల పొలమూ ఊళ్ళో మేడా, ఒక్కడివీ - నువ్వే యుద్ధం లోకిపోయి అంతో యింతో తెచ్చుకున్నావు. అందరికీ అలా చేతవుతుందా అని-"

సీతాపతి నవ్వుకున్నాడు. అయితేనేం—జవాబు చెప్పవలిసిన అవసరం కాకతాళీయంగా తప్పింది....సరిగ్గా ఈ మాట అనే వేళకి శంకరయ్యయింటి ముందుకొచ్చారు ఇద్దరూ.

"మరి నే ఒస్తాను మావాఁ." అన్నాడు సీతాపతి.

శంకరయ్య నవ్వాడు. "ఏదైనా అర్జంటు వ్యవహారవాఁ ?-రావోయ్, కాసేపు కూచుని వెడుదువుగాని."

ఇహ తప్పేది లేదు.

శంకరయ్య షష్టివృద్ధు. ఇంటినిండా బలగం.

కాణీ అంత కుంకం బొట్టుతో ఇల్లాలూ, పేడకళాపీ జల్లి ఇరవైనాలుగ్గంటలూ శుభ్రంగా వుంచే వాకిలీ, ఓ పక్క మల్లె పందిరీ వోపక్క తులసి కోటా ఇవన్నీ ఆయింట్లో ఆకర్షణలు.

అక్కడికెళ్తే మళ్ళీ యితనికి తొందరగా రా బుద్దెయ్యదు. ఒక్క సీతాపతికే గాదు. ఎవరికైనాసరే.

సీతాపతి కిది విన్నప్పట్నుంచీ అనుభవమే.

అంతేగాదు.

పన్నెండేళ్ళు మిలిట్రీలో వుండి తిరిగొచ్చిననాడు—

ఊరంతా మారిపోయి.

మహాకవి కథలో లాగ "సోయి"

కొత్త సంస్కృతులూ,కొత్త చొక్కాలూ తొడుక్కుని.

"ఇది మన వూరు కా"దనిపిస్తే.

ఈవేపు శంకరయ్య యిల్లూ, ఈ తులసి తోటా, మల్లెపందిరీ, ఈ వృద్ధదంపతులూ నిలబడి,

"ఇది మీ వూరే నాయనా." అని చెప్పగలిగింది-

ఆ పాత ఘుమ ఘుమల్తో, ఆ ప్రశాంతతతోనే.

కొత్త పాత జోకు

"ఎచటికండీ అంత త్వరగా బోవుచుంటిరి ?"

"జపానికి"

"అమ్మో అంతదూరమే ?"

"జపాన్‌కి కాదండీ—జపమునకు" అని వాని తెలివితక్కువకు నవ్వుకొనుచు జపాన్‌కు బోవును.

అయితే- ఈ ప్రశాంతమైన ఇంట్లో,

గేటు దాటీ దాటగానే, లోపలికి వెళ్ళి వెళ్ళగానే శంకరయ్య గొంతు మార్చి—

"ఏమిట్రా మామా,దీని వెనక పడ్డావూ? ఏమిటి కథ ?" అన్నాడు.

తను లోపలి కడుగు వెయ్యలేదు.

సీతాపతిని వెయ్యనివ్వాలేదు.

మెదడులో మేకుకొట్టినట్టైంది సీతాపతికి బుచ్చినిగురించి అడుగుతున్నాడని అర్థమై.

తాటికింద పాలు తాగిన సీతాపతి నిలబడి పోయాడు. వొంట్లో విద్యుత్తు పృథఃకరించి నట్టూ, పాషాణం మింగించినట్టూ వుంది. వమనం కాదే మని బాధగావుంది.

అదేం మాటది ?

ఆ మాట మరో డెవడైనా అన్నా.

మరోనాడు ఈ శంకరయ్య మావేఁ అన్నా.

వేరేవిధంగా జరగ వలిసిన కథ-

మధ్యాన్నం నించీ మస్తిష్కాన్ని మధి స్తున్న మంతనం కాబోలు - మౌనముద్రే వేయించింది.

"ఛి ఛీ లేదు మావాఁ -" అననూ అన్నాడు-

దానికి శంకరయ్య "పేడిశావులే" అన్నట్టు పెద్ద నవ్వొ నవ్వేశాడు.

అంతేగాదు.

ఆ సాయంత్రపు శీతాతపంలో

శంకరయ్య యిచ్చిన గ్లాసెడు మంచి తీర్థంలో -

సతీసమేతంగా చేసిన హితబోధలో—

ఏముందో గాని- ఇవతల బడేసరికి - ఒడ్డున బడ్డ చేపలా కొట్టుకునే బోయి ఈ చేప ఏ మత్స్యగంధి బుట్టలో పడుతుందో నని భయం వేసింది.

అరవై ఏళ్ళొళ్ళినా శంకరయ్య మామకి బుచ్చిని చూడగానే హుషారు కలిగి కలగ వలసిన ఆలోచనా కలిగింది. తను అలా ఎందు కాలోచించలేదో ?

అదొక ప్రశ్న ! ఏమిటా ప్రశ్న ? పడుచుదనం పరవళ్ళు తొక్కుతున్న తన యింద్రియాలు వెయ్యలేని ప్రశ్న ! జవాబు లేని ప్రశ్న !... శంకరయ్య మావాఁ తనని సవాల్ చేసేది ?


చేసినా చేస్తాడు. శంకరయ్య మావఁ అఖరు కొడుక్కి నాలుగేళ్ళ వెళ్ళలేదుట. పడిసాళ్లు 'తాత' అయిపోయిన శంకరయ్య మామ మళ్ళీ తండ్రి అవుతాడేమోనని అను మానం—ట—యిప్పుడు !

"సికెందుకోయ్ ! భగవద్గీతలూ, బ్రహ్మ సూత్రాలూనూ ? చిత్తము శివుడిమీదా భక్తి చెప్పుల మీదా అన్నట్టూ !" అని పుస్తకం శాస్తా లాక్కున్నాడు కూడానూ.

హాసి బుచ్చీ ! ఎంతపని చేయించేవే ! కనపడకుండా, యెరక్కుండాను. మోపెత్తి నెత్తిన పెట్టడానికి మించి దాంతో ఏ అను బంధమూ లేనే లేదని ఎవరితో వేసుకోడం ఒట్టు ?

ఒట్టు ? ఒట్టులేదు — అంతా ఒట్టిది ! నాటినించీ నేటివరకూ, నాటుకుపోయిన మాట, నదాల తీట !

రెండేళ్ళ పాపని "సవిత్తల్లి" ఛీం చేస్తుందోననీ.



ఏం చెయ్యదో అనీ—

ఎలా చూస్తుందో; ఎలా చూడదో అనీ అప్పుడూ;

మిలిట్రీలో చేరనే చేరాంకదా యిప్ప డెందుకులే అని తరవాతా.

చెట్టంత కూతురు నట్టింట్లో తిరుగుతూ వుంటే దా ని కి సంబంధం చూడాలిగాని తనకా అని అన్నీ అయినాకా—

ఆపేస్తూ వొచ్చాడే గాని.........అవునా ? అంతేనా ?

"తాతా, పెళ్ళాడతావా ?"

"నా కెవరిస్తారోయ్ పిల్లని ?"

అబ్బబ్బ ఏమిటీ గొడవ ?

కూతురూ అల్లుడూ డాబామీద నీరెండ నీడలో వొకర్నొకరు అనుకొని ఏదో చేశా రనీ.

శంకరయ్య మావఁ బుచ్చివెనక పడ్డావా అని అడిగాడనీ స్ఫురించి నప్పుడల్లా కోపం రావడం, కోపం రాగానే సర్దుకోడం,ఏమిటి ఇదంతా ? హుఁ ! !

పంచమి చంద్రుడు కుంగాడు.

సీతాపతి వీధి చివర్నించే అనుకోకుండా మేడ గదివేపు ఓ చూపు విసిరేశాడు.

పెద్ద లాంతరు వెలుతురు లేదక్కడ.

చిమ్మ చీకటీ లేదు.

కోడిగుడ్డు లాంపు వెలిగిం దప్పుడే.

ఎంత ఒద్దనుకున్నా దా నర్థం యిదీ అం

మెదడులో వో కెరటం.

సీతాపతి సరదాగా కనుకుని బెదుసగా నవ్వుకున్నాడు.

ఆవలిస్తూ తలుపు తీసిన అక్కగార్ని చూస్తే నవ్వొచ్చింది; ఆవిడ ఆవలింతకి

చిటికలు వేశాడు నవ్వుకుంటూనూ.

"ఎక్కడ కూర్చున్నా వింత వరకూనూ? వెంకడు ఊరంతా తిరిగొచ్చి బాబుగారెక్కడా కనబళ్లేదంటూ చక్కా వొచ్చాడు"

సీతాపతి అన్నం తింటూ పేరుకుపోయిన నెయ్యి చేతికంటుకుందని కంచం అంచుకి రాస్తున్నాడు.

"అన్నం తిని వెళ్ళకపోయినావా? నీ అల్లుడు అరగంటపాటు అతి మర్యాదగా విసుక్కుని, బలవంతం చేయించుకుని, నాలుగు ముద్దలు తిని వెళ్ళాడు మేడమీదికి"

సీతాపతి మాట్లాడకుండా అన్నం తినేశాడు. కంచంలో చెయ్యి కడిగేసుకొని, ఉత్తరీయంతో జిడ్డు తుడిచేసికొని యింకా అక్కడే కూచున్నాడు.

"అయితే అప్పా! గవరయ్య మామ కూతుర్ని నువ్వు చూశావటే ఈమధ్య?" అన్నాడు.

పార్వతమ్మ వులిక్కిపడ్డది. అప్పా అన్న పిలుపే విచిత్రం! అది సాధారణంగా సీతాపతి నోటంట రాదు. అమ్మి అనే ఎప్పుడు పిల్చినా!

"గవరయ్య మామంటే పాలెం మావేఁనా?"

"ఆఁ!"

"చూడకేం? మనింటికి పెళ్ళికొచ్చింది! అందరి పెళ్ళిళ్ళూ చూసింది గాని దాని పెళ్ళే ఉండిపోయింది. ఇంకేం పెళ్ళిలే! పాతికేళ్లు వెళ్ళినట్టున్నాయి! దానికేమైంది యిప్పుడూ"

"దాని పేరేమన్నావ్?"

"గంగ....కులాసాగా వుందిటా?"

"బావుంటుందా?"

"బావుండక పోడానికి దానికేం, కన్నొంకరా, కాలొంకరా? కట్నాల బాధ పళ్ళేక గాని. గవరయ మామ దానికి సంబంధమే చూడలేకపోయాడా?"

"నువ్వు సరిగ్గా చూశావా?- బుద్ధి మంతురాలేనా?"

"అవునమ్మో. అదంతా ఎందుకిప్పుడు?"

"ఎందుకేమిటి. పెళ్ళికి" సీతాపతి పొడిగా నవ్వాడు.

"ఎవరేమిటి, దాన్ని చేసుకునేది?"

"ఎవరో చేసుకుంటే మన మెందుకూ. మాట్లాడుకోడం? నేనే చేసుకుందా మని"

పార్వతమ్మ నిర్ఘాంతపోయింది. "ఇదేం టన్నాయిదీ?"

సీతాపతి లేచాడు. "ఏం?-నాకేం వయసు మళ్ళిపోయిందని? చీకా, చింతా? రవణని అత్తారింటికి పంపవలిసిందేగా. రేపో నేడో? ఆతరవాతేం చెయ్యడం? బిక్కు బిక్కుమంటూ యీ ఇంట్లో మనిద్దరం యెంతకాలమని ఉంటాం?"

* * *

చక చకా నడుచుకుంటూ సీతాపతి హాల్లో కొచ్చేశాడు-లాంతరు పెద్దదిచేసి వక్కపొడి సీసాకోసం నాలుగు వేపులా దృష్టి సారించాడు,

అదిగో. ఆ నిలువుటద్దం దగ్గిర బల్లమీదుంది-

చకచకా నిలువుటద్దం దగ్గిర కెళ్ళాడు సీతాపతి. వక్కపొడి తీసుకునే ముందు అద్దం అతని దృష్టి నాకర్షించింది. అతనందులోకి చూశాడు.

అందులో వొక యిరవై ఎనిమిదేళ్ళ మనిషి దేహం పన్నెండేళ్ళపాటు దేశాని కల్లా వుత్తమమైన భోజనం చేసిన దేహం. బలంగా, గుండ్రంగా, ఆకర్షణీయంగా వున్న దేహం కనిపించింది. అనుమానించి మొహం వేపు చూశాడు సీతాపతి.

ఆ మొహంలో నున్నటి నిశ్చయం. మెత్తటి హాసం కనబడ్డాది.

"ఈ వెధవ అద్దం ఇందాక ఎంత అబద్ధ మాడింది!"

పురాణ హాస్యము

కుంభకర్ణుడితో రాక్షసులు—లేక లక్ష్మణుడితో ఊర్మిళ :-
"ఏమండోయ్, నిదుర లేవండోయ్."

సూర్యుడు బాల హనుమంతుడితో :-
"ఏవిఁటోయ్, మింగేసేట్టు చూస్తున్నావ్?"

శచీదేవి ఇంద్రుడితో :-
"అబ్బ! ఒళ్ళంతా కళ్ళు చేసుకుని అలా చూడకండి. సిగ్గేస్తోంది"

రాముడితో బాణం :-
"ఒక్క నిమిషంలో వచ్చేస్తా, స్వామీ!"

విష్ణువు బ్రహ్మతో :-
"ఈ రహస్యం మూడోకంటివాడికి తెలియకూడదు"

ఏకలవ్యుడితో తల్లి :-
"తప్పమ్మా, బొటనవేలు అలా నోట్లో పెట్టుకుని చీక్కూడదు. ఊడిపోతుందంతే"

రతీదేవి మన్మథుడితో :-
"ఏవండీ! ఈమధ్య బొత్తిగా కనబట్టంలేదూ?"

తార:- "రావోయి చందమామా!...."

తార:- రావోయి చందమామా! మా వింతగాథ వినుమా!" అని పాడితే చంద్రుడు వెళ్ళలేదు. ఎంచేత? వాలి తంతాడు గనుక.

సరస్వతి పిలిస్తే బ్రహ్మ వెనక్కి తిరిగి చూస్తాడా?

వ్యాసమహర్షి ఆరోజుల్లో పత్రికలకి అస్తమానం వ్యాసాలు రాసేవాట్ట.

జగన్నాథం ప్రేమించాడు

జగన్నాథాన్ని తలుచుకుంటుంటే ఆశ్చర్యంగా ఉంది. ఓ సామాన్యమైన పల్లెటూళ్లో పుట్టి, ఒకళ్ళ పంచనవాళ్ళ దయా దాక్షిణ్యాలమీద బ్రతికిన జగన్నాథంలో యింతటి తెగువ, యింతటి ప్రత్యేకత వున్నాయని చూసిన వాడిని కాబట్టి నమ్మక తప్పడం లేదు.





'ఆదివిష్ణు'

జగన్నాథం గురించి ఒక కథంటూ రాయవలసి వొస్తుందనీ, ఆ రోజున వాడివ్యక్తిత్వాన్ని హర్షించవలసి వొస్తుందనీ, నేనింతకు మునుపు కలనైనా అనుకోలేదు.

జగన్నాథం మా నాన్నగారి దగ్గర పెరిగి పెద్దవాడయ్యాడు. అతను మావయ్య గారబ్బాయి. వాడి దురదృష్టంకొద్దీ వాడు భూమ్మీదపడ్డ సంవత్సరంలోనే తల్లీతండ్రీ దూరమయ్యారు. మావయ్యకి వ్యసనాలు చాలా వుండేవనీ,ఆ వ్యసనాలతోటే ఆయన పతనమై పోయారనీ, పెరిగి ప్రయోజకుడవాల్సిన కొడుక్కి ఆస్తి రూపేణా కాణీ గూడా మిగిల్చిపోలేదనీ మాఊళ్ళో అనుకునేవారు. మావయ్యపట్ల నాన్నకున్న అభిమానమనండీ, జగన్నాథంలాటి అభాగ్యుడ్ని చేరదీసి పదిమందిలోనూ 'భేష్' అనిపించుకోవాలనే తాపత్రయం అనండీ, లేదూ కేవలం ఆ పసికూనమీద వల్లమాలిన అనురాగమనండీ మీయిష్టం – నాన్నవాడిని చేరదీసి మాతోపాటు పెంచేరు.

చదువుపట్ల వాడికి విపరీతమైన బద్ధకం వుండేది. దానికితోడు ప్రతి దానిమీదా అలక్ష్యభావం ఒకటి వాడి నరనరాల్లోనూ పని చేయడం మూలంగా "భ్రష్టుడు" అనే పదాన్ని వాడినెత్తిన రుద్దడం జరిగింది.

చాటుగా నాన్నని చాలామంది అనేవారు. "కొడుకుల సుఖాలు కావలసిన ఆ పెద్దమనిషికి వాడెవడసలూ ? ఏనాడు, ఏ ముహూర్తంలో పుట్టాడోగాని జగన్నాథం దౌర్భాగ్యుడే సుమండీ" అని.

నాన్నవరకూ యీ 'సరససంభాషణ' వొచ్చినా ఆయన పట్టించుకునేవారు కాదు. ఆయనకి మరొకళ్ళు చెప్పే పద్ధతీఅంటే తగని మంట. అలాటి అవసరం రానే కూడదంటాడాయన. ఆయనకై ఆయన నమ్మేది శాస్త్రం. ఆయన చేసేది న్యాయం.తను నిర్మించుకున్న పరిధిని దాటి బయటపడి "అయ్యా తమరి ఉద్దేశ్యమేమిటో సెలవిచ్చారు గాదూ" అని అని అడిగే తత్త్వం బొత్తిగా సయించదాయనకి.

కాబట్టి జగన్నాథం గురించీ, మా నాన్నగారి గురించీ టూకీగా వివరించానన్నమాటేగా.

అనన్య సామాన్యులైన మానాన్న దగ్గర పెరిగిన అతిసామాన్యుడైన మా జగన్నాథం యింత ఘనకార్యం చేశాడంటే ఒక పట్టాన నమ్మలేకపోయాను. కళ్ళు తిరిగేలా ఆశ్చర్యపోయేను.

అప్పట్లో బందరు కాలేజీలో బి. కాం. ఫైనలియరు చదువుకుంటున్నాను.బందర్లోనే ఒక చివరిని చిలకలపూడి అని చెప్పి ఒక పేట వుంది. ఆ పేటని సాక్షాత్తు పండరీపురమని యిప్పటికీ పిలుస్తూంటారు జనం. అక్కడ పాండురంగ విఠల్ ఉత్సవాలు బ్రహ్మాండంగా, కన్నుల పండువగా ప్రతి సంవత్సరమూ జరుపుతుంటారు.ఉత్తరోజుల్లో బందరంటే గిట్టని చాలామంది ఆఉత్సవాల్లో మాత్రం బందరు పురాన్ని పావనం చేసేందుకు ఎక్కడెక్కడ్నుంచో వొస్తూంటారు.

ఒకనాటి సాయంత్రం నా రూమ్ దగ్గర రిక్షా ఆగింది. దాంట్లోంచి జగన్నాథం ఒక్కడే దిగుతే నా తల దిమ్మెత్తేదిగాదు – వాడితోపాటు ఒక చక్కటి ఆడకూతురూ దిగడంతో విశేషమనిపించి ఉలిక్కిపడక తప్పిందికాదు. ఒకసాటు కళ్ళు నులుముకుని మళ్ళా చూసేను. నిజమే — వాడితోపాటు దిగినది ఆడపిల్లే.

జగన్నాథం గబగబా లోపలి కొచ్చేడు.

ఆ అమ్మాయి మాత్రం అరుగు ప్రక్కనే నించుండిపోయింది.

"తిరనాళ్ళకి వొచ్చాం" అన్నాడు వాడు.

"కనపడుతూనే వుంది" అన్నాను నేను.

"మళ్ళా రేపొద్దునవెళ్ళిపోతాం"

"అలాగా"

"ఈ రాత్రికి సినిమా చూచుకుని, యిక్కడే నిద్రపోయి తెల్లారి వెళ్ళిపోతాం"

"వొచ్చాం" "పోతాం" అనే పదాలు వాడు అయినకాడికి ఉపయోగించడంతో గుటకలు మింగటం నావంతు అయింది.నాకు తెలిసినంతవరకూ జగన్నాథ మనబడే మా మావయ్య కొడుకు ఒక్కనాడు గూడా "పరాయి మనిషి"తో మాటాడినట్టు జ్ఞాపకం లేదు. అలాటిది వయస్సులోవున్న ఒక ఆడపిల్లని వెంటబెట్టుకు వొచ్చి తిరణాల కొచ్చేమని, సినిమా చూస్తామనీ,రాత్రికి యిక్కడే వుంటామనీ, తెల్లారిగట్ల వెళ్ళిపోతామనీ చెప్పేస్తూంటే వినేవాడికి నాకెలా వుంటుంది? ఆ పిల్లవైపు చూస్తూ వాడే అన్నాడు—

"రా సీతా-అక్కడే నిలబడి పోయావే ? మా వాడేలే. దొడ్లో నీళ్ళుంటాయి గాని మొహం కడుక్కో"

సీత మహలావు సిగ్గుపడి పోయింది. ఆడపిల్లకి సిగ్గే అందమన్నారని చెప్పడం కాదుగాని, ఆపిల్ల అలా సిగ్గుపడిపోతూంటే అందంలో ఆమెకు సాటి యెవరూ అని ఛాలెంజి చేసినట్టుంది.

ఇంతకీ ఆ పిల్లెవరో, జగన్నాథానికీ, ఆ పిల్లకీ సంబంధమేమిటో తెలీకుండానే వుంది. జగన్నాథాన్ని నాకై నేను అడిగి తెలుసుకోవాలనే ఉద్దేశ్యం లేనేలేదు.

సీత దొడ్లోకి వెళ్ళింది. జగన్నాథానికి సబ్బూ, టవలూ యిచ్చి పంపాను. వీధి అరుగుమీద కూర్చుని సిగరెట్టు ముట్టించేను.

"సీత చాలా మంచి పిల్లరా చిన్నా !" అన్నాడు జగన్నాథం. దొడ్లోనుంచి వొచ్చి నా వెనకనిలబడి.

వాడి వైపు చూశాను.

"పాపం, తిరనాళ్ళ చూడాలని ముచ్చటపడితేనూ, నాకూ చూడాలని వుందనుకో; ఎలాగో నువ్విక్కడే వుంటున్నావ్ గనుక, యిబ్బంది పడక్కర్లేదు రమ్మని తీసుకొచ్చాను."

ఈ మాత్రం నేనూ ఊహించలేననుకున్నాడో ఏమో, ఇంతకీ యీసోది చెపుతాడేగాని సీత యెవరు ? ఆ పిల్లకి వీడికీ వున్న సంబంధం యేమిటీ వగైరాలు చెప్పనే చెప్పడు.

"మా నాన్నకి చెప్పే వొచ్చేవా" అట్నుంచి నరికి ఒక చిన్న ప్రశ్న వేశాను.

"చెప్పాను"

"ఏమిటీ- మీరిద్దరూ కలిసి ఇలా వొస్తున్నట్టు ?" రెట్టించి అడిగేను.

"ఆదెందుకు చెప్పాలి ? ముసలయ్యంటే మీ నాన్నకి బొత్తిగా పడదు. ముసలయ్య కూతుర్తో వెడ్తానని చెపుతే నన్ను పంపుతాడనే అనుకున్నావా?" అని దొడ్లోకి వెళ్ళిపోయాడు జగన్నాథం.

రైటో. డొంక కదిలింది ! ఇప్పటిగ్గాని సీత యెవరోఅర్థమైందికాదు. ముసలయ్యమా పక్కఊర్లో వుంటూన్న ఒకానొక బాగా చితికిపోయిన రైతు. ఆశాల్తీ నాన్నగారికి బాకీ పడి రెండుమూడు మాట్లు చివాట్లు

పెట్టించుకున్న వైనమూ, చివరికి ఆ బాకీ బాకీగానే నిలిచిపోయిన విషయమూ నేనింకా మరిచి పోలేదు.

ముసలయ్యకి యింత చక్కని కూతురున్నదని నాకు తేలిసే తెలీదు. పల్లెటూళ్ళో పుట్టినా సంవత్సర కాలంలో చాలా నెలలు బందరులాంటి బస్తీల్లో గడిపే నా లాంటి వాడికి మా వూళ్ళో ఎవరు ఎవరో తెలీదని చెప్తే మీ రెందుకు నమ్మరు? అలాటిది మా ప్రక్క ఊళ్ళో జనాభా వివరాలు నా కేం తెలుసు? ముసలయ్యంటే నాన్నకి బాకీ పడ్డ ఆసామి కాబట్టి, సాక్షాత్తూ నా ఎదుటనే ఆయన్ని నాన్నగారు చివాట్లు పెట్టడం జరిగింది గాబట్టీ—ఆ వ్యక్తి అయినా తెలుసు. ఆ ముసలయ్య కో కూతురుందనీ, ఆ కూతురు చాలా చక్కటి పిల్లనీ, పిల్లపేరు సీతమ్మనీ- యివన్నీ నాకెలా తెలుస్తాయి? కాబట్టి-ఈ తెలీక పోడంలో మన్నించరాని నేరం లేదనేగా మరి.

నేను ముసలయ్య గురించి లోగడే కొంత వినివున్నాను. అతను దగుల్బాజీ - ఇది మా నాన్న అనగా విన్నది. అతను తాగుబోతు- మావూరి జనం అనేవారు. అతనెందుకూ పనికిరాని చవట- నాన్నకి ఆప్తులైన యిద్దరు ముగ్గురు (చవటలంటే గిట్టని) స్నేహితులు మనవి చేసుకునేవారు.

నేను విన్న ముసలయ్య అలాంటి వాడు. ఆ ముసలయ్య కూతురు సీత. సీత అందమైనపిల్ల. అందమైన జగన్నాధంతో తిరనాళ్ళకి వచ్చింది. ఆ పిల్ల జగన్నాధంతో వొచ్చిందని నాన్నకి తెలీదు. తెలుస్తే జగన్నాధాన్ని పంపకపోను ఏతా వాతా సీతకథ ఏమిటయ్యా - అంటే మీ రప్పుడే అర్థం చేసుకున్నారు-కథని.

అయినా మనకో మోడెస్టీ అంటూ ఒకటి వుంటుంది చూడండి, అది అడ్డుపడి 'వారే జగన్నాధం నువ్వా పిల్లని కొంపతీసి లవ్ చేసే వేమిట్రా' అని అడగనివ్వదు. వప్పుకుంటారుగా,


ఇక కథ;

సీత లోపలికొచ్చి ఒక చేత్తో అద్దం పట్టుకుని మరోచేత్తో టవల్ పుచ్చుకుని అద్దంలో చూస్తూ మొహం తుడుచుకుంటోంది. మధ్య మధ్య దొడ్లోవున్న జగన్నాధాన్ని తొంగి తొంగి చూస్తూను.

చెప్పద్దూ - నాకు జాలి కలిగిన మాట నిజం. పాపం వాళ్ళు అమాయక ప్రేమికులే! వాళ్ళ మధ్య అడ్డుగోడలూ, నిబంధనలూనా? ప్చ....పూర్ ఫెలోస్. వాళ్ళ కథేమైపోనూ? రేపొద్దున్న మా నాన్నగారికి ఈ ఉదంతం తెలిస్తే జగన్నాధం డొక్క చీల్చేస్తాడు గదా? ఈ విషయం వాడికి మాత్రం తెలీదా? మరి తెలిసిగూడా ఈ ఎదురీత ఏమిటో? ఒక్కటా, లక్షతొంభై ప్రశ్నలూ ఆపైన వాళ్ళమీద కొండంత సానుభూతీను.

జగన్నాధం ఒకానొక ప్రేమికుడు. అతని ప్రేమ పవిత్రమైనదీ, స్వచ్ఛమైనదీను. అతని హృదయంలో సీత తప్ప మరే వస్తువుకీ స్థానం లేదు. అతను ఎవరినీ లక్ష్యపెట్టడు. కాబట్టి ఓ కథ రాసే యువకుడా! వాళ్ళ ప్రేమ జయించును.అన్నియీ వరసతో ఆకాశవాణి నాకు ధైర్యంచెప్తే బావుండునని పించింది.

ప్రేమికులిద్దరూ ముఖ ప్రక్షాళణం ముగించేరు. అప్పటిగ్గాని గుర్తుకు రాలేదు అతిథి



దేవుళ్ళని సత్కరించడమనే మాట మరచిపోయేనని. గోడకున్న ఫ్లాస్కు తీసి దాన్లో మిగిలున్న కాస్త కాఫీనీ యిద్దరికీ పంచి యిచ్చేను.

జగన్నాధమైతే చప్పున పుచ్చుకున్నాడుగానీ, సీత మాత్రం కాస్త తటపటాయించింది.

"తాగు....అయినా ఏమిటా సిగ్గు. ఇది మనిల్లే అనుకో" అన్నాడు జగన్నాధం.

"అంతే, అంతే" అన్నాను ఏమనాలో తెలీక.

ఎలాగైతేనేం ఆ పిల్లగూడా కాఫీ పుచ్చుకుంది. నా మనసు తృప్తి చెందింది.

"అయితే మేం సినిమా కెళ్ళొస్తాంరా"

"తొరగా రండి. మీకోసం ఎదురు చూస్తూంటా"

"పద సీతా! టైమవుతోంది" అనేసి సీతను తీసుకుని వెళ్ళిపోయాడు. జగన్నాధం-

ఒకగాలివాన వొచ్చింది. ఎడాపెడా దబదబా బాది వదిలిపెట్టి వెళ్ళింది. బెదిరి పోయి ఈ సంఘటన ఏ వింత పరిణామాలకు దారి తీస్తుందోనని భయపడి పోడం ఒకానొక చదువుకునే కాలేజి కుర్రాడి వంతయ్యింది.

ఆ కాలేజీ కుర్రాడికి యీ ప్రేమ కథలు తెలీకకాదు భయపడింది. అతనికి చాలా కథలు తెలుసు. గుళ్లో పెళ్ళిళ్ళు చూశాడు. మదరాసో, మరొకవూరో వుడాయించడాలూ

వీన్నాడు. 'నాన్నా నీఆస్తిలో కాణీ గూడా వొద్దు. ప్రేమలేని బ్రతుకు ఒక బ్రతుకేనా ? ఈ విశాల ప్రపంచకంలో మాకు బ్రతకటానికి చోటులేక పోలేదు. ఆశీర్వదించు వొస్తాం' అని రేపో మాపో వాళ్ళింటో ఉపన్యాసం యివ్వటానికి రెడీగా వున్న మిత్రులు అతని కున్నారు. అర్ధరాత్రి - భావిలోపడి 'ప్రేమహత్య' చేసుకున్న నీలవేణినీ, దానికి కారణమై చదువూ ఆరోగ్యమూ పాడుచేసుకుని దేశాటనంలో వున్న నరసింహారావునీ ఆ కుఱ్ఱాడు మరచిపోలేదు.

అయితే వాళ్ళందరూ వేరు. మా జగన్నాధం విషయం వేరూను. రేపొద్దున మా వాడి అఘాయిత్యం తెలిసి 'నాయనా నీదారి నీది' అని ఆ కాస్త మాట మానాన్న అనేస్తే వీడెలా బ్రతగ్గలడు ? ఒక్క ప్రేమతోనే బ్రతకడం దుస్సాధ్యం కాదా. వాడి చేతిలో తాడూ బొంగరాల్లో ఏ ఒక్కటీ లేనేలేవు గదా. వాళ్ళంటే—వాళ్ళ చదువుకున్నవారు కాబట్టి ఎలాగోలా బ్రతకగలరు. మరి మావాడో ?

వెరవరి - నాలుగేళ్ళపాటు కాలేజీలో చదువుతూ, అనువైన వాతావరణంలో పెరుగుతూన్న నేను చెయ్యలేని పనిని, ఎక్కడో దేశానికి మారుమూల ఒక కుగ్రామంలో పుట్టి పెరిగిన జగన్నాధం ప్రేమాయణం సాగించాడంటే, చెప్పద్దూ-కాస్త యీర్ష్య, కాస్త ద్వేషమూ, మరి కాస్త 'జాలీ' పుట్టుకొచ్చేయి.

పని మనిషిచేత కారియర్ తెప్పించి, తర్వాత తీరుబడిగా ఆలోచించడం మొదలు పెట్టాను.

పదిన్నరకి గాని సినిమాకి వెళ్ళినవాళ్ళు తిరిగి రాలేదు. రాగానే యిద్దరికీ వొడ్డించాను. వాళ్ళు హాయిగా భోంచేస్తూంటే వోపక్క దిగులుగా వున్నా (మరేం లేదు-ముందేవవుతుందా?) మరో పక్క తృప్తి చెందాను.

వాళ్ళ భోజనాలైన తర్వాత నే సూ నాలుగు మెతుకులు ఎంగిలి పడ్డాను. ఆ దరిమిలా మావాడి దగ్గరికి వొచ్చేను. తమరి ఆజ్ఞ ఏమిటి ప్రభో !' అన్నట్లు వాడివైపు చూపు నిలిపాను.

వాడు ఆజ్ఞ యిచ్చాడు.

"ఆబ్బాయ్ ! తిరిగి తిరిగి మావొళ్ళు హూనమైంది. నిద్ర ముంచుకొస్తుంది. కాబట్టి పడుకుందాం. సీత ఈ గదిలో పడుకుంటుంది. మనిద్దరం వీధి అరుగుమీద పడుకుందాం" అని.

ఆ విధంగానే పక్కలు ఏర్పాటు చేశాం. నడుములు వాల్చాం. నిద్ర ముంచుకొస్తుందని చెప్పిన జగన్నాధం నిద్రమాని వాడు ఆ పిల్లని ఎంత యిదిగా ప్రేమించిందీ, ప్రేమించబోయేదీ చెప్తున్నాడు. ముందు గమనించలేదుగాని వాడు మా కాలేజీ ప్రేమికుల తాలూకు ప్రేమని అధిగమించాడు.

బైట పడుకోవటం అలవాటు లేదేమో, అందులో చలిగాలి రివ్వున వీస్తుందేమో, దానికి తగినట్టు భవదీయుడి సంసారంలో దుప్పట్లు నిండుకున్నాయేమో ఆ రాత్రంతా యమయాతన అనుభవించేను. అయినా జగన్నాధం కథలో యివన్నీ మరిచిపోయేను.

ఎప్పుడు నిద్రపట్టిందో గమ్మత్తుగా పట్టేసింది. ఉదయం సీత వొచ్చి జగన్నాధాన్ని లేపుతూండగా మేలుకున్నాను. వాడి కంటె ముందు నేను నిద్రలేవడంచూసి ఆ పిల్ల గుమ్మంచాటుకి వెళ్ళిపోయింది.

ఆ మర్యాదా, ఆ మన్ననా నన్ను ముగ్ధుణ్ణి చేసిన మాట నిజం.

జగన్నాధాన్ని లేపాను. వాడు వొళ్ళు విరుచుకుంటూ, గట్టిగా ఆవులించి, అష్టవంకరలు తిరుగుతూ కళ్ళు విప్పాడు.

"అప్పుడే తెల్లారిందిట్రా.... సీతా...." అని గావుకేక పెట్టాడు.

"ఆ అమ్మాయి ఎప్పుడో లేచిందోయ్" అన్నాను.

కాలకృత్యాలు ముగించుకున్న పిదప కాఫీగట్రా పుచ్చుకొని వెళ్ళిపోయారు వాళ్లు. వెళ్ళేముందు కృతజ్ఞతా సూచకంగా సీత తన రెండు చేతులూ జోడించి నాకు నమస్కరించింది.

"ఎంత చక్కటి పిల్లకి మరెంత చక్కటి సంస్కారమూ" అని ఎంతో మురిసిపోయాను. భగవంతుడ్ని ధ్యానించి రెండు చేతులూ జోడించి—

"భగవంతుడా ! నువ్వున్నమాట నిజమని గట్టిగానమ్మే వాళ్ళల్లో నేనొకడ్ని. నీమీద పూర్తి విశ్వాసముంచాను. ఈ ఒక్క మేలు చేయి చాలు. అదీ నా గురించి కానే కాదు. ఆ జగన్నాధం, సీత — యిద్దర్నీ చల్లగా చూడు. వాళ్ళని అనురాగ దంపతులుగా చేసే బాధ్యత నీది. ఇది నీ తలకు మించిన కార్యమేమీ కాదు. కాదూ? ...."

* * *

బందరు పట్టణాన్ని వొదిలిపెట్టలేని నేను (సెలవల్లో) తప్పని సరిగా భావించి మా వూరు వెళ్ళేను. మావూరు ఏమీ మారలేదు. దెయ్యాలభావీ, భూతాల రావిచెట్టూ, గంగానమ్మ గుడీ, ఆచారిగారి బడీ, ఆ ప్రక్కనే చింతచెట్టూ; చింతచెట్టుముందు మా యిల్లూ అన్నీ నవ్యంగా క్షేమంగా వున్నాయి.

యెంకి మాటలు

మసక చీకటివేళ యెంకి, నాయుడుబావ పొలంనుంచి తిరిగొస్తున్నారు. నాయుడుబావ నెత్తిమీద గడ్డిమోపు, ఒక చేతిలో కఱ్ఱ పట్టుకుని ఇంకోచేత్తో ఆవుపెయ్యను తాడు పట్టుకుని నడిపిస్తున్నాడు. కొంత దూరం వచ్చాక యెంకి అంది : "ఏం బావా ! నీతో నడవడం బయమేత్తోంది. ఇక్కడే ముద్దెట్టుకునేట్టున్నావు సూత్తే"

"ఎట్టా కుదురుద్ది ? సేతిలో యియ్యన్నీ లేవూ ?"

"ఏవుంది ? గడ్డిమోపు దింపురావు. కఱ్ఱని గట్టుమీద గుచ్చి దానికి దూడని కట్టేత్తావు. అంతేగా ?" అంది యెంకి.

చిన్నప్పటి స్నేహితులూ, కొన్త పెద్ద యిన తర్వాత కలిసిన పెద్దలూ అందరూ నవ్వుతూ పలుకరించేరు. చావుకి సిద్ధపడిన మరికొందరు తాతయ్యలు "బాగా మారి పోయావోయ్ చిన్నా !" అన్నారు.

రాజారావుగారు నన్ను చూడగానే ఆయన మొహంనిండా నవ్వు పులుముకోవడం పెద్ద అలవాటు. నవ్వు పులుముకున్న తర్వాత "ఎలా వున్నావోయ్! కులాసాయేనా ? చదువెలా వుందీ ? (అదీ కులాసాయేనా?) ఆ (ఆయ్ !) " అని విండుగా పలుకరించడం ఆయ నొక్కడికే చేతనవును. వెర్రిమొహం పెట్టి "ఇహీ" అనడం నాకూ చాతొచ్చు.

ఆ సాయంత్రం ఆయనే చాలా విష యాలు ముచ్చటించేరు. ఆ తర్వాత బందర్లో ఆడుతున్న సినిమాలు మొదలుకొని, వొచ్చే ఎన్నికల్లో ఎవరెవరు నుంచుంటున్నదీ చెప్ప మన్నారు. ప్రస్తుతం కూచ్చున్నవాళ్ళల్లో ఎవరు నించుంటారో నాకేం తెలుసు.

కానీ నా అవస్థ గమనించో, లేక తన ప్రయోజకత్వాన్ని నాముందు ప్రదర్శించా లనో, ఆయనే చెప్పేశారు పేరు పేరునా ఎవరెవరు ఏ పార్టీ తరఫున నిలబడబోతు న్నారో.

అనుకుంటున్నాంగానీ ఈ రోజుల్లో పల్లెటూళ్ళ వెనకటి పల్లెటూళ్ళుకాదు మాస్టారూ! తెలివి మీరిపోయాయి. బస్తీజనానికి పిళ్ళేం తీసిపోరు. వాళ్ళ గుడి అంటే వాళ్ళ గుళ్లో లింగమూ అంటారు.

వెనకటికి హైస్కూల్లో "నేటి మన గ్రామాలు" అనే విషయంపైన చిన్న చర్చ జరిగింది. దాంట్లో విశ్వంభర శర్మ అని చెప్పినా ప్రచండొకడు (వాడినందరూ అగ్గిపిడుగనేవారు) "మన గ్రామాలేం తక్కువకాదు. పాలిటిక్సు అక్కడే పుట్టి అక్కడే పెరుగుతాయి. రాజ్యపరిపాలనా దక్షత- మరేమో- జానపదులకే బాగా తెలుసు. ఆ తర్వాత" ఇలా గబగబా చెప్పేస్తూంటే, యింత పరిశీలనా శక్తి అప్పట్లో లేకపోవడంవలన "వీడి బొందలే....నోటికొచ్చినట్టల్లా వాగేస్తున్నాడు" అని వాడ్ని అపార్థం చేసుకున్నాను. ఎంత తప్పు జరిగిపోయిందీ ?

రాజారావుగారు కుటుంబ విషయాలు తీసుకొచ్చి, చాలా చెప్పి ఆయన ఉపన్యాసానికి కొసమెరుపు అన్నట్టు వాళ్ళమ్మడి చేత కాస్త కాఫీ యిప్పించి, ఆ పిల్ల కాఫీ ఎలా చేస్తుందో చెప్పి వెళ్ళిరమ్మని సెల విచ్చారు.

ఇంటికొచ్చిం తర్వాత నాన్న అడిగేరు "రాజారావు గారింటి కెళ్ళావా" అని. నాకిలాంటి ఎత్తులంటే మహచెడ్డ చిరాకు.

నేను మావూరు వెళ్ళిన రెండ్రోజుల వరకూ యీ పరామర్శలూ, పలుకరింపుల్తోటే జరిగిపోయాయి. జగన్నాధంతో పట్టుమని పదినిమిషాలైనా మాటాడేందుకు అవకాశం చిక్కనేలేదు.

మూడో రోజు—

బాగా చీకటిపడిన తర్వాత జగన్నాధాన్ని వెంటేసుకుని కాలువగట్టువైపు వెళ్ళాను. జగన్నాధంలో మార్పు కొట్టొచ్చినట్టు కనుపించింది. వాడు మునుపటిలా ఉత్సాహంగా లేడు. వాడి మొహంలో దిగులూ, వాడి మాటలో తొట్రుపాటూను. కారణం వాడే చెప్పేడు.

మా జగన్నాధం కథలోకి విలనుడు వొచ్చాడు. వాడిపేరు వసంతరావు. ఉద్యోగం మునలయ్య వాళ్ళ ఊళ్ళోవున్న డేరా హాల్లో బుకింగ్ క్లార్కు. అభిరుచి-అందాన్ని ఆస్వాదించడం (ఈ ముక్క తప్పనిసరిగా రాయాల్సిందే మరి.) ఆశయం వీలైనంత త్వరలో మహా పట్టణంలో మకాంపెట్టి తెలివితేట లుపయోగించి సొంతంగా ఎదైనా వ్యాపారం పెట్టుకోడం.

ఈ వసంతరావు మునలయ్యతో మంచి స్నేహం సంపాయించుకున్నాట్ట. తనుపయోగించే 'సీమ మందు' మునలయ్యకి రుచి చూపించి "కంట్రీసరుకు"ని తిట్టిపోసి, "మరేటనుకున్నావ్" అని తన ప్రయోజకత్వం నిరూపించుకుంటున్నాడట.

మునలయ్య వసంతరావుని మెచ్చుకున్నాడు. ఇంతటి మేధావీ, నవనాగరికుడూ తన సొంత మనిషైతే ఎంత బావుండునని ఆశపడిపోతూన్నాట్ట.

జగన్నాధం కాలువగట్టున కూర్చుని, వెన్నెల్లో మెరుస్తూన్న నీళ్ళల్లోకి చూస్తూ---


"మునలయ్య అఖండుడు. ఎత్తులు వేయడంలో అతన్ని మించినవాళ్ళు లేరు. వొట్టి కక్కుర్తి రకం. నాలుగు సీసాలు చేతిలో పెడితే, చెయ్యమన్న పనిని ఆలోచించకుండా చేసేస్తాడు. సీతకి వాళ్ళ నాన్నంటే భయం. మునలయ్య గీసిన గీత దాటదు" అన్నాడు.

"అది సరేగాని- మీ ప్రేమవిషయం మా నాన్న కిప్పటికైనా తెలుసా ?" అని అడిగేను.

"ఈ మధ్యనే తెలిసింది."

"ఏమైనా అన్నాడా ?"

"లేదు. అసలా విషయం నా ముందెప్పుడూ ఎత్తలేదు.



మావాడి వ్యవహారం తాడోపేడో తేల్చుకోవడం మంచిది ఇలాటి వాటిల్లో. ఓపక్క మబ్బులు క్రమ్ముకుంటూన్నా - జాప్యం చెయ్యడం పనికిరాదు. ఏమైనా సరే నాన్నగారితో జగన్నాధం గురించి చెప్పాలి. ఎలాగైనా ఆయన్ని వొప్పించి, మునలయ్యతో మాటాడాలి తప్పదు.

అక్కడా, కాలువగట్టున మా జగన్నాధం పక్కనే కూర్చుని ఆలోచించి యీ నిర్ణయానికి వొచ్చాను.

ఆ మరునటి రోజు మా నాన్నగారితో ఈ విషయం కదిపాను.

"జగన్నాధానికి సీతంటే ప్రాణం."

"తెలుసు. తిరనాళ్ళలో దాన్ని వెంటేసుకు తిరిగాడటగా. నువ్వు వాళ్ళకి అతిధిమర్యాదలూ చేశావుట. నా కన్నీ తెలిశాయి." అన్నా రాయన.

ఉలిక్కి పడ్డాను. మళ్ళీ అంతలోనే సర్దుకున్నాను.

"జగన్నాధం పెళ్ళి సీతతోనే జరగాలి"

"అంతే నీ ఉద్దేశ్యం ?"

ఆయన నా ఉద్దేశ్యం తెలుసుకోవాలని అడిగేసరికి కాస్త భయపడిన మాట నిజమే. కానీ- అన్నీ ఆలోచించి ఒక నిర్ణయానికి వొచ్చిన తర్వాత వెనక్కి తగ్గడం ఏం బావుంటుందీ ? ధైర్యం పుంజుకుని అన్నాను.

"వాళ్ళ పెళ్ళి జరగడమే మంచిది. లేక పోతే జగన్నాధం మనకి దక్కడు"

ఆయన ఉగ్రులయ్యారు. సాక్ష్యంగా ఆయన కళ్ళు ఎర్రపడ్డాయి.

"అయితే ఎవడికోయ్ నష్టం ? ఎవడికి చెప్పి ప్రేమించాడూ ? అయినా యీ వెధవకి ప్రేమేవిటోయ్ ప్రేమ. ప్రతి అడ్డమైన వాడూ అడ్డమైన దానినీ ప్రేమిస్తే దానికి బాధ్యులెవరు ? నేను వాడి గురించి వినదలుచుకోలేదు."

"జగన్నాధం మనకి పరాయిమనిషికాడు. నేను మీకెలాగో వాడూ అంతే"

"చాల్లే....మాటలు నేర్చేవ్. నోరు మూసుకుని నీపని నువ్వు చూసుకో. అనవసరమైన వాటిల్లో తల దూర్చకు"

"ఇది అనవసరమైనది కాదు" (నా ధైర్యానికి నేనే భయపడ్డాను) ఆయన నావైపు ఎగాదిగా చూసేరు. ఏదో అనబోయి ఆగిపోయారు. మళ్ళీ కాసేపటికి అనేశారు ముక్తసరిగా—

"అయితే మీరంతా ఏ గంగలోనైనా దూకి చావండి"

ఈ సలహా చెప్పి వెళ్ళిపోయారు. ఆయనలా వెళ్ళగానే యిటు జగన్నాధం వొచ్చాడు. తల వొంచుకుని గుమ్మం దగ్గరే వుండిపోయాడు. గబగబా వాడి ధగ్గరికి వెళ్ళాను.

"భయపడకురా అబ్బీ ! ఇదెంతవరకొస్తుందో నేనూ చూస్తాను" అన్నాను.

వాడు తలెత్తి నావంక చూసేడు.

"నాకులేని ధైర్యం నీ కెక్కడ్నుంచి వొచ్చిందిరా చిన్నా !" అన్నాడు.

"లేకపోతే యిన్నేళ్ళు వొచ్చినా యింకా కుర్రకుంకలూ, చేతకాని సన్నాసులూ అని అనిపించుకోమంటావా ? మర్యాదకోసం. ఆయనమీద గౌరవంకొద్దీ చెప్పి చూశాం. వినరూ—తర్వాత చేసే పనేదో చేసి చూపిస్తాం" అన్నాను.

జగన్నాధం నా చేతులు పట్టుకున్నాడు. నా కళ్ళల్లోకి తిన్నగా చూస్తున్నాడేగాని.వాడి కనుకొనల నీరు నింపుకోవడం వాడు గమనించలేదు.గమనించిన నేను కలతచెందేను. ఏదో కీడు శంకించేను.

"ఇంత చొరవ నాకు ముందేవుంటే పరిస్థితి యింతవరకూ వొచ్చేదేగాదు" అన్నాడు బాధగా.

"ఇప్పుడు మాత్రం మించిపోయిందేముందిలే. రేపు ముసలయ్య యింటికి వెడదాం. అన్నీ చెప్దాం. వింటాడా వింటాడు. ఎదురుతిరుగుతాడా — వుండనేవుంది గాంధర్వ వివాహం. ఏది ఏమైనా మీ యిద్దరి పెళ్ళి చేసే బాధ్యత నాది" అన్నాను ఉద్రేకంగా.

వాడు ఏడుస్తూంటే అదిరి పడ్డాను. ఏమిటి వీడూ ?

"నీతో చాలా విషయాలు చెప్పలేదురా చిన్నా. అంతా అయిపోయింది. పది

రోజుల క్రితం నన్ను ముసలయ్య తిట్టాడు. నేను దిక్కులేని వాడినట. కాణీవిలువ చెయ్యని వాడినట - చాలా అన్నాడు. చెప్పరా.......నువ్వు చెప్పు.... మీరందరూ వుండగా నాకు దిక్కులేదా, కాణీ విలువ చెయ్యనా ?"

"......."

"ఆరు నూరైనా నూరుఆరైనా సీత పెళ్ళి వసంతరావుతో చేస్తానన్నాడు. సీత దగ్గర కెళ్ళి అడిగేను. ఏడ్చి ఊరుకుంది"అన్నాడు జగన్నాధం.

నాతల కొట్టేసినంత పనయ్యింది. నానవనాడులూ కృంగిపోయాయి. కుప్పలా కూలపడ్డాను.

"కానీ-నువ్వు ఈ మాత్రం మాట సాయం చేస్తావని తెలిస్తే, ఆ వసంతరావు గాడు రాకముందే మా పెళ్ళి జరిగుండేది. అయిపోయిందిరా చిన్నా ! నేనొట్టి దద్దమ్మని" అనేసి గబగబా వెళ్ళిపోయాడు జగన్నాధం.

జగన్నాధం భగ్న ప్రేమికు డయ్యాడు. మరొహడూ మరొహడైతే నాకంత దిగులుండేదికాడు. సాక్షాత్తు మా జగన్నాధం, ఒక అమాయకుడు, ఒక అభాగ్యుడు- ప్రేమించాడు, ప్రేమించిన పిల్లతోనే స్వర్గమను కున్నాడు, అలాటి వాడికీ ఎదురు దెబ్బేమిటి ?

నాకు చాలామంది ప్రేమికులు తెలుసనే మాట ముందే మనవి చేసుకున్నాను. మా క్లాసుమేటు బుచ్చినాయన (వాడి అసలు పేరు వెంకట్రావ్) ప్రేమించి వాళ్ళింట్లోనూ ప్రియురాలి తాలూకు వాళ్ళింట్లోనూ గోలపడి భగ్న ప్రేమికుడయ్యాడు. ఆదరిమిలా ప్రియురాలి నాన్నగారికి ట్రాన్స్ఫరైతే మరో వూరికి వెళ్ళిపోయారు వాళ్ళు. బుచ్చినాయన బ్రతకడను కున్నాం. ఖర్మరానే అవసరం వొచ్చిందనుకున్నాం. మా పిచ్చికాపోతే వాడు విశాల హృదయుడన్న విషయం గుర్తించకపోవడం అన్యాయమేమరి. ఆ అమ్మడు దూరమైన తర్వాత మరి కొన్నాళ్ళకి బుచ్చినాయన మరో అమ్మడితో హృదయమనీ అదనీ యిదనీ భాష మాటాడాడు. ఈ వరస బుచ్చినాయన నాన్నగారికి నచ్చక, వాడి చదువు మాన్పించి, పెళ్ళిచేసి ఒక యింటి వాడిని చేసేడు. మొన్ననే తెలిసింది వాడొక తండ్రి అయ్యాడని.

ఈ రకం ప్రేమలైతే నేను వప్పుకోను. జగన్నాధం బుచ్చినాన్నలా కాలేడు. మరలాంటప్పుడు మా జగన్నాధానికి దారే

జంతు లక్షణం

"24 కాళ్ళు, 24 చేతులు, ఎర్రటి కళ్ళు, రెండు కోరలు వుండి పచ్చగా వుండేదాన్నేమంటారు ?"

"నాకు తెలియదు; ఏమంటారు ?"

"నాకూ తెలియదుగాని, నీ కాలరుమీద పాకుతోంది."

మిటీ ?

ఆరాత్రి భోజనాల దగ్గర నాన్న అమ్మతో అన్నాడు.

"రేపు రాజారావుగారికి ఖబురు పెట్టించాలి. కాస్త కనుమరుగైతేచాలు మనకే బుద్ధులు చెప్పడం మొదలు పెట్టాడు సుపుత్రుడు. ఎవడో ప్రేమించడం ఏమిటి ;వాడిని వీడు వెనకేసుకు రావడమేమిటి? తనపెళ్ళి. తన దాగూలేదుగానీ-ఎవడిపెళ్లో ఎవడిదాగో కావలసి వొచ్చిందట హుఁ"

నాన్నగారి మీద కోపం వొచ్చింది. ఏమిటీయన ధీమా ? ఆయన చెప్పినట్టల్లా వింటున్నాననే గదా? నేనూ ప్రేమా ప్రేమా అంటూ నినాదాలుచేసి, రోడ్ల వెంట తిరిగి నలుగురైదుగుర్ని ప్రేమిస్తే తెలిసేది నాన్నకి కొడుకెంత ప్రయోజకుడైనదీను. అవేం లేకుండా బుద్ధిగా చదువు కుంటున్నాననేగా నా మీద యింత అధికారం, యింత శ్రద్ధాను.

ఆ మరుసటి రోజే బందరు వెళ్ళిపోయాను. నా పై చదువులయ్యేంత వరకూ, నా పెళ్ళిమాట (దయచేసి) ఎత్తరాదని ఇంటికి ఉత్తరం రాశాను.

రిజల్ట్సు వొచ్చేయి. ప్యాసయ్యాను. యూనివర్సిటీ చదువుకొరకు విశాఖపట్టణం వెళ్ళాను. ఈ మధ్యకాలంలో సీత వసంతరావుని పెళ్ళిచేసుకుని అతన్తోపాటు హైద్రాబాద్ వెళ్ళిపోయింది. మా వాడు జీవితాన్ని తిట్టుకుని, విధిని కసితీరా శపించి మళ్ళీ మామూలు మనిషయ్యేందుకు ప్రయత్నిస్తూన్నాడని విన్నాను.

ఇక్కడితో కథ అయిపోతే నిజానికి - యీ కథని యింత త్వరగా రాసేవాడిని కానేమో నన్ను అమితంగా ఆకర్షించిన అంశం యీ రెండో భాగంలో వుంది. ఇది జరిగుండకపోతే కథ రాయటానిక్కావలసిన యిన్స్పిరేషన్ వొచ్చేదికాదేమో.

అసలు జరిగినదిది.

నాన్న ఉత్తరం రాసేరు. ఆయనుత్తరాలని పట్టించుకోలేదు యింతకు మునుపు. 'ఇక్కడ కులాసా, అక్కడ నీ క్షేమం వ్రాయవలెను' 'ఇంత డబ్బేం చేస్తున్నట్టు? సంపాయించేవాడికి తెలుస్తుంది డబ్బువిలువ. జాగ్రత్తగా వాడుకో' 'ఆరోగ్యం జాగ్రత్త అతిగా తిరక్కు, శ్రద్ధగా చదువుకో'— ఎప్పుడూ చదివినా యిలాటి ఉత్తరాలే వెరైటీ అంటూ ఛస్తే వుండదు.

కానీ- ఇప్పుడు నాన్న రాసిన ఉత్తరంలో చిత్రమైన వార్తలున్నాయి. మచ్చుకి....

వారం రోజులక్రితం సీత మొగుణ్ణొదిలి వొచ్చేసింది. జగన్నాధానైనా యిలాగే చేసేదిగా ! అందుకనే పెద్దవాళ్ళమాట వినమని చెప్తుంటారు. ముసలయ్యగాడి వంట్లో ఏమీ బాగుండలేదు. ఆ వెధవ సుఖపడతాడన్న నమ్మకం ఎవరికి లేదు. అందరి ఋణాన్న పడ్డాడు. ఇప్పుడు సీత కుంపటై కూర్చుంది. మలమల మాడి ఛస్తున్నారు.

జగన్నాధానికి నిడుమోలు సంబంధం కుదుర్చుకు వొచ్చాను. పిల్ల లక్ష్మీదేవిలాగుంటుంది. కట్నకానుకలూ, లాంఛనాలూ బాగానే ముట్టచెప్పేటట్టున్నారు. ఇన్నాళ్ళూ వాడికి నేనేదో అన్యాయం చేసినట్టు జనం ఏడ్చారు. ఇప్పుడు వాళ్ళ నమ్మాలనీ. నన్ను ఆకాశానికెత్తి పారేయాలని నాకులేదు. వాడినోయింటి వాడిని చేసి. కాలవ ప్రక్క రెండెకరాలూ వాడిపేరన రాసి నీ సంసారం నువ్వు చూసుకోమని చెప్తాను. ఎవడైనా యింతకంటే ఏం చేస్తాడు ?

అవును మరి యింకేం చేస్తా రు? ఈ మాత్రానికి మా జగన్నాధం సుఖపడతాడనే నమ్మకం నాకు లేదు. ఈ సంగతి మా నాన్నకి తెలీదా ? తెలిసి పట్టించుకోడం లేదా ?

ఏడవాలో నవ్వాలో అర్థంకాలేదు. సీత మొగుడినివదిలివొచ్చినందుకు ఏడవాలో— లేక మావాడు ఒక యింటివాడవుతున్నందుకు నవ్వాలో ?

సీత గొంతు కోసిన వాళ్ళల్లో ముఖ్యుడు ముసలయ్య. సీత గొంతుకోసిన ముసలయ్య మంచాన పడ్డాడు. అతనూ సుఖించేదేమీ లేదు.

దైవ సంకల్పం కడుచిత్రంగా వుంటుందని చెప్పటానికి ఈ నిదర్శనం చాలదూ ?

నాన్న ఉత్తరం వొచ్చిన సరిగ్గా పదిహేను రోజులకి మరో చిత్రాతిచిత్రమైన సన్నివేశాన్ని చూశాను. ఆ రోజున బజారు వెడదామనుకుంటూండగా మా రూం ముందు రిక్షా ఆగింది. జగన్నాధం, సీతా రిక్షా దిగారు. వాళ్ళిద్దరూ చిలకలపూడి తిరనాళ్ళ కొచ్చిన రోజుకంటె ఎక్కువగా ఆశ్చర్యపోయాను.

జగన్నాధం, సీతా యిద్దరూ అరుగుకిందే నిలబడ్డారు.

"అప్పుడు తిరనాళ్ళ కొచ్చిన రోజున నీ దగ్గరికి ధైర్యంగా వొచ్చేం. ఇప్పుడు యింత జరిగిన తర్వాత — ముసలయ్య పోయాడు. సీతనువెంటబెట్టుకొచ్చానుచిన్నా. చెప్పు నేను అన్నీ వదులుకుని వొచ్చేను. మీనాన్న నన్ను వెళ్ళగొట్టాడు. సీతలేని బ్రతుకు బ్రతుకుగాదు. నాసీత కష్టాలు నేను చూడలేను. బ్రతకటానికి వొచ్చాం. మార్గం చూపించి పుణ్యం కట్టుకుంటావో, లేక అందరిలాగా కసిరికొడతావో చెప్పరా చిన్నా!" అన్నాడు ఉద్రేకంగా.

మా జగన్నాధం నన్నింతవరకూ అర్థం చేసుకోలేదన్న మాట. నిజమే, తండ్రిచాటు కుర్రాడినైతే గావచ్చు. అవుతే — అంత మాత్రంచేత నావ్యక్తిత్వం తగలడిపోయిందా ?

నా మనసు చివుక్కుమంది.

"జగన్నాధం....నన్నింకా అనుమానిస్తూన్నావుట్రా" అన్నాను. ఇంకా ఏం చెప్పాలో తెలీలేదు.

వాడు అమాంతంగా నన్ను కావిలించుకున్నాడు.

"చిన్నా ! చాలు నాకీ మాట" వాడి ముఖంలోకి తిన్నగా చూసేను. వాడి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయన్న మాటేగానీ, ఆ కళ్ళల్లో తొణికిసలాడుతున్న ఆత్మవిశ్వాసం. గుండె నిబ్బరం నన్ను ఆనందపరిచాయి.

"సెభాష్ జగన్నాధం ! ఒక మామూలు మనిషి చేయలేని త్యాగాన్ని నువ్వు చేశావ్ ! నువ్వు 'ఏ' క్లాసు ప్రేమికుడివి"

నిజమూ అదేగా మాస్టారూ !

మిటీ ?

ఆరాత్రి భోజనాల దగ్గర నాన్న అమ్మతో అన్నాడు.

"రేపు రాజారావుగారికి ఖబురు పెట్టించాలి. కాస్త కనుమరుగైతేచాలు మనకే బుద్ధులు చెప్పడం మొదలు పెట్టాడు సుపుత్రుడు. ఎవడో ప్రేమించడం ఏమిటి ;వాడిని వీడు వెనకేసుకు రావడమేమిటి? తనపెళ్ళి, తన దాగూలేదుగానీ-ఎవడిపెళ్లో ఎవడిదాగో కావలసి వొచ్చిందట హుం"

నాన్నగారి మీద కోపం వొచ్చింది. ఏమిటీయన ధీమా ? ఆయన చెప్పినట్టల్లా వింటున్నాననే గదా? నేనూ ప్రేమా ప్రేమా అంటూ నినాదాలుచేసి, రోడ్ల వెంట తిరిగి నలుగురైదుగుర్ని ప్రేమిస్తే తెలిసేది నాన్నకి కొడుకెంత ప్రయోజకుడైనదీను. అవేం లేకుండా బుద్ధిగా చదువు కుంటున్నాననేగా నా మీద యింత అధికారం, యింత శ్రద్ధాను.

ఆ మరుసటి రోజే బందరు వెళ్ళిపోయాను. నా పై చదువులయ్యేంత వరకూ, నా పెళ్ళిమాట (దయచేసి) ఎత్తరాదని ఇంటికి ఉత్తరం రాశాను.

రిజల్ట్సు వొచ్చేయి. ప్యాసయ్యాను. యూనివర్సిటీ చదువుకొరకు విశాఖపట్టణం వెళ్ళాను. ఈ మధ్యకాలంలో సీత వసంతరావుని పెళ్ళిచేసుకుని అతన్తోపాటు హైద్రాబాద్ వెళ్ళిపోయింది. మా వాడు జీవితాన్ని తిట్టుకుని, విధిని కసితీరా శపించి మళ్ళీ మామూలు మనిషయ్యేందుకు ప్రయత్నిస్తూన్నాడని విన్నాను.

ఇక్కడితో కథ అయిపోతే నిజానికి - యీ కథని యింత త్వరగా రాసేవాడిని కానేమో నన్ను అమితంగా ఆకర్షించిన అంశం యీ రెండో భాగంలో వుంది. ఇది జరిగుండకపోతే కథ రాయటానిక్కావలసిన యిన్స్పిరేషన్ వొచ్చేదికాదేమో.

అసలు జరిగినదిది.

నాన్న ఉత్తరం రాసేరు. ఆయనుత్తరాలని పట్టించుకోలేదు యింతకు మునుపు. 'ఇక్కడ కులాసా, అక్కడ నీ క్షేమం వ్రాయవలెను' 'ఇంత డబ్బుఏం చేస్తున్నట్టు? సంపాయించేవాడికి తెలుస్తుంది డబ్బువిలువ. జాగ్రత్తగా వాడుకో' 'ఆరోగ్యం జాగ్రత్త అతిగా తిరక్కు, శ్రద్ధగా చదువుకో'— ఎప్పుడూ చదివినా యిలాటి ఉత్తరాలే వెరైటీ అంటూ ఛస్తే వుండదు.

కానీ- ఇప్పుడు నాన్న రాసిన ఉత్తరంలో చిత్రమైన వార్తలున్నాయి. మచ్చుకి....

వారం రోజులక్రితం సీత మొగుణ్నొదిలి వొచ్చేసింది. జగన్నాధా న్నైనా యిలాగే చేసేదిగా ! అందుకనే పెద్దవాళ్ళమాట వినమని చెప్తుంటారు. ముసలయ్యగాడి వంట్లో ఏమీ బాగుండలేదు. ఆ వెధవ సుఖపడతాడన్న నమ్మకం ఎవరికి లేదు. అందరి ఋణాన్న పడ్డాడు. ఇప్పుడు సీత కుంపటైకూర్చుంది. మలమల మాడి ఛస్తున్నారు.

జగన్నాధానికి నిడుమోలు సంబంధం కుదుర్చుకు వొచ్చాను. పిల్ల లక్ష్మీదేవిలాగుంటుంది. కట్నకానుకలూ, లాంఛనాలూ బాగానే ముట్టచెప్పేటట్టున్నారు. ఇన్నాళ్ళూ వాడికి నేనేదో అన్యాయం చేసినట్టు జనం ఏడ్చారు. ఇప్పుడు వాళ్ళ నమ్మాలనీ. నన్ను ఆకాశానికెత్తి పారేయాలని నాకులేదు. వాడినోయింటి వాడిని చేసి, కాలవ ప్రక్క రెండెకరాలూ వాడిపేరన రాసి నీ సంసారం నువ్వు చూసుకోమని చెప్తాను. ఎవడైనా యింతకంటే ఏం చేస్తాడు ?

అవును మరి యింకేం చేస్తారు? ఈ మాత్రానికి మా జగన్నాధం సుఖపడతాడనే నమ్మకం నాకు లేదు. ఈ సంగతి మా నాన్నకి తెలీదా ? తెలిసి పట్టించుకోడం లేదా ?

ఏడవాలో నవ్వాలో అర్థంకాలేదు. సీత మొగుడినివదిలివొచ్చినందుకు ఏడవాలో— లేక మావాడు ఒక యింటివాడవుతున్నందుకు నవ్వాలో ?

సీత గొంతు కోసిన వాళ్ళల్లో ముఖ్యుడు ముసలయ్య. సీత గొంతుకోసిన ముసలయ్య మంచాన పడ్డాడు. అతనూ సుఖించేదేమీ లేదు.

దైవ సంకల్పం కడుచిత్రంగా వుంటుందని చెప్పటానికి ఈ నిదర్శనం చాలదూ ?

నాన్న ఉత్తరం వొచ్చిన సరిగ్గా పదిహేను రోజులకి మరో చిత్రాతి చిత్రమైన సన్నివేశాన్ని చూశాను. ఆ రోజున బజారు వెడదామనుకుంటూండగా మా రూం ముందు రిక్షా ఆగింది. జగన్నాధం, సీతా రిక్షా దిగారు. వాళ్ళిద్దరూ చిలకలపూడి తిరనాళ్ళ కొచ్చిన రోజుకంటె ఎక్కువగా ఆశ్చర్యపోయాను.

జగన్నాధం, సీతా యిద్దరూ అరుగుకిందే నిలబడ్డారు.

"అప్పుడు తిరనాళ్ళ కొచ్చిన రోజున నీ దగ్గరికి ధైర్యంగా వొచ్చేం. ఇప్పుడు యింత జరిగిన తర్వాత — ముసలయ్య పోయాడు. సీతనువెంటబెట్టుకొచ్చానుచిన్నా. చెప్పు నేను అన్నీ వదులుకుని వొచ్చేను. మీనాన్న నన్ను వెళ్ళగొట్టాడు. సీతలేని బ్రతుకు బ్రతుకుగాదు. నాసీత కష్టాలు నేను చూడలేను. బ్రతకటానికి వొచ్చాం. మార్గం చూపించి పుణ్యం కట్టుకుంటావో, లేక అందరిలాగా కసిరికొడతావో చెప్పరా చిన్నా!" అన్నాడు ఉద్రేకంగా.

మా జగన్నాధం నన్నింతవరకూ అర్థం చేసుకోలేదన్న మాట. నిజమే, తండ్రిచాటు కుర్రాడినైతే గావచ్చు. అవుతే — అంత మాత్రంచేత నావ్యక్తిత్వం తగలడిపోయిందా ?

నా మనసు చివుక్కుమంది.

"జగన్నాధం....నన్నింకా అనుమానిస్తూన్నావుట్రా" అన్నాను. ఇంకా ఏం చెప్పాలో తెలీలేదు.


వాడు అమాంతంగా నన్ను కావిలించుకున్నాడు.

"చిన్నా ! చాలు నాకీ మాట" వాడి ముఖంలోకి తిన్నగా చూసేను. వాడి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయన్న మాటేగానీ, ఆ కళ్ళల్లో తొణికిస లాడుతున్న ఆత్మవిశ్వాసం, గుండె నిబ్బరం నన్ను ఆనందపరిచాయి.

"సెభాష్ జగన్నాధం ! ఒక మామూలు మనిషి చేయలేని త్యాగాన్ని నువ్వు చేశావ్ ! నువ్వు 'ఏ' క్లాసు ప్రేమికుడివి"

నిజమూ అదేగా మాస్టారూ !

స్వభావోక్తి :
నిర్బంధ పొదుపు పథకం



(అ)నిర్వచనాలు

దేశం :- ప్రమాదంలో వున్నప్పుడు మనది; లేనప్పుడు నాది.

నాయకుడు :- దేశం అంటే మట్టికాదు - గాని మనుష్యులంతా మట్టి బొమ్మలే అనుకునే ఆసామీ.

ధరలు :- ఎవరికీ అందని హైడ్రోజన్ బెలూన్లు

పొదుపు :- మధ్య తరగతి వాళ్ళ దగ్గర చావగొట్టి వసూలు చేసేది.

ఓటరు :- ఎన్నికరోజు వరకు మహాశయుడు, తర్వాత ఏక వచన ప్రయుక్తుడు (ఉదా : వాడు, అది)

లంచం :- ఇస్తే పుచ్చుకున్నదే, అడిగి పుచ్చుకొన్నది మాత్రం కాదు.

అవినీతి :- అవసరం బట్టి తరుచుగా మారే సూత్రం.

నీతి :- నిర్వచింపబడలేదు.

ఐకమత్యం :- దేశం ప్రమాదంలో వున్నప్పుడు భూకంపం వలె క్షణకాలం వచ్చే ఒక సంఘటన—ఇదీ ప్రజలలోనే - నాయకులకు వర్తింపదు.

ప్రజలు :- ఎన్నిక అనే మంటలో చేతులు కాల్చుకొని మంచి నాయకు లనే ఆకులకై వెతికే సమూహం.

సన్మానం :- బ్రతికుండగా దుయ్యబట్టినా, మరణించిన పిదప చేసే వార్షికోత్సవం సందడి.

ఎన్నికలో గెలుపు :- గెల్చినవాని (పార్టీ) ప్రభావం.

ఎన్నికలో ఓటమి :- ప్రజల మందకొండితనం.

—ఎన్వీఎన్.

ఫైళ్ల పరిభ్రమణం

సోమంచి యజ్ఞన్న శాస్త్రి

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ప్రభుత్వం ప్రజాప్రతినిధుల హస్తగతమయినా, పనులు మాత్రం పరాయి ప్రభువుల హయాములో వేసిన రైలు పట్టాలమీదనే నడుస్తున్నాయని గోలెడుతూ వుండేవారు ప్రజలు. కాని, ఈమధ్య ఆ గోడూ చెడిందట. సింగిల్ లైను రైలు పట్టాలమీద నడిచే రైళ్ళరద్దీ ఎక్కువయి పోడంవల్ల, సిగ్నల్ దొరక్క రైళ్ళు ఆగడమే ఎక్కువయిందికాని, నడక తక్కువే అయిందిట.

ఒకాయన అన్నారు "ప్రభుత్వమంతా విజయవాడ రైలుస్టేషను. స్టేషనులో మటుకు ఎప్పుడూ అమిత హడావిడి. ఏవో రైళ్ళు వొస్తూవుంటాయి. వెళిపోతూనూ వుంటాయి. కాని ఏ రైలూ, దాని నిర్ణీత సమయానికి వొచ్చిన పుణ్యానపోదు. నిజానికి రైలు ఎంత ఆలస్యంగా వొచ్చిందో తాపీగా గుణించుకోడానికి తప్ప మరెందుకూ టైమ్‌టేబుల్ ఉపయోగపడదు. కొన్ని కొన్ని స్టేషన్లలో ఈ రైలు యిన్ని నిమిషాలు లేక గంటలు, ఆలస్యంగా వొస్తుందని చెప్పడం కద్దు. విజయవాడకి మాత్రం అబాధ లేదు. ఏ రైలు ఎప్పుడు ప్లాట్‌ఫారమ్ మీదికి వొస్తుందో నిజంగా ఎవరికీ తెలీదు. స్టేషన్‌దాకా వొచ్చినా, ఔటర్ సిగ్నల్ దగ్గిర ఆగి, విశ్రాంతి తీసుకుంటేనేగాని, రైలు ప్లాట్‌ఫారం దరిచేరకూడదు అన్న కఠోర నియమం ఒక్కటి మాత్రం విధిగా అమలు జరుగుతుంది విజయవాడలో;

అదే ప్రకారంగా అయిపోయిందిట ప్రభుత్వమూను. పనులు జరిగినా జరగక పోయినా, ఫైళ్ళన్నా జరుగుతూ వుండేవట లోగడ. కొంతకాలంగా అవీ జరగడం మానేశాయిట; అడుగడుగునా వాటిని తరిమితేగాని. తరమాలి అంటే భయపెట్టి వెనకనించి నెట్టడమే అనుకునేరు. అబ్బే ముందు నిలచి, పప్పూబెల్లం పెట్టి, పైకి లాగినా చాలు. పూర్వం సుందరాంగుల సున్నితమైన పాద తాడనం జరిగితేనేగాని అశోకం పుష్పించనట్టు, ఈ రోజున ముందునించో, వెనకనించో ఒత్తిడి తగిలితేనేగాని, ఏ ఫైలూ జరగక పోడం సంప్రదాయమయిపోయింది.

ఈమధ్య మైసూరులో కాబోలు ఓ ఫైలు ప్రయాణానికి ఎంత టైము పడుతుంది అని ప్రశ్నించడం ప్రారంభించారు. ఓ ఆఫీసరు గారి షెల్ఫుమీద ఫైళ్ళు తణిఖీ చేస్తూవుంటే పదిహేను సంవత్సరాలుగా ఆర్డరు కోసం ఎదురు చూస్తున్న ఓ ఫైలు కనిపించిందిట; ముక్తికోసం నిరీక్షిస్తున్న భక్తుడిలా. ఈ ఫైలు ఎందుకు యింతకాలం తీసుకుంది అని రభస ప్రారంభించారు. సెక్రెటేరియట్ ఉద్యోగులూ, ఆ ఆఫీసరుగారూ, ఏదో అశ్రద్ధచేసి, అపచారం చేసినట్టు అపవాదులు ప్రచారం చేశారు. ఇది చాలా అన్యాయం. కర్మ పరిపక్వం అయితేగాని జీవుడికి ముక్తి కలుగుతుందా? గజేంద్రుడు ఎంత ఘోష పెడితే మాత్రం గడియొస్తేగాని భగవంతుడు కదిలి వొచ్చాడా? మోక్ష ప్రదానానికి ముఖ్యం కాలగమనమా, కర్మ పరిపక్వమా? ఫైళ్ళ ప్రపంచంలో, ఫైలు జీవుడులాటిది. దాని పుణ్యం ఫలించాలి. లేదా పాపం పండాలి. అప్పుడుగాని ఆర్డరు పొందే యోగ్యత గడించుకోదు. ఆఫీసర్ల మీద కారాలూ, మిరియాలు నూరి అభాండాలు వేస్తే ఏం లాభం?

ఏ ఆఫీసులోనైనా, చాలాకాలం తీసుకున్నాయన్న ఒకటి రెండు ఫైళ్ళు తీసి తరచి చూస్తే, ఈ విషయం స్పష్టంగా తెలుతుంది. ఉదాహరణకి మా ఆఫీసులో గంగారామ్ ప్రావిడెంటు ఫండుని గురించి తిరుగుతున్న ఫైలుని పరీక్షిద్దాం.

గంగారామ్ మా కార్పొరేషన్‌లో డ్రెయినేజి డిపార్టుమెంటులో, ఇరవై నాలుగో వార్డులో పనిచేస్తున్న మేస్త్రీ. ఇరవయేళ్ళు పనిచేశాడు. ఓమాటు శలవుమీద స్వగ్రామం వెళ్ళి, పూర్తవగానే తిరిగి బొంబాయి వొచ్చి పనిలో ప్రవేశించకుండా వాడి స్వగ్రామంలోనే చచ్చిపోయాడు. కొందరు కొందరు పోతే వున్న చిక్కులు విడిపోతాయి; పీడించుకు తినే సూపర్వైజరుగారు పోతే గుమాస్తాల ప్రాణం హాయిమన్నట్టు. అదేమిటో మరికొందరు పోతే బతికున్నప్పుడు వాళ్ళు ఓ సమస్య కాకపోయినా, పోయిన తరవాత మాత్రం మహా చిక్కులు తెచ్చి పెడతారు. ఈ గంగారామ్ కూడా అలాటి మనిషి అయాడు.

"మేస్త్రీ గంగారామ్ అయిదు నెల్ల కిందట ఒక నెల శలవుమీద వెళ్ళాడు. ఇప్పటిదాకా తిరిగి పనిలో ప్రవేశించలేదు. వెంటనే వొచ్చి పనిలో ప్రవేశిస్తేనే తప్ప ఉద్యోగం ఊడపీకేస్తామని నోటీసు యిస్తేనేగాని లాభం లేనట్టు తోస్తుంది. కనక రిజిష్టరు నోటీసు పంపడానికి అనుమతి యివ్వవలసింది" అని డ్రెయినేజి ఇంజనీరుగారు పై ఆఫీసరుగారికి ఫైలు పంపించారు. పై ఆఫీసరుగారు కాస్త స్ట్రిక్టు మనిషి అవడంవల్ల "మూడు నెలలు శలవు లేకుండా ఎవరైనా గైరు హాజరయితే వారికి నోటీసు జారీ చెయ్యమని రూలు వుండగా అయిదు నెలలదాకా ఎందుకు వూరుకున్నారు. ఎవరు ఈ ఆలస్యానికి కారణం?" అని దానిమీద ప్రశ్నవేసి తిరిగి పంపించారు. "అయ్యా, వాడు వెళ్ళి అయిదు నెలలు అయినా, మొదటి నెల శలవవుంది, తరవాత శలవలేకుండా మూడు నెలలు వుండి పోయినా, నోటీసు యివ్వక్కర్లేదు. నాలుగు నెలలూ అయిపోగానే యింకా వాడు పనిలోకి రాలేదని నోటీసు యివ్వాలని వార్డు

ఆఫీసునించి సెక్షన్ ఆఫీసుకీ, సెక్షన్ ఆఫీసు నించి బ్రాంచి ఆఫీసుకీ, బ్రాంచి ఆఫీసునించి హెడ్డాఫీసుకీ ప్రహోజలు ప్రయాణం చేసింది. దీనికి ఒక నెల పట్టింది. ఎవరూ ఆలస్యం చెయ్యలేదు. ఆలస్యానికి ఎవరూ బాధ్యులు కారు" అన్న సమాధానంతో మూడువారాల తరవాత ఆ ఫైలు మళ్ళీ ఆఫీసరుగారిని చేరింది. ఆయన "ఫైలు యింతకంటె చకచక నడిచి వుండవలసింది. ఈ సమాధానం ఏమీ బాగాలేదు" అని వ్రాసి ఫైలు మళ్ళీ పంపించేశారు. ఆఫీసరుగారి ఆర్డరు నోటు చేసుకోవలసింది అన్న రిమార్కుతో ఆ ఫైలు కిందికి దిగింది. వార్డులో గుమాస్తా ఆ ఫైలు అటూ యిటూ తిరగేసి "రిజిస్టరు నోటీసు యివ్వమని ఆఫీసరుగారి స్పెసిఫిక్ పర్మిమిషన్ యిందులో లేదు. అందుచేత నోటీసు పంపించడమా, మానడమా "స్పష్టం చెయ్య వలసింది" అని ఆ ఫైలుని తనపై ఆఫీసరుగారికి, ఆయన తనపై ఆఫీసరుగారికీ, వారు కోపగించుకున్న పెద్ద ఆఫీసరుగారికీ పంపించారు. మొదట కోపగించుకున్న ఆఫీసరుగారు మరోమాటు కోపగించుకుని "ఇంతకి క్రితమే నోటీసు ఎందుకు పంపించలేదు ? అని అడిగినదానికి అర్థం నోటీసు పంపించవలసింది అనే కదా ? ఈ పరిస్థితిలో స్పష్టం చెయ్యవలసిన అవసరం ఏమొచ్చింది ? ఈ ఆఫీసులో ఎవరూ బుర్ర దగ్గిర పెట్టుకుని తెలివితేటలతో పని చెయ్యడంలేదు. ఇహనించీ అందరూ తెలివితేటలతో పనిచెయ్యాలి" అని ఘాటుగా తగిలించి, ఆ ఫైలుని కిందకి తోశాడు.

"'ఆడలేనమ్మ మద్దెల ఓటి దన్నట్టు' ఆసలు పాయింటుమీద ఆర్డరెయ్యకుండా, మనమీద విసుచుకు పడతాడేం ? ఈయనకుంది మహాతెలివి" అని గుమాస్తా అందరూ కంటగించుకున్న తరవాత, మరో పది రోజులకి "నువ్వు వెంటనే పనిలో జేరకపోతే నీ ఉద్యోగం వూడబెరికి వెయ్యబడును. ఇతర డిసిప్లినరీ చర్యకూడా తీసుకోబడును" అన్న నోటీసు గంగారాముడి పేర జారీ అయింది. అప్పటికి వాడుపోయి ఆరు నెల్లయిపోయింది కనక, ఓ నెల రోజుల తరవాత ఆపేర మనిషి యిక్కడెవ్వరూ లేరు అన్న తపాలా ముద్రతో నోటీసు తిరిగొచ్చింది. ఇప్పుడు ఏం చెయ్యాలి అన్న అంశంమీద ఫైలు ఓ మాటు పైకి, కిందకీ నడిచిన తరవాత ఒక రిమైండరు పంపించి, లాయరు నోటీసు యిచ్చి, వుద్యోగం పీకెయ్యవలసిందని నిర్ణయం జరిగింది. పాత ఎడ్రెస్‌కి పంపిస్తున్న నోటీసులన్నీ తిరిగొచ్చేస్తున్నాయని తెలిసినా పద్ధతి ప్రకారం మళ్ళీ ఆ చిరునామాకే గంగారాముడి ఉద్యోగం పీకేసిన సంగతి తెలియబర్చేశారు. ఆఫీసు రికార్డుల్లోంచి గంగారాముణ్ణి తొలగించేసి చేతులు దులిపేసుకున్నారు.

అయితే ఇరవయ్యేళ్ళు పనిచేసిన గంగారాముడిని అంత తేలికగా తుడిచి పారేసుకోగలరా ?

"అయ్యా ! నాభర్త గంగారామ్ పోయి సంవత్సరం దాటిపోయింది. ఇరవయ్యేళ్ళు మీ దగ్గిర పనిచేశాడు. నేనూ, నలుగురు పిల్లలూ మాడిపోతున్నాము. పిల్లలందరూ చిన్నవాళ్ళు. నేనే పోషించాలి. నాకేదైనా ఉద్యోగం యిప్పించమని అర్జీలుపెట్టు



కుంటే ఎవరూ వినడంలేదు. ఏదో ఫండు రావాలట. దానికోసం కూడా ఆరు అర్జీలు పెట్టుకున్నాను. ఎవ్వరూ పట్టించుకోడంలేదు. కనక తమరు స్వయంగా విచారించి న్యాయం దయచేయించవలసింది" అన్న పిటీషన్‌తో గంగారాముడి పెళ్ళాం, ఓరోజున కమీషనరుగారిని దర్శించుకుంది. ఏడిచింది.

ఆయన వెంటనే విచారిస్తామనీ హామీ యిచ్చి ఆమెని పంపించి గంగారాముడి ప్రావిడెంటు ఫండు సంగతి వెంటనే తేల్చెయ్యమనీ ఆరు అర్జీలుపెట్టుకున్నా ఎందుకు జాప్యం జరిగిందో సంజాయిషీ చెప్పుకోవలసిందనీ తాఖీదు జారీ చేశారు. ఆ తాఖీదు ఆయన పర్సనల్ అసిస్టెంటుని చేరగా, ఆయన "కమీషనరుగారి పై ఆర్డరు శ్రద్ధగా చదివి వాటికి సమాధానాలు వెంటనే పంపించ వలసింది" అని డబ్బు బట్వాడా చేసే అకౌంట్సు డిపార్టుమెంటుకి పంపించారు.

ఆ డిపార్టుమెంటువారు తమ రికార్డులన్నీ వెతికి సదరు గంగారాముడికేసు తమ డిపార్టుమెంటుకి చేరనే లేదనీ, ఏ డిపార్టుమెంటులో వాడు బతికి వుండగా పనిచేశాడో ఆ డిపార్టుమెంటునే అడగవలిసిందనీ, ఆ కాగితాన్ని వాపసు చేశారు. ఎవరీ గంగారాముడు? ఏ డిపార్టుమెంటులో పనిచేశాడు? సినీమావాళ్ళయితే ఏ 'మిరకిలో', ఏ 'కో ఇన్ సిడెన్సో' పెట్టి ఈ సమస్యని పరిష్కారం చేసి వుండగలరుగాని ఆఫీసులో వీటికి జవాబులు తేలికగా దొరకవే ! ఫైలు

అన్ని డిపార్టుమెంటులకీ తిరగడం ప్రారంభించింది. చాలా డిపార్టు మెంటుల్లో గంగారాముళ్ళున్నారు. కొంతమంది చచ్చిపోయినా, కొంతమంది ఇంకా బతికేవున్నారు. చచ్చిపోయినవాళ్ళకి కొంతమందికి భార్యలున్నా, నలుగురు పిల్లలులేరు. ఈ పరిస్థితిలో, ఆరునెలలు, ఈ ఫైలు ప్రదక్షిణం చేసినా గంగారాముడి అంతు చిక్కలేదు - ఓనాడు గంగారాముడి పెళ్ళాం నలుగురు పిల్లలతోటి ప్రత్యక్షమయి కమీషనరుగారి గదిలో జొరబడి, పూర్వం వాగ్దానంచేసినట్టు అందరూ కలిసి గీ పెట్టేదాకా!

ఈ గోలతో కమీషనరుగారు కుర్చీలో అదిరిపడి తమ పి.ఏ. ని పిలిచి,వీళ్ళసంగతి తక్షణం కనిపెట్టమని అప్పగించారు. పి.ఏ. గారు వాళ్ళని తమ గదికి తీసుకుపోయి, మహాసముద్రమయిన కార్పొరేషన్ లో గంగారాముళ్ళు చాలామంది వుండడంవల్ల దానిభర్త అయిన లేటు గంగారాముడు ఏ డిపార్టుమెంటులో పనిచేశాడో తెలియకపోవడంవల్లనే ఆలస్యం జరిగిందనీ, ఇహ నిమిషాలమీద కాకపోయినా, రోజులమీదనయినా, దాని సంగతి తేలిపోతుందనీ ఓదార్చి వైనం అడిగాడు. అది తెలుగు, మరాఠీ హిందీ కలిపి మాట్లాడిన ముక్కలు ఎవరికీ తిన్నగా అర్థం కాకపోడంవల్ల, అది యిచ్చిన గుర్తులు, మన డిటెక్టివ్‌లకి హత్యా నేరం కనిపెట్టడానికి లభించిన చిహ్నాలుగా పరిగణించి చివరికి సదరు గంగారాముడు డ్రెయినేజి డిపార్టుమెంటులో ఇరవై నాలుగో వార్డులో పనిచేస్తున్నట్టు కనిపెట్టాను. ఆ ఆఫీసులో గంగారాముడు పత్తా లేకుండా పరారీ అయినట్టే నమోజు అయిందికాని, వాడు చచ్చిపోయినట్టు రికార్డు అయి వుండనందున, వాడి ప్రావిడెంటు ఫండు విషయమై ఎవరూ విచారించలేదనీ, ఇది తప్పేననీ సంజాయిషీ చెప్పుకుని ఇహ త్వరగా అన్నీ తేల్చేస్తామని వాగ్దానం చేశారు. దీనికి మరో ఆరునెల్లు పట్టింది. ఈలోగా గంగారాముడి పెళ్ళాం, పిల్లల సమేతంగావొచ్చి, కమీషనరుగారి సమక్షంలో ఓమాటు వారి పి. ఏ. గారి సమక్షంలో మూడుమాట్లూ ఏడిచింది. పి. ఏ. గారు తాము చేయగలిగినదంతా ఇదివరకే చేశామనీ, ఇహ మిగిలినదంతా, డ్రెయినేజి డిపార్టుమెంటే చెయ్యాలి గనక సదరు ఆఫీసరు గారి దగ్గరికి కూడా వెళ్ళి ఏడవమని సలహాయిచ్చి నందువల్ల అక్కడికే వెళ్ళి తమ గొంతుకలు వినిపించింది. ఆ ఆఫీసరు గారికి యింట్లోనూ, వారి ఆడంగుల ఏడుపులు వినవలసివొచ్చేదిట. కనక ఆయన ఏమీ చలించక దాన్ని పంపించేశారు. ఇంకో ఆరునెల్లు గడిచిన తరవాత గంగారాముడి ప్రావిడెంటు ఫండు కాగితాలన్నీ తయారయి, వాడు తీసుకున్న అడ్వాన్సులూ, తీర్చవలసిన యితరబాకీలూ అన్నీ పోగా,వాడికి రావలసినది, నూట ముప్ఫై మూడురూపాయల నలభై రెండు నయాపైసలని తేలింది. ఇరవయ్యేళ్ళు పనిచేస్తే ఇంతేనా అని పెళ్ళాం గోలెట్టింది. కాని దానికి ఎవరు సమాధానం చెప్పగలరు !

ఇవ్వవలసిన మొత్తం తేలిందిగాని, దానికి 'యిమ్మని'ఆర్డరు పడడానికి వీల్లేకపోయింది. నీ పేరు ఏమిటమ్మా అంటే గంగూబాయి అని ఆమె సమాధానం చెబితే, ప్రావిడెంటు

ఫండు డిక్లరేషన్‌లో తన పెళ్ళాంపేరు "గంగి" అని వాడు రాయించుకున్నాడు. గెంగి, గంగూబాయి ఒకటేనా అని చాలా మీమాంస జరపవలసొచ్చింది. మాదేశంలో మొగుళ్ళు ముద్దుగా గంగి,గెంగి అని పిలుచుకునే ఆడాళ్ళే బొంబాయిలో గంగూబాయిలుగా నమోదు అవవొచ్చునని, నాలాటి వారు సాక్ష్యమిచ్చిన తరవాత గెంగి, గంగూబాయి అయివుండవచ్చునని డిపార్టుమెంటు అంగీకరించింది. కాని వాడి భార్య అయిన గెంగియే అన్ని డిపార్టుమెంటులూ తిరిగి ఏడుస్తున్న ఈ గంగూబాయి అని రుజువుఏమిటి?అది తన నలుగురి పిల్లల్నీ చూపించి ఇదే రుజువంటుంది. మొగుడినిబట్టి పిల్లల్ని రుజువుచెయ్యొచ్చుగాని, పిల్లల్నిబట్టి చచ్చిపోయిన మొగుడిని రుజువు చెయ్యడం ఎలా ? ఎవిడెన్సు ఆక్టు ఒప్పుకుంటుందా ? ఆడిటర్‌గారు తృప్తి పడతారా ? గంగారాముడు బతికి వుండగా గంగూబాయిని చూశానన్న వాళ్ళు సాక్ష్య మివ్వడానికి రాలేక పోలేదుగాని, గట్టిగా ప్రశ్నించగా వాళ్ళు గంగారాముడు కాస్త హుషారయినవాడే గనక, వాడితో మరి కొంతమంది స్త్రీలనీ చూశామనీ, అందుచేత ఎవరు భార్యో, ఎవరు మరోటీ, మరోటో, చెప్పలేమని ఒప్పేసుకోవడంవల్ల వారి సాక్ష్యం ఏమీ పనికిరాకపోయింది.

చివరికి కమీషనరుగారిసలహామీద ఓగ్యారంటీబాండుగాని,జామీనుగాని పుచ్చుకుని సొమ్ము దానికి విడుదల చెయ్యడానికి నిశ్చయమయింది. రెగ్యులేషన్ ప్రకారం రెండు వందల యాభయిరూపాయల ధరావతు కట్టమని దానికి చెప్పారు. దానికి రావలసిన నూటముప్ఫై మూడురూపాయల నలభైరెండు నయాపైసలు రాబట్టుకోడానికి అది రెండు వందల యాభయి రూపాయలు ముందు చెల్లించుకోవాలని, రూల్సు చూపించి దానితో వాదించినా, అది మొండిఘటం, వినిపించుకోదు. దాని సొమ్ము వెంటనే యిప్పించెయ్యమని గోలెడుతుంది పిల్లల్నందర్నీ తీసుకొచ్చి ఏడిపిస్తుంది. అది వొచ్చి ఏడిచినప్పుడల్లా కమీషనరుగారు రిమార్కులు అడుగుతారు. అది గ్యారంటీ కట్టగానే సొమ్ము ఇస్తామని డిపార్టుమెంటు సమాధానం పంపిస్తుంది. వీటితో ఫైలు చాలా లావుగానే తయారయింది. ఇప్పటికి నాలుగేళ్ళయింది. ఈలోపుగా గెంగి, ఉరఫ్ గంగూబాయికి మరో వివాహమయి, మరో పిల్లడు పుట్టి, వాడితోటీ, ద్వితీయ భర్తతోటీ కూడా వొచ్చి మొదటి మొగుడి ప్రావిడెంటు ఫండుకోసం అది గోలపెడుతున్నా ప్రయోజనం ఏమిటి? ఆ ఫైలుకి ముక్తిలేదు. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే, ఫైళ్ళు చాలాకాలం తిరుగుతాయని కోపగించుకుంటే ఏం లాభం ! కొన్ని ఫైళ్ళు అలా ముక్తిలేకుండా తిరగడానికి పుడతాయి కర్మబంధంనించి, మోక్షం పొందాలన్న జ్ఞానం కలగని జీవుడులాగ.


వచ్చే నెల

బాలగంగాధర తిలక్


రచించిన

సీతాపతి కథ

పాడిందే పాట....


శకుంతల
పయనమయే ప్రియతమ
నను మరచి పోకుమా!
ఏవండోయ్ శ్రీవారూ
ఒక చిన్న
పాట....

పాడిందే పాట...


ప్రసూతి కేంద్రము
తెలియా
కన, రాహా
నన్ను వదలి
నీవు పోలేవులే
నేను లేక
నీవు లేనే
లేవులే



వదలిన భయం

ఆచంట శారదాదేవి

"ఎప్పుడు చూసినా ఒంటరిగా ఏదో ఆలోచిస్తూ ఉంటారు. అల్లా ఉండకూడదు. ఏదైనా చదువుకోండి. లేకపోతే మెదడు పాడైపోతుంది. పోనీ మీవాళ్ళెవరైనా వచ్చి కబుర్లు చెపుతూ ఉండగూడదూ ? ఎవళ్లూ రారేం ?" అన్నది అప్పుడే గదిలోకి అడుగుపెట్టిన నర్స్ శ్యామల. ఎర్రగా, పొట్టిగా, బొద్దుగా ఉంటుంది. ఎప్పుడూ నవ్వుతూ చలాకీగా సంతోషంతో ఉప్పొంగుతూ ఉన్నట్లుంటుంది. పనికూడా చురుగ్గా ఎంతో నేర్పుతో చేస్తుంది. శ్యామల గదిలో వున్న కాస్సేపు రాజేశ్వరమ్మ సంతోషంగా వుంటుంది. శ్యామల మాటకు జవాబుగా చిరునవ్వుతో అన్నది.

"ఏం చేయమంటారూ ? ఎప్పుడూ నిద్రరాదుగా ? మావారు తెచ్చిన పత్రికలన్నీ మొన్ననే చదివేశాను" అని.


శ్యామల మామూలుగా సాయంత్రం వేళ అందరికీ జ్వరం అదీ చూసి వ్రాసి పెట్టాలి. అందుకే వచ్చింది. ఆపని పూర్తి చేసింది. తిరిగి వెళ్ళబోతూ రాజేశ్వరమ్మను ఒంటరిగావదలి వెళ్ళలేక సంకోచిస్తూ మళ్ళీ అన్నది. "పాపం ఒంటరిగా వున్నారు. మీ వారు వచ్చి నాలుగు రోజులైనట్లున్నది. మీ అమ్మాయికూడా రాలేదే ?"

రాజేశ్వరమ్మ విచారం దాచుకుని చిరునవ్వుతో అన్నది. "ఫరవాలేదు, మీరు వెళ్ళండి. నాకు అలవాటేగా ఒక్కదాన్నీ వుండడం. మీరింకా అందర్నీ చూచుకోవద్దూ ?"

"మరే ; ఇంకా తక్కిన గదులకు వెళ్ళాలి, మళ్లా వస్తా" అని అంటూ వెళ్ళిపోయింది శ్యామల.

రాజేశ్వరమ్మ శూన్యంగా, తిరుగుతున్న సీలింగ్ ఫాన్‌కేసి చూస్తూ పడుకుంది. ఆమె ఈ నర్సింగ్ హోమ్‌లో జేరి ఆరునెలలైంది. పెద్ద జబ్బేమీలేదు. రక్తహీనత. నరాల బలహీనం. ఇంట్లో వుంటే విశ్రాంతి తీసుకోదని, నర్సింగ్‌హోమ్‌లో వుంటే విధిగా విశ్రాంతి ఉంటుందని చేర్పించారు. కాని ఆమె కోలుకోవటం లేదు. ఎన్ని మందులు వాడినా రోజు రోజుకూ క్షీణించిపోతూనేవుంది. కారణం కనిపెట్టలేక డాక్టరు తెల్లపోతున్నాడు. మందులు మార్చి మార్చి వాడుతున్నాడు.

రాజేశ్వరమ్మ భర్త కోటేశ్వరరావు ఒక పెద్ద కంపెనీలో మేనేజరు, వేయి రూపాయల జీతం, యింట్లో వంటవాడు, నౌకర్లు, కారు, టెలిఫోను అన్ని హంగులు ఉన్నాయి. ముగ్గురు పిల్లలు. పెద్దకూతురు కామేశ్వరి దూరాన జబ్బల్‌పూర్‌లో వున్నది. ఆ పిల్ల భర్త కక్కడ ఉద్యోగం. దూరాన వుండడం చేత ఎప్పుడోగాని పుట్టింటికి రాదు. ఏడాది క్రిందట పురిటికి వచ్చి వెళ్ళిన పిల్ల మళ్ళా రానేలేదు. రాజేశ్వరమ్మకు సుస్తీ అని తెలిసినప్పటినుంచీ రావాలనే ప్రయత్నం, అల్లాగే పోతోంది. కొడుకు పై చదువులకని అమెరికా వెళ్ళి రెండేళ్ళయింది. ఈ నెల్లోనో, పైనెల్లోనో వస్తాడనుకుంటున్నారు. దూరాన వుండి దిగులుపడతాడని అసలతనికి రాజేశ్వరమ్మ సుస్తీ సంగతి రాయనేలేదు. చిన్నకూతురు సుజాత మాత్రం ఇంటిదగ్గరే ఉండి చదువుకుంటోంది. రాజేశ్వరమ్మ నర్సింగ్ హోమ్‌లో చేరినప్పటినుంచి యింటి భారమంతా ఆ పిల్లమీదే వుంది. ఏమీ తెలియకపోయినా ఎట్లాగో జరుపుకున్నది.



రాజేశ్వరమ్మ ఇంట్లో ఉన్నన్నాళ్ళు అన్నీ ఆవిడే చూచుకునేది. ఇంట్లో ఎందరు ఉన్నా పూలల్లో దాగిన దారంలా, వెనకాలవుండి తాను ఏపని చేస్తున్నదీ కూడా ఎవరికీ తెలియకుండా, అన్నీ చూచుకుంటూ వుంటే అందరికీ అన్నీ వేళకు అందుతూ వుండేవి. కోటేశ్వరరావుకు నీళ్ళగదిలోకి వెళ్ళినప్పుడు సబ్బూ, తువ్వాలూ తయారుగా ఉండడం, బల్లదగ్గరకు వెళ్ళినప్పుడు భోజనంకానీ, కాఫీ ఫలహారం గాని తనకోసం ఎదురుచూస్తూ ఉండడం అంటే తెలుసును గాని అవన్నీ ఎవరు అమర్చిపెడుతున్నారో తెలిసేదికాదు. అతనూ పట్టించుకునేవాడు కాదు. అతనికి ఎప్పుడూ ఆఫీసు, క్లబ్బూ. స్నేహితులు, విందులు ఇల్లా కార్యక్రమం సరిగ్గా ఉండేది. భార్యతోగాని, పిల్లలతోగాని కూర్చుని కబుర్లు చెప్పడానికి ఎక్కువ తీరిక ఉండేదికాదు.

ఓరోజు అతను కాఫీ తాగుతూవుండగా "ఇంకాస్త తేనా ?" అన్నది పక్కనే నిలబడిన భార్య రాజేశ్వరమ్మ. కొత్తగా తోచిన ఆ కంఠం విని ఉలిక్కిపడి తల పైకెత్తి చూశాడు కోటేశ్వరరావు.


"అదేమిటీ ? అంత నీరసంగా వున్నది మాట" అన్నాడు. రాజేశ్వరమ్మ కలవరపడింది.

"ఆ! ఏమిటో! నీరసంగానే ఉంటోంది. ఒంట్లో బాగుండడంలేదు" అన్నది నిర్లక్ష్యంగా మాట తుంచెయ్యాలని ప్రయత్నం చేస్తూ. కోటేశ్వరరావు మరింత ఉలిక్కిపడ్డాడు. అప్పుడే రాజేశ్వరమ్మను నఖశిఖ పర్యంతమూ పరికించి చూశాడు. మనిషి పాలిపోయి వున్నది. శరీరం ఎముకలుతప్ప ఏమీ లేనట్లు ఎండిపోయి వున్నది. కళ్ళల్లో కాంతి లేదు. కోటేశ్వరరావుకు అంతా అయోమయంగా తోచింది. కంగారుపడుతూ అన్నాడు.

"నాతో ఎందుకు చెప్పలేదూ ఒంట్లో బాగుండలేదని ? ఉండు డాక్టరుగార్ని రమ్మంటాను సాయంత్రం."

"ఏమని చెప్పనూ ? ప్రత్యేకం జబ్బేమీ లేదుగా ?" అన్నది రాజేశ్వరమ్మ నెమ్మదిగా. కోటేశ్వరరావు వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రంనుంచి డాక్టర్ శోభనాచలం వచ్చి వైద్యం ప్రారంభించాడు. ఓ పదిరోజులు వస్తూ పోతూ వుండగా ఆయనకు అర్థమైంది రాజేశ్వరమ్మ ఇంటి పరిస్థితి. ఇంట్లోవుండి ఎన్నిమందులు తిన్నా ఏమీ లాభంలేదు. రాజేశ్వరమ్మకు మనస్సుకూ శరీరానికికూడా విశ్రాంతి వుండదు. అంచేత నర్సింగ్ హోమ్‌లో చేరితే తప్ప ప్రయోజనంలేదు. అక్కడ త్వరగా కోలుకోవచ్చు అనుకున్నాడు. ఆ మాటే చెప్పాడు కోటేశ్వరరావుతో. అతను వెంటనే ఒప్పుకున్నాడు. రాజేశ్వరమ్మకు ఇల్లు వదలి నర్సింగ్ హోమ్‌కు వెళ్ళాలని లేదు. కాని ఆమెకూ తెలుసు. ఇంటిదగ్గరే ఉన్నన్నాళ్లు తనకు విశ్రాంతి వుండదని. ఇంటికి ఎవరైనా అనుకోకుండా అతిథులు వచ్చినప్పుడే వంటవాడికి తప్పనిసరిగా తలనొప్పి వస్తుంది. ఇంట్లో ఎవరికైనా సుస్తీగా ఉన్నప్పుడే పనిమనిషికి అవసరంగా ఊరికి వెళ్ళవలసి వస్తుంది. అంచేత తనకు చాకిరీ తప్పదు. ఎంత ఓపిక లేకపోయినా చేయక తప్పదు. అందుకని ఆమె మాట్లాడకుండా ఊరుకున్నది. కోటేశ్వరరావు ఆమెను నర్సింగ్ హోమ్‌లో చేర్పించాడు.



ఆ నర్సింగ్ హోమ్ ఊరిచివర ఉన్నది. విశాలమైన ఆవరణ, పెద్ద తోట, మధ్యన పెద్ద పెద్ద గదులతో బంగాళాలు. రాజేశ్వరమ్మ గది మేడమీద వున్నది. వరసగా గదులు, ముందర పెద్ద వరాండా, ఈ చివరా ఆచివరా మాత్రం వరండాముందుకు మలుపు తిరిగి అక్కడ మళ్ళాగది. రాజేశ్వరమ్మ ఆ చివరగదిలో వుంటున్నది. ఆమెకు తక్కిన గదుల్లో ఉన్నవాళ్ళతో ఏమీ సంబంధం లేదు. ఎప్పుడైనా వసారాలో జనం తిరుగుతూ ఉన్నప్పుడు అలికిడి అయ్యేది. అంతే. రాజేశ్వరమ్మ ఎప్పుడూ అటువేపు వెళ్ళేదికాదు. అటువేపు ఉన్న కిటికీ తెరిచేదికాదు. తన గదిలో తాను ఒంటరిగా వుండేది.

నర్సింగ్ హోమ్‌లో సాయంత్రం నాలుగునించి ఉదయం పదిగంటల వరకు నర్స్ శ్యామల వుంటుంది. పది నుంచి నాలుగు వరకూ మధ్యాహ్నమంతా కోమల వుంటుంది. వీళ్ళిద్దరే మేడమీద గదులన్నీ చూచుకుంటారు. కోమల ఆకారమూ, స్వభావమూ శ్యామలకు అన్నివిధాల విరుద్ధంగా వుంటాయి. కోమల నాజూకుగా, నల్లగా, నీరసంగా వుంటుంది. పలకరిస్తేనేగాని మాట్లాడదు. అదైనా అడిగిన దానికి సమాధానం చెప్పటంవరకే. తన పని మాత్రం శ్రద్ధగా, విధిగాచేసుకుపోతూంది. రాజేశ్వరమ్మకుకోమలతో ఎక్కువ పరిచయం కలగలేదు. కోమల వున్నంతసేపు రాజేశ్వరమ్మ నిద్రపోతుంటుంది. కనీసం మాట్లాడాల్సిన అవసరం లేకుండా కళ్ళు మూసుకు పడుకుంటుంది. 'ఇది నా బాధ' అని చెప్పటంగాని, 'ఇది నాకు కావాలి' అని అడగటంకాని రాజేశ్వరమ్మకు ఎప్పుడూ అలవాటు లేదు. నర్సులు వేళకిచ్చిన మందులు పుచ్చుకుని ఇంటినించి ఆహారం వచ్చినప్పుడు తినేది. అంతే. ఇక సంభాషణకు ఎక్కువ అవకాశమూ

వుండదు.

సాయంత్రం వచ్చిన శ్యామల మాత్రం తీరిక వున్నప్పుడల్లా వచ్చి కూర్చుని రాజేశ్వరమ్మతో కబుర్లు చెపుతూ వుంటుంది. ఆవిడ కుటుంబ వ్యవహారాలు అడిగి కనుక్కుంటూ వుంటుంది. లేదా తక్కిన గదుల్లోని పేషంట్ల కథలు చెబుతూ వుంటుంది. ఒంటరిగావున్న రాజేశ్వరమ్మను చూస్తే శ్యామలకు చాలాజాలి. తక్కిన గదుల్లో వాళ్ళందరికి రోజూ యింటిదగ్గర నుంచి ఎవరో ఒకరు వస్తూ పోతూవుంటారు. సాయంత్రం వేళ ఇంకా చాలామంది వస్తారు. రాజేశ్వరమ్మకు రెండు మూడు రోజుల కొకసారి తప్ప ఎవరూ రారు. ఇంటి దగ్గర భర్తా, చిన్నకూతురు తప్ప ఎవరూ లేరు. వాళ్ళకు తీరిక వుండదు. ఎప్పుడైనా వచ్చినా ముళ్ళమీద వున్నట్లు పది నిమిషాలు వుండి వెళ్ళిపోతారు. రాజేశ్వరమ్మ ఒక విధంగా ఒంటరితనానికి అలవాటు పడింది.

నర్సింగ్‌హోమ్‌లో చేరిన రోజు రాత్రి పదిగంటలకు శ్యామల వచ్చి కూర్చుంది రాజేశ్వరమ్మ గదిలో. ఒంటరిగా ఆ గదిలో ఆమె దిగులు పడుతూన్నట్లుంది. శ్యామలకు జాలేసింది.

"ఒక్కరే పడుకుంటారా? మీవాళ్ళెవరూ రారూ?" అన్నది శ్యామల.

రాజేశ్వరమ్మ దిగులుగా చూసింది.

"ఎవరొస్తారు? మా అమ్మాయి చిన్న పిల్ల. అది వచ్చి ఏం జేస్తుంది? అయినా అదికూడా లేకపోతే ఇంట్లో జరగదు" అన్నది. శ్యామల మాట్లాడలేదు. గదిలో వస్తువులన్నీ సర్దుతూ వూరుకున్నది. కాస్సేపటికి మళ్ళా అన్నది.

"మీరు ఒక్కరూ పడుకోగలరా? అప్పుడప్పుడు నేనూ వచ్చి చూసి పోతూంటాను లెండి"

రాజేశ్వరమ్మ మనస్సులో నీడలు కమ్ముకున్నాయి. పైకి మాత్రం ముభావంగా అన్నది.

"ఏం ఫరవాలేదు లెండి. నా కలవాటే ఒంటరిగా వుండడం" అని.

"ఏదైనా అవసరం అయితే కాల్‌బెల్ నొక్కండి వస్తాను" అని శ్యామల వెళ్ళిపోయింది. వెళుతూ, వెళుతూ గదిలో వరండాలో దీపాలన్నీ ఆర్పేసింది.

గది అంతా చీకటి నిండుకున్నది. తలుపూ ఒక కిటికీ మాత్రం తెరచే వున్నాయి. కాని కిటికీకి కట్టిన ముతక తెరగుడ్డ మూలాన గదిలోకి ఏమాత్రమూ బయటి వెలుగు రేకలు ప్రసరించడం లేదు. తలుపుకు కట్టిన తెర సగం పక్కకు తొలగివుంది. మంచం గుమ్మానికి ఎదురుగానే వుంది. ఆ సందులో నించి సన్నని వెలుగు రాజేశ్వరమ్మ ముఖం మీద పడుతోంది. వరండా కవతల బయటి ఆవరణలో ఎత్తుగా ఎదిగిన చెట్ల కొమ్మలు నీడల్లా కనపడుతున్నాయి. ఎంత ప్రయత్నించినా ఇంకేమీ కనపడదు. గాలి కదలినప్పుడల్లా తెరగుడ్డలు రెపరెపమని కొట్టుకుంటున్నాయి. చెట్ల కొమ్మలు ఒరుసుకుని కీచుకీచు మంటున్నాయి. ఏమూలో నిద్రపోలేని పక్షులు విచారంతో మళ్ళా మళ్ళా కూస్తున్నాయి. ఎక్కడో ఎవరిచేతిలో నుంచో గాజుపళ్లెం జారిపడి రోదన ధ్వనితో ముక్కలైంది.

రాజేశ్వరమ్మకు భయం వేసింది. ప్రాణాలు బిగబట్టుకొని ఈ రకరకాల ధ్వనులకు అలికిడికీ అలవాటుపడి నిద్రపోవాలని ప్రయత్నించింది. నిద్ర రాలేదు. గుండెలు కొట్టుకున్నాయి. దుఃఖం పొర్లుకొచ్చింది.

తనకు చిన్నప్పటినుంచీ ఒంటరిగా వుండటమంటేనే భయం. ఎప్పుడూ ఒంటరిగా వుండలేదు. చీకట్లో వుండలేదు. ఏదో కారణంలేని భయం. కాని తమాషాగా తనని ఎప్పుడూ ఒంటరితనమే వెన్నాడుతోంది! ఎందుకనో! ఆమెకు గడచిన విషయాలు గుర్తుకు వచ్చాయి.

చిన్నప్పుడు పన్నెండేళ్ళు వచ్చేవరకూ తల్లిదగ్గరే పడుకునేది. తల్లి విసుక్కునేది. దూరంగా పక్క మంచంమీద పడుకోమని. ఆవిడ కోప్పడుతుందేమోననే భయంతో ప్రతి రాత్రి ఒదిగి ఒదిగి మంచం పట్టె కరుచుకుని నిద్రపొయ్యేది. అమ్మను వదలి దూరంగా తను వేరే పడుకోవాలంటే చాలా భయంగా వుండేది. ఒకరోజు రాత్రి అమ్మ గట్టిగా కోప్పడింది.

"అవతల మంచం వేసి వుంచేది ఎందుకోసం అనుకుంటావు. పన్నెండేళ్లొస్తున్నాయి. ఇంకా పక్కలో ఒదుగుతావెందుకూ? వేరే పడుకోలేవూ? అసలే వేసవికాలం ఉక్కపోసి చస్తుంటేనూ?" అంటూ గబగబా లాగి పక్క మంచంమీద పడుకోబెట్టింది. ఆరాత్రి తను నిద్రపోలేదు. చీమ చిటుక్కుమన్నా భయపడుతూ బెంగగా పడుకుంది. మర్నాడు తన మంచం అమ్మకు దగ్గరగా లాక్కుని, ఆవిడ మంచం పట్టెను గట్టిగా పట్టుకుని కొంచెం ధైర్యంతో నిద్రపోయింది.

పెళ్ళైంది. అత్తవారింటికి వెళ్ళింది. అక్కడ అత్తా మామా క్రింద యింట్లోనే వుండేవారు. తనూ భర్తా మేడమీద వుండేవారు. మొదట్లో గదిలో రెండు మంచాలు చూడగానే ఎంతో సంతోషించింది. ఇంక తను ఎప్పుడూ ఒంటరిగా వుండనక్కరలేదు. అదే ఆనందం.

కొన్ని బెంగాలీ జోకులు

మూడవతరగతి రైలుపెట్టెలో ప్రయాణిస్తున్న దేవదాసుతో పార్వతి :— "నీ కాళ్ళదగ్గిర నాకాస్త చోటివ్వు దేవదా!"

తాగిన దేవదాసు :— "నా కాళ్ళదగ్గిర నీకాస్త చోటివ్వ పారూ!"

పై బెర్తుమీదనుంచి దిగుతున్న స్వామీజీతో కింద సీటులో కూచున్న ఆసామీ :— "మీ పాదధూళి నా తలమీద పడుతోంది స్వామీ!"

—శరత్ బాపు

వారం రోజులయ్యాక ఓనాడు భర్త అన్నాడు.

"ఇవ్వాళ నేను ఆఫీసు పనిమీద ఢిల్లీ వెళ్ళాలి. తిరిగి రావటానికి పదిరోజులు పడుతుంది" అని.

అతను వెళ్ళిపొయ్యాడు. ఆరాత్రి మళ్ళా తనకు నిద్ర పట్టలేదు. మేడగది చుట్టూ ఖాళీ డాబా. హోరుమని గాలి వీచేది. తను భయంతో తెల్లవార్లు మేలుకొనేది. తెల్లవారు ఝామున ఎప్పుడో తనకు తెలియకుండానే కళ్ళు మూతలు పడేవి. అల్లాగే అలవాటయింది. నెలకు ఇరవైరోజులు భర్త ఆఫీసు పనుల మీద ఊళ్ళు తిరుగుతూనే వుండేవాడు. భయంతో, నిద్రతో పెనగులాడుతూ తాను రోజులు గడుపుతుండేది.

కొన్నాళ్ళకి తనకు కొడుకు పుట్టాడు. అప్పటినుంచి భర్తగది వేరు, తనగది వేరు అయినవి. పిల్లవాడి ఏడుపు గోలతో నిద్ర వుండదని అతను వేరే గదిలో పడుకునేవాడు. పసివాడిని గుండెల కదుముకుని తాను నిద్రపొయ్యేది. క్రమంగా ముగ్గురు పిల్లలు పుట్టారు. ముగ్గురిని చుట్టూ చేర్చుకుని తాను తృప్తిగా సుఖంగా వుండేది. అప్పటికి అత్తమామ లిద్దరూ పోయారు. తాను ఇంటికి అధికారిణి అయింది.

ఒకరోజు భర్త అన్నాడు. "పిల్లలు పెద్ద వాళ్ళవుతున్నారుగా? వాళ్ళకి వేరే గది ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎప్పుడూ నిన్నే కరుచుకు కూర్చుంటే వాళ్ళకి ధైర్యం ఎట్లా వస్తుందీ" అని.

తాను దిగులు పడింది. కాని భర్త మాటకు ఎదురు చెప్పలేదు. మళ్ళా ఒంటరితనం ఎదురైంది. మొదట్లో నిద్రపట్టక రెండుమూడు సార్లు లేచి పిల్లల గదిలోకి వెళ్ళి చూసి వస్తుండేది. ఒక్కొక్కసారి యింటి పనులతో అలసిపోయి నిద్రపోయేది.

క్రమంగా పిల్లలు పెద్దవాళ్ళయ్యారు. వాళ్ళకు వ్యాపకాలు ఎక్కువైనాయి. పెద్ద పిల్ల, పిల్లవాడూ ఇంటిపట్టున కూడా వుండకుండా దూరమైనారు. తాను ఒంటరిగా బ్రతకడం నేర్చుకున్నది. ఒంటరితనమంటే భయం మాత్రం పోలేదు. ఏదో భయం! ఏదో దిగులు! ఇవి మాత్రం వదలటం లేదు.

* *

గడియారం ఏడుగంటలు కొట్టింది. కోటేశ్వరరావు వచ్చాడు.

ఏవో ఆలోచనలతో మునిగి తేలుతున్న రాజేశ్వరమ్మ మెల్లగా తేరుకుని చిరునవ్వుతో ఆహ్వానించింది. కోటేశ్వరరావు పక్కన కుర్చీలో కూర్చున్నాడు.

"ఎట్లావుంది ఒంట్లో?"

రాజేశ్వరమ్మ నవ్వింది.

"ఏముందీ! మామూలే! బాగానే వున్నాను" అన్నది.

"రెండు రోజులుగా రావటానికి వీలుపడలేదు. చీఫ్ సెక్రటరీ వచ్చాడు. పని సరిపోతోంది. వద్దామనుకుంటూనే గడచిపోయింది. ఇప్పుడుకూడా విందుకు వెళ్ళాలి. అతను రేపు వెళ్ళిపోతాడు. అందుకని ఇవ్వాళ విందు ఏర్పాటు చేశాం" అన్నాడు విసుగ్గా రెండురోజులు రానందుకు సంజాయిషీ చెప్పుకుంటూ, తిరిగి వెళ్ళిపోవడానికి తొందరపడుతూ.

"ఫరవాలేదు లెండి. మీరు వచ్చి ఏం జేస్తారూ! ఈ జబ్బు ఇవ్వాళ రేపట్లో తేలేదేమీ కాదుగదా! మీ పనులు ఎట్లా పాడు జేసుకుంటారూ? మీవిందు ఎన్నింటికీ? వేళ అవుతున్నట్టున్నదే?" అన్నది రాజేశ్వరమ్మ.

కోటేశ్వరరావు మనస్సు స్తిమితపడింది. గడియారం చూసి అన్నాడు.

"ఎనిమిదింటికే! అయినా నేను కాస్త ముందుగా వెళ్ళాలి. ఏర్పాట్లన్నీ చూసుకోవాలిగా?"

"అవును. మీరు వెళ్ళండి. చాలా దూరం కూడాను" అన్నది రాజేశ్వరమ్మ.

"మరే! అదికూడా ఇబ్బందిగా వుంది. కారు సరిగాలేదు. షాపుకు పంపించాను. ఇంకా రాలేదు. అందుకనే అమ్మాయి సుజాతకూడా రాలేకపోయింది. పాపం దానికి ఇంట్లో సరిపోతోంది. అన్నట్లు శంకరం నీకు పళ్ళూ, పాలూ తెచ్చాడా?" అన్నాడు.

"తెస్తాడులెండి. ఇంకా గంటకాలేదుగా! సుజాతను బాధ పడవద్దని చెప్పండి. ఎవరొచ్చి ఏం జెయ్యాలి! శంకరం ఎట్లానూ వస్తూనే వుంటాడుగా? కబుర్లు తెలుస్తూనే వుంటాయి." అన్నది రాజేశ్వరమ్మ.

కోటేశ్వరరావు బయలు దేరాడు.

"మరి నేను వెళ్ళనా? ఏమన్నా కావలిస్తే నర్సును ఫోను చెయ్యమను" అన్నాడు.

రాజేశ్వరమ్మ నవ్వింది. ఏం కావాలీ తనకు? ఏమని ఫోన్ చెయ్యాలీ అనుకుంది. అతను వెళ్ళిపోయాడు.

రాత్రి పదిగంటలకు శ్యామల వచ్చింది. రాజేశ్వరమ్మ ఇంకా నిద్రపోలేదు. శ్యామల అన్నది: "అవతలి గదిలోకి ఎవరో పురిటికి వచ్చారు. ఈ రాత్రికే ప్రసవం అవుతుందనుకుంటున్నాము. నేను అక్కడే వుండాలి. ఇంక ఈ రాత్రికి మళ్ళా మీ దగ్గరకు రాలేనేమో! మీకు ఏమైనా కావాలా?" అని.

రాజేశ్వరమ్మ నవ్వింది.

● అత్తగారు :—"ఆ వంకాయల్లో అక్కడక్కడ పురుగులుంటాయి. కాస్త చూసి తరుగు"

కొత్తకోడలు :—"వేయిస్తే అవే చస్తాయిగా, ఫరవాలేదు"

కీరవాణి

పంజరం తలుపు తెరచివుండటం చూసి పిల్లి చిలకని పట్టుకుందామని మెల్లిగా వస్తోంది. చిలక "ఏయ్ ఎవరునువ్వు?" అని గద్దించింది.

పిల్లి హడిలిపోయి "సారీ. తమరు చిలకేమో ననుకున్నానండి. పొరపాటైంది" అని పారిపోయింది.

"నాకేం కావాలీ ? ఏమీ అక్కరలేదు" అన్నది.

శ్యామల వెక్కిరించింది.

"అబ్బ. నోరు తెరచి నాకిది కావాలని ఎప్పుడూ ఒక్కసారైనా అడగరు గదా ! ఏం మనుష్యులో" అన్నది.

"అన్నీ అడక్కుండానే వస్తున్నాయి గదా !" అన్నది రాజేశ్వరమ్మ. ఇద్దరూ నవ్వారు. శ్యామల వెళ్ళిపోయింది.

ఆవేళ పూర్ణిమ. బయట మంచి వెన్నెల కాస్తోంది. తెరలు తప్పించుకొని పండు వెన్నెల గదిఅంతా నిండుతోంది. ఆవేళ రాజేశ్వరమ్మ మనస్సు హాయిగా తేలికగా వున్నది. ఆ వెన్నెల ఆమె మనస్సులో కూడా నిండినట్లుంది. ఆ నిముషంలో ఆమెకు ఏ దిగులూ, చింతా కలుగలేదు. భయమూ వెయ్యలేదు. అన్నీ వాటంతటవే వదలిపోయి నట్లనిపించింది. తానెంత పిచ్చిది ! చిన్నప్పటినుంచి ఊరికినే భయం భయం అనుకుంటోంది. దేనిని గురించి భయం ! ఎందుకూ భయం? మనస్సు కల్పించుకునే భ్రమలే భయాలు. అంతకన్నా ఏమీ లేదు.

తెరచిన తలుపులోనుంచి పున్నమ చంద్రుడు పచ్చగా దగ్గరగా కనుపిస్తున్నాడు. రాజేశ్వరమ్మ ఆనందంతో ఆ చందమామను చూస్తూ పడుకుంది. ఇప్పుడు ఒంటరితనమూ లేదు. భయమూ లేదు. దిగులూ లేదు ఏవీ లేవు. నిర్మలంగా ఆ చందమామను అలా చూస్తూ చూస్తూ వుండగా ఆమెకు నిద్రవచ్చింది హాయిగా. ఆమెకు తెలియకుండానే కన్నులు మూతలు పడ్డాయి. నిద్రపోయింది.

తెల్లవారి ఎనిమిదిగంటలకు శ్యామల వచ్చింది. రాజేశ్వరమ్మ ఇంకా నిద్రలేవలేదు. ఆమె ముఖంలో ప్రశాంతి వెల్లివిరుస్తోంది. పెదవులమీద చిరునవ్వు చెరగలేదు. గది సర్దుతూ శ్యామల రెండు మూడుసార్లు పిలిచింది రాజేశ్వరమ్మను ఇంకా నిద్ర లేవలేదేమని. ఆమె పలుకలేదు. దగ్గరకు వెళ్ళి కదిపి చూసింది. కంగారు పడుతూ గబగబా వెళ్ళిపోయింది.

కాస్సేపటికి కోటేశ్వరరావు, సుజాత, డాక్టర్ శోభనాచలం, నర్సులూ, అందరూ చేరారు. గదిలో ఓదార్పులు, వ్యాఖ్యానాలు ఎవరికితోచినవి వారు చేశారు.

"గుండెజబ్బు. అంతకన్న అనుకోటానికేమీలేదు" అన్నాడు డాక్టర్.

"పాపం ఎప్పుడూ నవ్వుతూ వుండేది. ఒక్కసారైనా బాధఅని అనలేదు" అన్నది కోమల.

"రాత్రి ఒక్కసారైనా వచ్చి చూడటానికి పిలుపడలేదు. ఏం బాధ పడిందో ఏమో !" అన్నది విచారంగా శ్యామల.

"ఒట్టి పిచ్చిది. ఎప్పుడూ ఒంటరిగా వుండటానికి భయపడేది. చివరి ఘడియకు ఒంటరిగానే వున్నది." బాధతో కళ్ళు ఒత్తుకున్నాడు కోటేశ్వరరావు.

మార్క్సిజం

అమెరికాలో టెలివిజన్ కార్యక్రమాల మంచి చెడ్డలను సమీక్షిస్తూ, హాలీవుడ్ హాస్యనటుడు గ్రూచో మార్క్స్ ఇలా అన్నాడు :

"విజ్ఞానాభివృద్ధికి టెలివిజన్ చాలా దోహదం చేస్తుంది. మా యింట్లో పిల్లలు టెలివిజన్ పెట్టుకున్నప్పుడల్లా, నేను పక్క గదిలోకిపోయి ఏదో పుస్తకం తీసి చదువుకుంటాను."

ఈనాడు

అంతరిక్ష గోళాల్లో ఆవాసానికి
ప్రయత్నాలు విరివిగా సాగుతున్న ఈనాడు
భూగోళంపై జీవించే సహవాసి
తిండికీ బట్టకూ అలమటించే అభాగ్యం !

కొలిమి తిత్తులవలె మండిస్తూ ఊపిరితిత్తులు
చలికిబిగిసి ఏనాడో గడ్డకట్టిన ఆలోచనలతో
ఎక్కడ వేస్తే అక్కడే మట్టిముద్ద స్వభావంతో
కబంధుని చేతుల్లో కీలుబొమ్మ సామాన్యుడు.

రక్తంలో చురుకుదనం బుద్ధిలో మెరపుదనం
కంటికి కన్పించని గోడలుపగులగొట్టు సాహసం
తనలో విశ్వ విశాలత్వం పెంపొందిన మనస్తత్వం
అవసరం సామాన్యుని కొకే ఒక మానవతా సూత్రం

ముక్త కంఠంతో సర్వత్రా వినిపించు
వర్గరహిత సమాజ పరిణామ నినాదం;
సామాన్యుడు విడిచే భారసహిత నిశ్వాసం
తేలిక పరచగల అపూర్వ సాధనం !

గ్రీష్మంలో ఇంకిన నదివలె
సూర్యుడస్తమించిన దిశవలె
ఇంకా చావుతప్పిన బ్రతుకుగడుపు
ఇరవయ్యో శతాబ్దంలో సామాన్యుడు

గాలిలో అదృశ్యమైన ఆశను
మేఘంలో మెరపు జ్ఞాపకం చేస్తున్నది
సూర్యుడు తమ ముఖాన ఎప్పుడుదయించేది
తమకూ అంతకంటే ఎవరికీ తెలియదు.

రాత్రివేళ భయంకర నిద్రా సమాధివలె
సంగీతం విరమించిన సముద్రంవలె
ఆగిపోయింది కాలం నిశ్శబ్దంగా
మిగిలించి ప్రాణం విడచిన శరీరం !

ఒక నియంతవలె వీచే
గాలి అదుపులో ఒదిగి
తలలూపుతూ ఒకేసారి
చప్పట్లుకొట్టు చెట్లగుంపులు !

సామాన్యుని గుండెలో బిగిసిన
మంచు కొండవలె పేరుకున్న బాధలు
సామాన్యుని బ్రతుకులో ఎదురై
మరుభూములవలె మారిపోవు ఆశలు.

హృదయంలో క్రీనీడలు ప్రతిఫలింపజేసి
నిరంతరం ఆగకుండ నడుస్తున్న కాలం
మంచుకొండపై చలికి వణకుతున్న వెలుగులు
నేలపై దరిద్రంతో అణగిఉన్న మనుషులు

కవితా వస్తువును చర్చల్లో తేల్చి
కవిత్వం మినహాయించి సందేహ రహితంగా
తమలో సుప్తమైన అహంకారానికి
వర్ణాకృతి ఇవ్వబడుతున్న సాహిత్యం

—మాదిరాజు రంగారావు

మహర్షి



కొడవటిగంటి కుటుంబరావు

కనకం, బస్సుకోసం ముళ్ళమీద నుంచున్నాడు. పట్నంలో బస్సుల కోసం ఇంకో విధంగా నుంచోవటం సాధ్యంకాదు. తమిళ సోదర సోదరీ మణులు తపశ్శక్తిసంపన్నులు కావటంచేత గాబోలు ముళ్ళమీద నుంచున్నా బాధపడరు. తెలుగువాడి కా శక్తి లేదు. "నువ్వెక్కదలుచుకున్న బస్సు ఒక జీవితకాలం లేటు" అని ఆరుద్ర అన్న ముక్కను తన కనుకూలంగా మలుచుకున్నాడు కనకం. మంచికవిత్వం పరిస్థితికి అనుకూలంగా మలుగుతుంది.

కనకానికీ అవతల అర్జంటుపని వుందని కాదు. అతనికి చెయ్యదగిన పనులన్నీ ముఖ్యమైనవే. తన జీవితంలో ప్రతిక్షణమూ అవసరమైన పనులకిందనే వినియోగ పడాలని అతని ఉద్దేశం. రానిబస్సుకోసం కాచుకుని వుండటమూ, ఊకదంపుడు ఉపన్యాసాలు వినటమూ, క్రాపు చేయించుకోవటానికి వెళ్ళి తన వంతుకోసం గంటల తరబడి వేచి వుండటమూ అతనికి ఆయుక్షీణమైన పను లనిపిస్తాయి.

కడుపుతోన్నమ్మ కనక మానదుగనక బస్సు రానే వచ్చింది. మామూలు ప్రకారం బస్సు కిటకిట లాడుతున్నది. ఎవరో శిక్ష విధించినట్టుగా, నిలబడిన జనంలో ముప్పాతిక మంది వెనక భాగంలోనే గడ్డకట్టుకు పోయారు. అక్కడ ఆడవాళ్ళ సీట్లుంటాయి. ఒక్క బస్సుల్లోనే కాదు. ఎక్కడ చూసినా సెక్స్ యావ చాలా జాస్తి అయింది. ఇంక దేనికి లేకపోయినా సెక్స్‌కు స్వాతంత్ర్యం వచ్చిందని కనకం ఒకసారి అంటే "కాదు; ఈ యావకు కారణం సినిమాలు" అన్నారెవరో. స్త్రీ పురుషుల మధ్య వుండే స్వభావసిద్ధమైన పరస్పరాకర్షణకు సినిమాలే కాదు, కథలే కాదు-చాలా విషయాలు దోహదం చేస్తున్నాయి.

"తప్పేమిటి ?" అనుకున్నాడు కనకం. ఆడవాళ్ళ సీట్ల దగ్గిర కరుడు గట్టిపోయిన జనాన్ని చూసి చీదరించుకుంటూనే, "ఈ దేశంలోవాళ్ళు చాలా కాలం సెక్సనేది లేనట్టు నటించారు. వాళ్ళ తరంలో ముప్పైయేళ్ళ మగవాడికి మూడేళ్ళ పిల్లను పెళ్ళి చేసేవారని కనకం నాయనమ్మ అంటూండేది.

కుటుంబ నియంత్రణం అయివుంటుంది. వాళ్ళ నాయనమ్మ నలుగురు అప్పచెల్లెళ్ళలోనూ ముగ్గురికి పిల్లల్లేరు; వాళ్ళు ఎవరినో దత్తు తెచ్చుకున్నారు. కనకం తాతయ్యవాళ్ళ నలుగు రన్నదమ్ములు; ఇద్దరికి పిల్లల్లేరు. మిగిలిన ఇద్దరి పిల్లల్లోనుంచి దత్తు చేసుకున్నారు.

జనాభాని అదుపులో వుంచటానికైతేనేం, వైధవ్యం ప్రాప్తించిన అభాగినులచేత చాకిరీ చేయించుకోవటానికైతేనేం, ఒకప్పుడు దేశంలో సెక్స్‌ను చెత్తకన్న క్షుద్రంగా చూశారు. ఇప్పుడు సెక్స్ పగ తీర్చుకుంటున్నది. కనకం ముందుకు వెళ్ళటానికి కూడా దారిలేకుండా నిలబడిన జనం మొహాల్లో సెక్స్ ఆకలి ! శరీరాల్లో సెక్స్ తపన !

ఎట్లాగో వాళ్ళను తోసుకుని ముందుకు వెళ్ళి, సముద్రం అడుగునుంచి పైకివచ్చిన తిమింగిలంలాగా, ఆప్యాయంగా మంచిగాలి పీల్చి చుట్టూ కలయ జూశాడు. అప్పుడు కనిపించిం దామె అతనికి. ఆమె తనని చూసి నవ్వకపోతే ఆమె అనాకారి తనాన్ని కనకం అంత పని పెట్టుకుని చూసి వుండేవాడు కాదు.

"ఎవరో వెకిలిది లాగుంది" అనుకుంటూ కనకం మొహం చిట్లించుకున్నాడు. ఆ మనిషి సంసారపక్షమైన అందం కలదైనా అతను సంతోషించి వుండేవాడేమో. కాని ఏమీ అందంలేని మనిషి తెలియనివాణ్ణి చూసి నవ్వవలిసిన అవసరం ఏమీలేదు—ఎంత వెకిలిదైనప్పటికీ.

ఆమె తన అందం చూసి నవ్విందని కనకం అనుకునే అవకాశం అసలేలేదు. ఆ

బస్సులోనే తనకన్న చిన్నవాళ్లూ, అందంగా డ్రెస్ చేసుకున్నవాళ్ళూ, అందగాళ్ళూ వున్నారు.

"కొంపతీసి నా మొహంలో కూడా సెక్స్ ఆకలి కనిపిస్తున్నదా ?" అనుకున్నాడు కనకం. అతని మొహం మరింత మాడింది.

మొదటిసారి కనకం మొహం చిట్లించినప్పుడే ఆమె తన నవ్వును ఉపసంహరించేసి మొహం తిప్పేసుకుని మళ్ళీ అతనికేసి చూడలేదు. "కోపం వచ్చినట్టుంది పాపం!" అనుకున్నాడు కనకం. మనుషులకు మాట్లాడే శక్తి లేకపోయినప్పటికీ ఒకరినొకరు మానసికంగా హింసించుకోగలరన్న మాట. ఈ పని పశువులు చెయ్యలేవు. దేర్‌ఫోర్, ఒకరినొకరు మానసికంగా హింసించుకునే శక్తి కూడా పరిణామం ద్వారానే మనుషులకు సంక్రమించింది !

"ఇది ఎప్పుడన్నా కథలో పెట్టాలి" అనుకున్నాడు కనకం.

కొందరు కథకులు "ఏరిన ముత్యాలు" పాశ్చాత్య సాహిత్యం నుంచి సంగ్రహించి తమ రచనల్లో తాపటం చేస్తారు. కనకం తన ముత్యాలను తానే పోదివి వాటిని తన కథల్లో పెట్టటం మరిచిపోతూంటాడు.

అన్నట్టు ఆ అమ్మాయి—! ఒక మనిషిని అవమానించినాక వెంటనే మరిచిపోవటం కనకంలాంటి నడిమధ్య తరగతి వాడికి సాధ్యంకాదు; ఆ శక్తి లక్షలకు విలవైనది.

అతను మళ్ళీ ఆమెకేసి చూశాడు. ఆమె ఆడవాళ్ళ సీటులో కూచోలేదు. ఆమె పక్కన ఎవరో కూచున్నాడు. ఇద్దరి వాలకమూ చూస్తే పరిస్థితులే వారిని ఒక సీటు మీదికి తెచ్చినట్టున్నాయి. ఆమె కిటికీదగ్గిర కూచున్నది. ఆయన నలభై దాటిన వాడల్లే వుంది. సాధ్యమైనంతవరకు ఆమె తగలకుండా, తాను ఆడదాని పక్కన కూచున్నట్టు తనకే తెలియదన్నట్టు మొహం పెట్టటానికి యత్నిస్తూ కూచున్నాడు. ఆమె ఇప్పుడు కిటికీలోనుంచి బయటికి శ్రద్ధగా చూస్తూ తనను చూసి నవ్వినది మరొకతె అన్నట్టు అభినయిస్తున్నదని కనకానికి అనిపించింది.

"పట్నంలో మగవాళ్ళంత కాకపోయినా ఆడవాళ్ళ మొహాలలోకూడా సెక్స్ ఆకలి కనిపిస్తూనే వుంటుంది. ఇది అదేరకం కావచ్చు" అనుకున్నాడు కనకం. ఈ రకం కూరల మార్కెట్టు దగ్గిరా, బస్సుల్లోనూ, సినిమా హాళ్ళలోనూ తగులుతారు. ఈ ఆకలి ఉత్తరాది వాళ్ళలోకన్న దక్షిణాది వాళ్ళలో చాలా జాస్తి. కారణం ఏమిటో ? మేలుకుని వున్న ప్రతిక్షణమూ ఆడది తాను ఆడదాన్నని మరిచిపోలేక పోవటమూ, మగవాడు ఆడదాన్ని చూసినప్పుడల్లా అది ఆడదన్న ఆలోచన తప్ప మనిషన్న ఆలోచన లేకపోవటమూ ఎంత ఘోరం !

ఒక్కొక్క స్టాపే వచ్చినప్పుడల్లా క్యూ ముందరికి సాగటంవల్ల కనకం ముందుకు వెళ్ళి ఆ అమ్మాయిని అప్పుడే మరిచిపోయినాడు. అతని ఆలోచనలు తాను ఆలోచిస్తున్న కొత్తకథ వేపు వెళ్ళాయి.

కథ రాయటం ఒక కళ అనుకుంటే కనకంలాటి కళాకారులు వింత మనుషుల జాబితాలోకి వస్తారు. అతనికి ఆలోచించదలిస్తే సొంత సమస్యలు ఎన్నయినా వున్నాయి. కాని మనసు నిర్లిప్తంగా వున్నప్పుడు వాటిని

గురించి పొరపాటునకూడా ఆలోచించేవాడు కాడు. తాను చదివిన వాటిని గురించో.రాయా లనుకున్న వాటిని గురించో ఆలోచించేవాడు. తీరా తన జీవిత సమస్య ఎదురైనదాకా దాన్ని గురించి ఆలోచించే ఓపిక లేని కారణంచేత అతను తన జీవితం గురించి చేసే నిర్ణయాలన్నీ అనాలోచితంగా వుండేవి. అతని ఆప్తులూ, మిత్రులూ అతన్ని ఒక విధమైన పిచ్చివాడికింద కట్టేసి. "వీడు కథలు యింతబాగా ఎట్లా రాస్తాడు ?" అని ఆశ్చర్య పడేవాళ్ళు.

ఆ మాటకు వస్తే ప్రతివాడిలోనూ ఏదో రకం వెర్రి వుంటుంది. డబ్బు కోసమూ, కీర్తి కోసమూ యావచ్ఛక్తులు వినియోగించే వాళ్ల వెర్రివాళ్ళు కారా ? జీవితాన్ని అర్ధం చేసుకోవటమూ, అనుభవాన్ని జీర్ణించుకోవటమూ నిజమైన జీవిత పరమార్ధమని కనకానికి ఒక నమ్మకం వున్నది. అందుచేత జీవిత సమస్యలతో ప్రత్యక్షంగా, ఒంటరిగా పోరాడటంకన్న, పరోక్షంగా పోరాడటమూ తద్వారా పదిమందికీ జీవితం మరింత బాగా అర్ధమయేటందుకు తోడ్పడటమూ మంచి పనిగా అతనికి తోచేది. "నాదగ్గిర ధర్మం చెయ్యటానికి ఒక దమ్మిడీ వుంటే దాన్ని నేను కాన్సరు చికిత్సకు దానం చెయ్యాలా? లేక కాన్సరు పరిశోధనకు ధర్మం చెయ్యాలా ?" అన్న ధోరణిలో ప్రొఫెసర్ హాల్డేన్ ఒక ప్రశ్న ప్రతిపాదించాడు. వైద్యులకు కాన్సర్ వ్యాధి అంతుబట్టేదాకా పరిశోధనల కిచ్చే డబ్బే ఎక్కువ సద్వినియోగం అవుతుందని వేరే చెప్పనక్కర్లేదు.

అదే సూత్రాన్ని కనకం జీవితపు సమస్యలు కొన్నిటికి వర్తింపజేసి చూసుకున్నాడు.ఉద్యోగ సమస్యను పరిష్కరించుకున్న వెయ్యిమందికన్న ఆ సమస్యయొక్క స్వభావాన్ని అర్ధం చేసుకున్నవాడు ఒక్కడు లోకానికి ఎక్కువ ఉపకారం చేస్తాడు. వివాహ సమస్యలాటిది ఎన్ని లక్షలమంది పెళ్ళిళ్ళు చేసుకున్నా స్పష్టంకాదు. ఈ విధంగా ఆలోచించి, ఆ ఆలోచన ప్రకారం జీవించటం ప్రారంభించి కనకం పిచ్చివాడనే బిరుదు సంపాదించుకున్నాడు.

2

ఎవరో తనను వెనకనుంచి తోస్తున్నట్టు అయేసరికి కనకం వాస్తవ ప్రపంచంలో నుంచి బయటపడ్డాడు. ఆ అందం లేని అమ్మాయి. తనను రాచుకుంటూ కిందికి దిగిపోయింది. అప్పుడుగాని కనకం తానూ అక్కడే దిగాలని గమనించలేదు. అందరూ దిగిపోయారనుకుని కండక్టరు బుర్రున ఈల వేసి బస్సు కదిలినాక "హోల్డాన్ ! హోల్డాన్ !" అని కేకపెడుతూ కనకం బస్సు దిగాడు.

అది గౌడీయమఠం స్టాపు. ఈ స్టాపులో తానెందుకు దిగాడో జ్ఞాపకం వొస్తుంది. జేబులో కాగితం చూస్తే వెంటనే జ్ఞాపకం వొస్తుంది. దానికి తొందరేమీ లేదు. కనకం కళ్ళు ఆ అమ్మాయికోసం వెతికాయి. మరేంలేదు—ఏరకం ఇంట్లోకి పోతుందో తెలుసుకోవటానికి ! అందువల్ల ప్రయోజనం ? ఎప్పుడు ఎందువల్ల ఏం ప్రయోజన ముండేదీ ఎవరు చెప్పగలరు ? అది సాధ్యమయ్యేపని కాదని కనకం ముప్ఫయ్యేళ్ళ



అనుభవంలో ఖచ్చితంగా తెలుసుకున్నాడు. ఈ అమ్మాయినే అందగత్తెను చేస్తే ఒక కథకు హీరోయిన్‌గా పనికివస్తుంది. ఆ కథను తాను ఎన్నటికీ రాయకపోవచ్చు— అది వేరేసంగతి.

ఆ అమ్మాయి ఎటో వెళ్ళిపోయుండాలి. పోతేపోయింది, పీడ ! కనకం జేబులోంచి ఒక కాగితం తీశాడు. దానిమీద అర్. సూర్యనారాయణ అనే పేరు కనిపించింది. అవును. అతనిపేరు సూర్యనారాయణే— సత్యనారాయణకాదు. సన్నగా, పచ్చగా, కొంచెం పొట్టిగా—నే—ఉంటాడు. గాన సభ దగ్గిర కలిశాడు. బుచ్చిరెడ్డితో కనకం మాట్లాడుతుంటే ఆగి, కాస్సేపుచూసి, వాళ్ళిద్దరూ మాటలుమాని తనకేసి చూశాక, కనకాన్ని పలకరించాడు. ఊరుపేరూ అడిగాడు. "మీరేకదా కథలు రాసేది ?" అని కూడా అడిగిన మీదట కనకంతో అత్యాశ్చర్యకరంగా చుట్టరికం కలిపాడు. కనకం చిన్నక్క అత్తవారి తాలూకు మనుష్యులు ఆ సూర్యనారాయణకు దగ్గిర బంధువులట. ఆ చుట్టరికం ఏమిటో అతను చెప్పాడుగాని కనకం వినిపించుకోలేదు. "బిచ్చగాళ్ల చెప్పుకునే సోది ఎంత వినబుద్దేస్తుందో, కొందరు చదువుకున్నవాళ్లు చెప్పే సోదికూడా అంతే వినబుద్దేస్తుంది" అనుకున్నాడు కనకం సూర్యనారాయణ మాటలు వింటూ.

అప్పుడు కలుసుకున్న ఫలితంగా సూర్యనారాయణ కనకాన్ని తన ఆప్తవర్గంలో చేర్చటమూ, ఆదివారంనాడు తమఇంటికి రమ్మని ఆహ్వానించటమూ జరిగింది. కనకం జేబులో చెయ్యి పెట్టేసరికి సూర్యనారాయణ ఇచ్చిన అడ్రసు కనిపించింది.

అప్పటికీ ఒక నిర్ధారణకు రాకుండా రాఘవయ్య రోడ్డు బస్‌స్టాప్ దగ్గిరికి వచ్చేసరికి 13 నంబరు బస్సు వచ్చి ఆగింది. కనకం అందులో ఎక్కేసి గాడీయమఠానికి టిక్కెట్టు తీసుకున్నాడు.

కనకం తన చేతిలోఉన్న కాగితాన్ని చూసుకుంటూండగా, "మీరింకా పైకి పోతున్నారనుకున్నాను" అన్న మాటలు వినిపించాయి. కనకం ఉలిక్కిపడి వెనక్కితిరిగి చూశాడు. ఆ పిల్లే ! కనకం వెనక్కితిరిగి చూస్తే కనిపించి ఉండేదే. ఆమె దిగిన చోటే నిలబడింది కాబోలు. తాను కదులుతున్న బస్సునుంచి కొంత ముందరగా దిగాడు.

"ఇది నన్ను పట్టుకుందేమిటి ?" అనుకున్నాడు. కాని మొహం చిట్లించకుండా జాగర్తపడ్డాడు.

"మా ఇల్లిదగ్గిరే:రండి పోదాం" అన్నదా అమ్మాయి.

ఆమె సాహసానికి కనకం నిర్ఘాంతపోయాడు. తనని గురించి ఆమె అభిప్రాయం ఏమిటి ? ఏఆడకుక్క చూపుడువేలు ఆడించినా తాను పరిగెత్తుకుంటూ వచ్చేస్తాడనా ?

కనకం నాజూకైన వెటకారంతో "వద్దనుగాని నాకు మరోచోట ఎంగేజిమెంటున్నది." అంటూ చేతిలోఉన్న కాగితం ముక్క ఆడించాడు.

ఆమె చెయ్యిచాచి కాగితం తీసుకుని చూసి "ఇదే మా యిల్లు" అన్నది.

ఈసారి కనకం గట్టిదెబ్బ తిన్నాడు. మహా మహా వాళ్ళకూడా ఎక్కడన్నా

దాక్కోవాలనిపించే సమయాలు సంప్రాప్తమవుతాయి. కాని కనకానికి ఇంత పరాభవం ఎప్పుడూ ఎదురుకాలేదు. "వద్దనుగాని".... ఘోరం ! అందులోనూ వెటకారంగా ! ఎంత నీచం !

"నే నెవరో తెలుసునన్నమాట !" అన్నాడు కనకం హీనస్వరంతో.

"మీరెవరో తెలీకుండానే మా యింటికి ఆహ్వానించా నను కున్నారన్నమాట !" అన్నదా అమ్మాయి నిష్కల్మషంగా నవ్వుతూ.

శిఖండి చాటునుంచి అర్జునుడు భీష్మణ్ణి కాలసర్పంలాటి బాణం వేసి కొడుతూ, ఆపేక్షగా నవ్వితే భీష్ముడికెట్లా ఉండి ఉండునో కనకానికి అర్ధమయింది. అతనికి తాత్కాలికంగా మాటపడి పోయిన సంగతి గ్రహించిన దానల్లే ఆమె "నా పేరు సరస్వతి. సూర్యనారాయణ మా అన్నయ్య. ఆరోజు పాటకచ్చేరీ దగ్గిర మా అన్నయ్య మిమ్మల్ని చూశాడు. నన్ను మీకు చూపానన్నాడు. మీరు బహుశ నన్ను చూసిఉండరు. మిమ్మల్ని బస్సులో చూడగానే పోల్చుకున్నాను. మాయింటికే వస్తున్నారేమో ననుకున్నానుకూడా. కాని మీరు నన్నుచూసి గుర్తుపట్టక పోయేసరికి మీరు మమ్మల్ని అప్పుడే మరిచిపోయారనుకున్నా. వారం గడిచింది చూడండి. నే ననుకున్నట్టే మీరు నాతోబాటు బస్సు దిగే ప్రయత్నం చెయ్యలేదు. ఏదో ఆలోచనలో ఉండి ఉంటారు. ఏ కథో ఆలోచిస్తూ ఉండి వుంటారు" అన్నది.

"అవును" అన్నాడు కనకం. ఆమె తనని వెటకారం చేస్తున్నదని కూడా అతనికి స్ఫురించలేదు.

"మనం పోదామా" అని సరస్వతి అన్నమీదట కనకం బరువు కాళ్ళతో కదిలాడు. ఆమెకు ఏదోరకం క్షమాపణ చెప్పకోకపోతే అవమానభారం అతని పైనుంచి దిగేట్టులేదు. కాని క్షమాపణ ఎట్లా చెప్పాలో తెలీలేదు. తను అన్నమాట ఆమె తన అన్నతో చెప్పవచ్చు. చెప్పకుండా మానదగిన కారణం లేదు.

ప్రపంచంలో మంచిచెడ్డలు అనేక పాళ్ళలో వుండేవాళ్ళున్నారు. తాను కథకుడు కాకముందు ఏ మనిషి స్వభావం ఎటువంటిదో రూఢిగా తెలిసినదాకా మనిషిని అంచనా వేసేవాడు కాడు. ఇప్పటికీ అతనికి ఇతరుల చెడునుగురించి మరొకరితో చర్చించే అలవాటులేదు—కొందరికి ఇతరుల లోపాలను గురించి ఎంత చెప్పకున్నా తనివి తీరదు. కనకం లెక్క ప్రకారం అదొక జాడ్యం. కాని మనిషిని చూస్తూనే స్వాభ్య

ఎక్కాలావు

ఒకటోక్లాసు చదువుతున్న అబ్బాయి బళ్లోంచి ఇంటికి రాగానే అమ్మ అడిగింది : "ఇవ్వాళ బళ్ళో ఏం చెప్పారా ?"

"ఎక్కాలు"

"రెండొకట్లెంతో చెప్పు"

"ఇంకా అందాకా రాలేదమ్మా !"

మైనంత వీపులంగా ఆ మనిషిని అంచనా కట్టాలన్న తహతహ అతనిలో బాగా బలపడింది. తన అంచనాలు అనేకమార్లు గురికి బారెడు ఎడంగా పోవటం జరిగింది. అయినా అది తన రహస్యం మాత్రమే అయినంత కాలమూ అతని అంతరాత్మ ఘోషించలేదు. నిజానికి అతను బహిరంగంగా ఇంత "దూడ" ఎన్నడూ వెయ్యలేదు. బయట పడనంత కాలమూ అతని తప్పుడు అంచనాలు అతనికేమీ నష్టం చెయ్యలేదు—లాభించాయి కూడా. తాను తప్పుగా ఊహించుకున్న మనస్తత్వాన్ని పాత్రలకు అంటగట్టి, మంచి సజీవ పాత్రలను సృష్టిస్తాడన్న ఖ్యాతి కూడా కొంత సంపాదించుకున్నాడు. "నువు ఫలాని కథలో సృష్టించిన ఫలాని పాత్ర అచ్చు ఫలాని మనిషే" నంటే "ఆ మనిషి నాకు తెలియను కూడా తెలియదు" అనదగిన స్థితిలో వుంటూ వస్తున్నాడు కనకం. ఒకవేళ తెలిసిన మనిషి అయినా 'నాకు తట్టలేదు సుమా !' అని చిత్తశుద్ధితో అనగలిగేవాడు.

కాని ఇదేమిటి? ఈ సరస్వతిని గురించి అతను అనుకున్నదంతా అపోహే ! ఆమె తనను గుర్తించే నవ్వింది. తాను మొహం చిట్లించగానే అవమానపడి మొహం తిప్పేసుకున్నది. ఆ మూగ అవమానంతో పోనివ్వక తాను ఆమాట ఎందు కనవలసి వచ్చింది ? ప్రారబ్ధం అనుకుని తృప్తి పడదామన్నా కనకానికి ప్రారబ్ధంలోనూ, గ్రహచారంలోనూ నమ్మకంలేదు.

ఇద్దరూ కలిసి నడుస్తున్నారు. ఆమె అకస్మాత్తుగా తల పక్కకి తిప్పి అతనికేసి చూసి "ఏమిటాలోచిస్తున్నారు ?" అన్నది.

"నా అతితెలివికి కారణం ఏమిటా అని ఆలోచిస్తున్నాను. ఒక్కోసారి మనం మనకే తెలియనంత గొప్పవాళ్ళమై పోతూంటాం!" అన్నాడు కనకం.

ఆమె దీనికేమీ అనకపోవటం ఎట్లా గ్రహించాలో కనకానికి తెలియలేదు. ఆమెకు తన మాటలు అర్థం కాలేదా ? లేక అది ఆమెకు తగిన క్షమాపణగా తోచలేదా ? కాని ఆమాట అనెయ్యటం మంచిదయింది. కొంత బరువు దిగింది. ఆమె ఇంకా సూటి క్షమాపణ కోరే పక్షంలో తాను తప్పక యిస్తాడు.

"మా అన్నయ్యకు మీ కథలంటే చాలా యిష్టం. మీరు రాసిన కథలన్నీ చదివాడని నా నమ్మకం" అన్నది సరస్వతి.

"నాతో ఆమాటే అన్నారు" అన్నాడు కనకం.

"ఒక్కొక్క ఆర్టిస్టు అదృష్టం....అటువంటి వాళ్లు మనుషులను తృప్తి పరచటంతో ఊరుకోక వాళ్ళ మనసును జలగల్లాగా పట్టేస్తారు. లతా పాటకు నే నలాగే అవుతాను"

"అనుభవించే వాళ్ళలో కూడా చాలా వుంటుందేమో !" అన్నాడు కనకం.

"అనుభవించే శక్తి వుంటుంది. అంతకన్న ఇంకేముంటుంది ?" అన్నది సరస్వతి.

"అందులో ఆర్టిస్టు అదృష్టం ఏముంది?"

"డబ్బుతోనూ, అందంతోనూ కాకుండా ఇంకే విధంగానైనా ఇతరులను ఆకర్షించగలవాళ్ళు అదృష్టవంతులనే నా నమ్మకం. ఇదే మే ముందే యిల్లు"

3

కనకాన్ని చూసి సూర్యనారాయణ ఎంత సంతోషం కనబరిచాడంటే, కనకానికి ఒక అనుమానం తగిలింది. తనను యింటికి రమ్మని పిలిచిన సంగతి అతను పూర్తిగా మరిచిపోయినట్టున్నాడు. ఇవాళ మరవటం కాదు, కిందటి ఆదివారం రాత్రి తనను ఆహ్వానించిన మరుక్షణమే మరిచివుండాలి. కనకం తమ యింటికి వస్తున్నాడనుకున్నట్టు సరస్వతి అన్నమాట నిజంకాకపోవచ్చు. ఒకవేళ నిజమైనా అన్న అతని కిచ్చిన ఆహ్వానం గురించి ఆమెకు తెలిసి వుండకపోవచ్చు. రూఢిగా తెలిసివుంటే బస్సులో నుంచి ఒంటరిగా దిగిపోదు....

సూర్యనారాయణ కనకానికి తన భార్యనూ, ఇద్దరి పిల్లలనూ పరిచయం చేశాడు. సూర్యనారాయణ భార్య జయలక్ష్మిని అందగత్తెలలో జమకట్టవచ్చు. సరస్వతి ప్రక్కన మరికొంచెం అందంగా కనపడింది. అయితే ఆమెలో ఆకర్షణీయంగా కనిపించాలనే తాపత్రయం అందాన్ని మించి వున్నది. కనకం అక్కడ వున్న గంట కాలంలో జయలక్ష్మి ఏదో పనిమీద వెళ్ళినట్టు పడకగదిలోకి వెళ్ళి అయిదారుసార్లు మొహానికి పౌడరు వేసుకు వచ్చింది. పెదవులు తడిగా, నవనవలాడుతూ వుండగలందులకు ఆమె అస్తమానం కనీసం పైవాళ్ళున్నంతసేపూ—నాక్కుంటుందని కనకం గమనించాడు.

సరస్వతీ, కనకమూ కలిసి రావటం చూసి సూర్యనారాయణ వాళ్ళిద్దరికీ పరిచయం అయిందనుకున్నాడు. సరస్వతే అతన్ని తీసుకువస్తున్న దనుకున్నాడు. అదేమీ జరగలేదని తెలిశాక అతను ఆమెను పరిచయం చేస్తూ "మా చెల్లెలు, సరస్వతి, ఎమ్మే ప్యాసయింది. లెక్చరరుగా పనిచేస్తున్నది" అన్నాడు.

ఈమాట చెవిని పడగానే కనకం సరస్వతికేసి మరొకసారి చూశాడు. ఆమె మొహంలో ఈసారి అతనికి ఎమ్మే జాడలూ, లెక్చరరు కవళికలూ కనిపించాయి. ఇది కూడా అతనికి పరిపాటే. ఒకసారి ఏదో పత్రిక తిప్పుతుంటే ఒక నీగ్రోవాడి బొమ్మ కనిపించింది. ఆ బొమ్మ కింద ఆ నీగ్రో దక్షిణాఫ్రికాలోని ఒక ప్రసిద్ధ తెగకు నాయకుడని రాసి వుంది. మళ్ళా బొమ్మకేసి చూస్తే ఆ నీగ్రోవాడు మామూలు నీగ్రోవాడిలాగా లేడు, అతనిలో రాజలక్షణాలు కొట్టవచ్చినట్టు కనిపించాయి. వాస్తవం తెలపటానికి జ్ఞానేంద్రియాలు చాలవనీ, వార్తాపత్రికలు కూడా కావాలనీ రుజువు చెయ్యటానికి ఇంతకన్న ఏం కావాలి ?

కలగంటి

"రాత్రి నాకు పీడకల వచ్చింది"

"ఏమిటది ?"

"నేనూ, ఇద్దరు అందమైన అమ్మాయిలూ ఫస్టుక్లాసులో ఒంటరిగా ప్రయాణం చేస్తున్నట్టు వచ్చింది."

"ఏం, మంచికలేగా ?"

"నేనుకూడా అమ్మాయినేట"



సూర్యనారాయణ పిల్లలు—కొడుకూ, కూతురూ — తల్లిదగ్గిరకన్న సరస్వతి దగ్గిర హెచ్చు మాలిమిగా కనబడ్డారు. కాని జయలక్ష్మి వాళ్ళను ఒక కంట చూస్తూనే ఉన్నది. మధ్య మధ్య వాళ్ళను కళ్ళతో హెచ్చరిస్తున్నది. పిల్లలకు తల్లి బెదురు బాగానే ఉన్నట్టున్నది.

వచ్చిన అయిదు నిముషాలలోనే కనకం జయలక్ష్మి తనకు నచ్చేరకం కాదని తేల్చు . న్నాడు. అతిథిగావచ్చిన తన పట్ల ఆమె చూపించే శ్రద్ధాసక్తులన్నీ కృత్రిమంగా కని పించాయి. లోపలికి వెళ్ళేటప్పుడు తనకేసి నవ్వి ఇప్పుడే వస్తానన్నట్టు తల ఆడించి. అతని అనుజ్ఞతో వెళ్ళినట్టు నటిస్తుంది. ఇంత పొడరు పాముకుని తన విషయం చూడ టానికే వచ్చినదాని మొహం పెడుతుంది.

సూర్యనారాయణ పాట కచ్చేరినుంచి సరస్వతితోసహా ఇంటికి తిరిగివచ్చి. కథలు రాసే కనకాన్ని చూశాననీ. పై ఆదివారం టీకి పిలిచాననీ చెప్పినప్పుడు జయలక్ష్మి "ఎందుకు కోరి తెచ్చుకుంటారో ఇలాటి తద్దినాలన్నీ !" అన్న సంగతి కనకానికి తెలీదు. తెలిసినా పెద్దగా ఆశ్చర్యపడి ఉండేవాడు కాడు. ప్రతిమనిషికీ రెండు ముఖాలుంటాయిగాని. కొందరి ఈ రెండు ముఖాలకూ కొంచెమైనా పోలిక ఉండదు. జయలక్ష్మి ఆతరగతి మనిషి అయితే కన కానికేమీ ఆశ్చర్యం లేదు.

"ఆరోజు పాట కచ్చేరికి మీరుకూడా వచ్చారా ?" అని కనకం జయలక్ష్మిని అడి గాడు.

"లేదండీ ! నాకు పాట అంటే అంత ఇష్టంలేదు. రేడియోలో పగలువచ్చే పాట లంత ఇబ్బంది పెట్టవుగాని. రాత్రి తొమ్మిదీ, పది గంటల దాకా పాటకచ్చేరీ వింటే తల నొప్పొచ్చి తెల్లార్లూ నిద్రపట్టదు" అన్నది ఆమె.

కనకానికి తనకూ గల చుట్టరికం గురించి సూర్యనారాయణగాని. సరస్వతి గాని అటే మాట్లాడలేదుగాని. వాళ్ళకన్న దగ్గిర బంధువులాగా జయలక్ష్మి "మీ పెద్దక్కగారి కెందరుపిల్లలు ? చిన్నక్క కో ? ఆవిడ భర్తేకాదూ మా మావగారి పెత్తల్లి మనవడూ ? ఆవిడకెందరు పిల్లలు" అని ప్రశ్నలు ప్రారంభించింది.

అన్నిటికీ కనకం. "నాకు తెలీదు" అని జవాబు చెప్పాడు. తాను తనవాళ్ళని చూసీ వాళ్ళకు ఉత్తరాలురాసీ ఏళ్ళకేళ్ళయిందని కూడా అన్నాడు.

"ఆదేవిటలాంటావు?" అన్నాడు సూర్య నారాయణ.

"బంధుత్వాలంటే పనికిమాలిన బం ధాలు. కొంతకాలం వాటివల్ల ఉపయోగం వుంటుంది. ఆతరవాత అవి సంకెళ్ళే. నేను నా సంకెళ్ళనన్నిటినీ విడగొట్టుకున్నాను. నిజమైన ఆపేక్షలు మాత్రం దక్కించు కున్నానన్నమాట. వాటిని తెంచలేం" అన్నాడు కనకం.

"ఆపేక్షలవల్ల ఉపయోగం వుందం టారా ?" అన్నది సరస్వతి.

కనకం కొంచెం ఆలోచించి. "ఏమీ లేదు" అన్నాడు. ఈ సమాధానం సమ గ్రంగా లేదని తోచి "ఆపేక్షలుండటమే జీవితానికి ఒక ఆనందం" అన్నాడు.

"ఎవరన్నా ఉన్న ఆపేక్షలతో తృప్తి పడవలిసిందేగాని లేని ఆపేక్షలు లేకపోయె నే అనుకోరుగద"అన్నది సర్వతి.

ఆమె ఏమనటానికి ప్రయత్నిస్తున్నదో కనకానికి అర్థం కాలేదు. అతను 'అవును' అన్నాడు. అయితే ఏమంటా వన్నట్టు.

"ఎవరిమీదా ఆపేక్షలేని వాళ్ళు తమ జీవితానికి ఆనందం లేదనుకుంటారా?" అని సరస్వతి అడిగింది.

"అనుకోకపోవచ్చు" అన్నాడు కనకం.

అదే తాననేదీ నన్నట్టు సరస్వతి తల ఆడించింది.

మా సరస్వతికి ప్రేమలో నమ్మకం లేదులేండి" అన్నది జయలక్ష్మి.

"బంధుత్వాలు సంకెళ్ళయితే ప్రేమలు రెట్టింపు సంకెళ్ళు. మీ కథలు రాసేవాళ్ళూ, సినిమాలవాళ్ళూ దానికి వల్లమాలిన పబ్లిసిటీ యిచ్చారు. నన్నడిగితే స్పూరియస్ డ్రగ్ చట్టం ప్రేమకు అప్లయ్ చెయ్యొచ్చు"అన్నది సరస్వతి.

కనకానికి రోషం వచ్చింది. "అకార ణంగా లోకమంతా ఏకమై ప్రేమకు ప్రచా రం ఎందుకిస్తుందీ ? ఏదో కారణం వుండాలి కదా ?" అన్నాడతను

"కారణం ఏం చెబుతాం ? ఆత్మవంచన

కావచ్చు. పరవంచన కావచ్చు"

కనకం ఆ పే వాదం పెంచదలచలేదు. విషయం వాదనద్వారా రుజువయేది కాదు. అది అట్లావుంచి అతను సరస్వతి దృక్పధాన్ని సానుభూతితో చూశాడు. ప్రేమవల్ల ఆమెకు పెద్ద అపచారం జరిగి వుండవచ్చు. బెడిసికొట్టిన ప్రేమా, న్యాయమూ, ధర్మమూలాటివి అవాస్తవంగాకనిపించటంలో ఆశ్చర్యం లేదు. తనకు బంధుత్వాలంటే అసహ్యం పుట్టలేదా? కనువిప్పనేదే కనుమూత కూడా కావచ్చు.

కొంతసేపటి కింద లోపలికి వెళ్ళిపోయిన జయలక్ష్మి సరస్వతిని కేకపెట్టింది. సరస్వతి వెళ్ళిపోయినాక కనకమూ, సూర్యనారాయణా కాస్సేపు ఎవరి ఆలోచనల్లో వాను వుండిపోయారు. కనకం తాము కూచున్న గది కలయజూశాడు. గదిలో అవసరమైన వస్తువులతోబాటు అలంకరణలు కూడా వున్నాయి వాటికి జయలక్ష్మి బాధ్యురాలై వుండవచ్చునని కనకం అపోహపడ్డాడు. సౌందర్య తృష్ణ సరస్వతిలో ఉండవచ్చునని అతనికి తట్టలేదు.

ఉన్నట్టుండి సూర్యనారాయణ "మా సరస్వతికి ఇరవై నాలుగో ఏడు. దానికింకా పెళ్ళికాలేదు. ఆ విషయం ఎత్తినప్పుడల్లా నాకు పెళ్ళి దేనికంటుంది ; మనుషులు సంసార జీవితం అక్కర్లేకుండా బతకగలరన్నట్టుగా ప్రవర్తించే వాళ్ళంటే నాకు మంట. ఆ విషయమై ఒక ఉద్యమమే లేవదీసిన వీరేశలింగం ధైర్యం తలుచుకుని నే నాశ్చర్య పడతానంటే నమ్మాలి. సంఘ నిబంధనల మూలంగా ఆడది ఒంటరి బతుకు బతకటమే ఘోరమైతే, నిష్కారణంగా ఆడది జన్మల్లా ఒంటరిగా బతకాలని పనితనంలోనే నిర్ణయించటం ఎంత ఘోరమో ఆలోచించండి. తనకు పెళ్ళి వద్దని అది యిప్పటికి ఆరేళ్ళనుంచీ అంటూనే వున్నది. ఇంకో పదేళ్ళకి మొగుడికోసమూ, పిల్లలకోసమూ కోరిక పుడితే అది తీరే అవకాశం అసలే వుండదని నాబాధ" అన్నాడు.

"ఆడదిగాని, మగాడుగాని తమకు తామై ఒంటరిగా ఉండగోరితే అందులో ఘోరమేమిటో నాకు అర్థం కాలేదు. అక్రమమైన సంఘ నియమాల ప్రోద్బలంవల్ల వాల వితంతువులకు సంసార జీవితం లేకుండాపోతే అది నిజంగా ఘోరమే" అన్నాడు కనకం ఉపన్యాస ధోరణిలో.

సూర్యనారాయణ నవ్వి "మీరింకే మంటారు? మీకింకా పెళ్ళి కాలేదనుకుంటాను?" అన్నాడు.

"లేదు. కాని నేను భీష్మించలేదు. నాకు పెళ్ళి చేసుకోవటాని కభ్యంతరంలేదు. మామూలు పెళ్ళి చేసుకునే ఉద్దేశం నాకు లేదు. నాకు సరిఅయిన భార్య అయే మనిషి కన్య కానవసరం లేదు. వితంతువయినా, పిల్లలు గలదైనా, నాకన్న పెద్దదయినా కూడా ఫరవాలేదు. అందుచేత నా విషయం వదిలెయ్యండి. మీ చెల్లెల్లే కాదు—నాకు ప్రేమలో నమ్మకం వుంది" అన్నాడు కనకం.

సూర్యనారాయణ తల అడ్డంగా తిప్పి, "ఈ నమ్మకాలు నాకర్థం కాలేవు. మా సరస్వతి తనకు ప్రేమలో నమ్మకం లేదంటుంది—కాని ఉన్నట్టే ప్రవర్తిస్తుంది. దానికి పెళ్ళంటే ఎందుకిష్టం లేదనుకున్నారు? తను అందగత్తె కాదనీ, తనను ఎవరూ ప్రేమించరనీనూ. బొత్తిగా లేనివాళ్ళం కాదు. ఉన్నది తెగనమ్మి కట్నంపోసి అయినా తనకు కావలసిన సంబంధం తెస్తానన్నాను. డబ్బుకోసం పెళ్ళాడేవాడు తనకు కావలసిన మొగుడెట్లా అవుతాడన్నది. గంతకు తగిన బొంత అన్న పద్ధతిలో తనను బోలినవాణ్ణి చూసుకోమన్నా వినదు" అన్నాడు.

"పెళ్ళంటే భయమేమో?" అన్నాడు కనకం. "నాకున్నది చెప్పొద్దూ !"

"అలా అనుకోను" అన్నాడు సూర్యనారాయణ.

ఇంతలో టిఫినూ కాఫీ వచ్చాయి. సూర్యనారాయణ ఆతిథ్యం స్వీకరించి, అందరిదగ్గిరా సెలవు పుచ్చుకుని కనకం బయలుదేరాడు.

"పరాయివారు కారు మాకు బంధువులే : ఎప్పుడన్నా వస్తూండండి" అన్నది జయలక్ష్మి.

4

కనకం స్వతహాగా ఏమంత సంపన్నుడు కాకపోయినా మొదటినుంచీ అతనికి ధనికుల స్నేహం వున్నది. వాళ్ళు అతన్ని తమతో సమంగా పోషించారు. కనకానికి పొలాలమీద ఏటా రెండువేలకు తక్కువ కాకుండా వస్తుంది. కాని అతను ఎనిమిది పదివేల స్థాయిలో బతికేవాడు. అతను స్నేహితుల ధర్మమా అంటూ ప్రతి వేసవీ ఊటీలో గడిపేవాడు. కాశ్మీరూ, సిమ్లా, డార్జిలింగూ మొదలైన చోట్లకి పస్టుక్లాసు ప్రయాణాలు చేశాడు. రెండుసార్లు ఢిల్లీ వెళ్ళాడు. తామంటే భయపడని వాడు వెంట వుంటే ధనికులు వాణ్ణి తమతో సమంగా చూస్తారు.

ఇప్పుడు పట్నంలో అతనుంటున్నది అతని మిత్రుడు భవానీ ప్రసాదువాళ్ళ ఇంట్లోనే. ఇంటి పనివాళ్ళు అతని పనివాళ్ళే. భవానీప్రసాదు భార్యకూడా కనకాన్ని ఆప్తుడల్లేనే చూసేది. "నువ్వు" అనేది. తన పెత్తండ్రి కూతుళ్ళూ, సొంత అప్పలూ తన పట్ల ఎట్లా ప్రవర్తించారో తలుచుకుంటే కనకానికి భవానీప్రసాదు భార్య ప్రవర్తన ఆశ్చర్యకరంగా కనిపించేది.

ఆ భార్యాభర్తల దాంపత్యంకూడా కనకానికి అసాధారణంగా కనపడింది. ఎందుకంటే వాళ్ళు ఎప్పుడూ చిన్న వాగ్వాదం చెయ్యగా కూడా కనకం చూడలేదు. అది ప్రేమతో కూడినదాంపత్యం అవునో కాదో కూడా. అతనికి తరుచు రెండు రకాలే కనిపిస్తాయి. హెచ్చుమంది తమ 'వ్యక్తిత్వాల' తో ఒకరి కొకరు ఒరుసుకుంటారు. బహు కొద్దిమంది ప్రేమమూలంగానో, మోహం మూలంగానో తమ వ్యక్తిత్వాలను—కనీసం కొంతకాలంపాటు-చంపేసుకుని పై వాళ్ళకు ఎబ్బెట్టుగా కనిపిస్తారు. భవానీప్రసాదూ భార్యా ఈ రెండురకాలతోనూ చేరరు.

కనకం వారి దాంపత్య జీవితం గురించి అసూయ పడలేదు. అతనికి కావలసింది

ఋతు సంహారం

"ఋతు సంహారం" అనే కావ్యంలో కాళిదాసుగారు అన్ని ఋతువులూ అద్భుతమైనవే నని రాశాడు. మా అనుమానం ఆయన చలి కాలంలో గ్రీష్మ ఋతువు గురించి, వేసాకాలంలో హేమంతం గురించి, వర్షాకాలంలో శరదృతువు గురించి రాసివుంటాడని.

అటువంటి దాంపత్యం కాదు.

ఈ దాంపత్యాల ఆలోచన ఇటీవలఅతని బుర్రలో జాస్తిగా మసులుతూ ఉండటానికి కారణం అతను అదే విషయంమీద కథ ఆలోచిస్తున్నాడు. ఇవాళ ఆ ఆలోచన ఒక దారికి వచ్చింది. అందుచేత అతను మధ్యాహ్నం భోజనం చెయ్యగానే రాయటం ప్రారంభించాడు. అది పూర్తి అయేసరికి అయిదుగంట లయింది.

కథ అయిపోవటానికీ, కల అయిపోవటానికి కొంత పోలికఉంది. కనకం అప్పుడే మేలుకున్నట్టుగా తన గది అంతా కలయజూశాడు. లేచి నిలబడి ఒళ్ళు విరుచుకున్నాడు. కొళాయిదగ్గిరికి వెళ్ళి సబ్బుతో మొహం కడుక్కుని. బట్టలు వేసుకుని. కాలి నడకన పానగల్ పార్క్‌కేసి బయలు దేరాడు. రేడియోలో ఒక్కోసారి మంచి సంగీతమే వస్తుంది.

కనకం కాఫీ తాగుదామని పార్క్‌లాండ్స్ దగ్గరికి వెళుతుండగా అప్పుడే బస్సు దిగిందికాబోలు, చేతిలో ప్లాస్టిక్ సంచీ పట్టుకుని సరస్వతి రోడ్డుదాటి కూరల మార్కెటుకు పోబోతూ కనిపించింది. ఆమె కార్లకోసం రోడ్డు ఎగువకేసి చూడటంలో కనకం ఆమెకు కనిపించాడు.

ఇద్దరూ ఆగి ఒకరి నొకరు సమీపించారు. ఎందాకా అంటే ఎందాకా అని అడుక్కున్నారు. "కూరలు కొనుక్కుపోదామనీ. కాస్సేపు పార్కులో కూచుందామనీ వచ్చాను" అన్నది సరస్వతి.

"సాయంకాలం వేళ నేనీ పార్కుకు రోజు విడిచి రోజన్నా వస్తాను.మీ రెన్నడూ కనిపించినట్టు లేదే ?" అన్నాడు కనకం.

"నేనైనా ఎప్పుడోగాని రాను. ఈ పూట మావాళ్ళంతా బీచికి వెళ్ళారు. మా వదినె గారివైపు బలగం వచ్చారు తిరుపతి నుంచి. మెరీనా చూడందే వెళ్ళమన్నారు. నన్ను కూడా రమ్మన్నారు. రానన్నాను. వాళ్ళు ఏ తొమ్మిదికో వచ్చేసరికి వంట చేసి ఉంచుతానని మాట ఇచ్చాక నన్ను వొదిలేశారు" అన్నది సరస్వతి.

కనకం సరస్వతి వెంట వుండి కూరలు కొనిపించి. సంచీ తాను తీసుకున్నాడు.

"ఫరవాలేదు. నేను మోస్తాను. సన్నగా ఉన్నా నాకు నాజూకూ, వీరసమూ అన్నవి లేవు మీ దయవల్ల" అన్నది సరస్వతి.

ఇద్దరూ పార్కు ప్రవేశించి. ఇంచుమించు ఖాళీగా వున్న ఒక సిమెంటు సీటు మీద కూచున్నారు. తన పక్కనే కూచున్న సరస్వతికేసి ఒక్క చూపు చూసి, అంతకు మునుపు ఆ సీటును భుక్తం చేసుకున్న మనిషి చివాల్న లేచి దూరంగా వెళ్ళి గడ్డి మీద కూచున్నాడు.

సరస్వతి నవ్వుతూ కనకం కేసి తిరిగి "చూశారా,నా గాలి సోకుతుందని మగవాళ్లు ఎలా బెదిరి పారిపోతారో ?" అన్నది.

"అదీ ఒక క్వాలిఫికేషనే. అయితే నా మీద ఆమంత్రం పారలేదు. నేను పారిపోను" అన్నాడు కనకం. అతను ఆమాట సరదాకన్నట్టే అన్నాడుగాని. అందులో కొంత నిజం వున్నట్టు అతని మనస్సుకు తోచింది. "హాయిగా ఒంటరిగా కూచుందామనుకుంటే ఈ మనిషి ఎక్కడ దాపరించిందిరా బాబూ ?" అన్న భావం అతనికి కలగలేదు. ఆమె కనిపించటం కాలక్షేపానికి సహకరిస్తుందనే భావమే అతనిలోకలిగింది.



కేవలం సెక్సు దృష్టితో చూడకపోతే సరస్వతి అంత వికారంగా కనిపించలేదు. ఆమెను తనవెంట చూసి ఎరిగిన వాళ్ళు ఎగతాళి చేస్తారేమోనని కూడా అతనికి అనిపించలేదు. ఆ క్షణంలో ఎరిగిన వా డెవడన్నా కనిపిస్తే కనకం గర్వంగా ఆమెను పరిచయంచేసి వుండును; "ఈమె సరస్వతిగారు. ఎమ్మే. అదేదో కాలేజీలో లెక్చరర్. మాకు దూరపు బంధువుకూడానూ !"

దురదృష్టవశాత్తూ అతనికి ఎరిగిన వాళ్లెవరూ కనిపించలేదు.

"ఇవాళే మీకథ— విషబీజం చదివాను. మా అన్నయ్య మీ కథలు ఎందుకు నెత్తిన పెట్టుకుంటాడో నేను అర్థం చేసుకోగలను" అన్నది సరస్వతి.

"అప్పుడే పత్రికలో వచ్చిందా. నాకాపీ పోస్టులో యింకా నాలుగు రోజులకుగాని రాదు. మీ అన్నయ్య కెందుకు నా కథ లిష్టమంటారు ? అట్లాగే మీ విషయంకూడా చెప్పేస్తే సంతోషిస్తాను"

"నా విషయమా ?" అన్నది సరస్వతి ఆశ్చర్యంగా.

"మీకు నాకథ లెందుకు నచ్చవో ?"

"నాకు నచ్చవన్నానా ?"

"వేరే అనాలా ?"

సరస్వతి కొంచెం ఆలోచించి, "మీ కథల్లో ఉండే పాత్రలు మా అన్నయ్యకు కావలిసినవి. మామూలు మనుషులు అలా ఉంటే తనకు చాలాఇష్టం" అన్నది.

కనకం ఆశ్చర్యపోయాడు. "నా పాత్రలు స్వాభావికంగా ఉండవా ఏమిటి కొంపదీసి ?" అన్నాడు.

"అదికాదు నా ఉద్దేశ్యం. మీరు మీ పాత్రలను బహు అల్పసంఖ్యాకులనుంచి ఎన్నుకుంటారు. ఉదాహరణకి చెబుతాను ; మీ హీరోయిన్‌లందరూ అందగత్తెలే. హీరోలను తీసుకున్నా, రూపురేఖలకి మీ కన్న తీసిపోయేవాళ్ళున్నట్టు కనబడదు. కొద్దిమంది మీకన్నకూడా అందంగా ఉంటారు. అందమైనవాళ్ళ అల్పసంఖ్యాకవర్గం కారని మీ రనగలరా ?"

కనకం ఆమె కేసి నిర్ఘాంతపోయి చూశాడు. ఈవిధంగా తన కథలమీద ఏ విమర్శకుడు కూడా ధ్వజమెత్తడు.

"హీరోగాని, హీరోయిన్‌గాని అందంగా ఉన్నంతమాత్రాన కథకుగాని, కథయొక్క ప్రయోజనానికి గానీ ఇబ్బందా ?" అని అతను ఉపన్యాస ధోరణిలో అడిగాడు.

"కథంతా మారిపోతుందని నా అనుమానం. నేను ఎక్స్‌పర్ట్‌గా చెప్పడంలేదు సుమండీ ! సినిమా స్టార్లకూ మామూలు ఆడవాళ్ళకూ తేడా ఒక్కొక్కప్పుడు ఆకర్షణలోనే. మీరెప్పుడన్నా రత్నావళిని స్టేజీమీద చూశారా ? కిందటి నెలకూడా వేషం వేసింది. తెలుగుదే. రేడియో నాటకాల్లో చదువుతుంది. నా స్నేహితురాలు. గొప్ప నటి—నామాట మీరు నమ్మగలిగితే. అయితేనేం ? సినిమాల్లో దాసీదాని వేషం కూడా ఇవ్వరు. చూడటానికి ఒకమాదిరిగా ఉంటుంది. ఏ మాత్రమూ ఫొటోజెనిక్ మొహం కాదు"

"నేను సినిమా స్టార్లలాటి పాత్రలు తీసుకోవటంలేదే. మామూలు జీవితాలు జీవించే వాళ్ళనే తీసుకుంటున్నాను. కనీసం నా కథలు సినిమాలు తీయటానికైనా పనికిరావే. వాటిలో సినిమా సన్నివేశా లుండవు" అన్నాడు కనకం దీనంగా.

"నే నన్నది మీరు సరిగా అర్థంచేసుకోలేదు. అందం జీవితంలో ఒక ప్రత్యేక పాత్ర గలిగి ఉంటున్నదనటానికి చెప్పాను. పెళ్ళాలు అందంగానూ, స్టయిలిష్‌గానూ లేని వాళ్ళను డిప్లొమాటిక్ సర్వీసులోకి తీసుకోరట ! మీ కథల్లోకూడా అందానికి అలాంటి ప్రాముఖ్యమే ఉంటున్నదని నా ఉద్దేశ్యం" అన్నది సరస్వతి.

"నా ఏ కథలో నన్నా హీరోయిన్ అందగత్తెగాక కురూపి అయితే ఆ కథను మార్చవలిసి వస్తుందా ?"

"మార్చవలసి వస్తుం దనుకుంటానండీ. మీ 'ఊబిలో మనుషులు' తీసుకోండి. భర్త లేనిపోని నాగరికతలకు పోయి పెళ్ళాన్ని సొసైటీ లేడీ చేయ యత్నిస్తాడు. వద్దు, మొర్రో అని మొదట్లో అన్న భార్య చివరకు భర్తకు విడాకులిచ్చేదాకా వస్తుంది. ఆమె అందగత్తె కనకనేగదా భర్త తన అవమానాన్ని దిగమింగి మళ్ళీ ఆమెను ఏలుకుంటాడు ?"

"మొగుడిలో మార్పుకు భార్య అందమే కారణమైందని పాఠకులు అనుకుంటే ఆ కథ ఫెయిలయినట్టే ! భర్త పశ్చాత్తాప పడ్డాడనీ, తన పశ్చాత్తాపాన్ని ఆ విధంగా వెలిబుచ్చాడనీ నా ఉద్దేశం." అన్నాడు కనకం.

"నేను కాదనటంలేదు. ఆ భార్య కురూపి అయితే నవమన్మథులు ఆవిడ కోసం అలా ఎగబడతారా ? ఆవిడ కాలుజారి తనను విడిచి పోయినాక ఆ కురూపికి భర్త క్షమాపణ చెప్పుకుంటాడా ?" అని అడిగింది సరస్వతి.

"అడిగి ఉంటాడనే నా మనస్సులో నమ్మకం. ఇతరులు ఎగబడటం మాట అంతగా చెప్పలేను. లోకంలో ఎక్కువ మందికి అందమైన ఆడవాళ్ళిష్టమైతే అందుకు నేను జవాబుదారుకాను. నా కథకు మటుకు నేను జవాబు దారును."

"అట్లా అయితే ఆవిడ అందగత్తె అన్నది అంత గుచ్చిగుచ్చి చెప్పకుండా ఉండవలసింది. ఆమె అందానికి ఏదో ప్రయోజనం ఉండాలిగద. లేకపోతే శిల్పం దెబ్బ తింటుంది."

కనకం మాట్లాడలేదు. సరస్వతి ఓడించటం అతనికేమీ చాగాలేదు. కాని ఆమె చెప్పిన మాటల్లో కొంత నిజం ఉన్నదనటానికి సందేహంలేదు.

"ఇదే చాలెంజి ! ఈసారి అనాకారి హీరోయిన్‌తో కథ రాస్తాను." అన్నా డతను.

"కొంపదీసి అనాకారి అనకండి—పాఠకులకు జుగుప్సకలగొచ్చు. అందం గురించి ఏమీ అనకుండా వదిలెయ్యండి."

"ఎందుకు వదిలెయ్యాలి ? అనాకారి అని గట్టిగా చెబుతాను," అన్నాడు కనకం దర్పంగా. అతను అంతకుమునుపు పూర్తి చేసిన కథలోకూడా హీరోయిన్ అందగత్తె నన్నది జ్ఞాపకం వచ్చింది. అతనికి కొద్దిగా సిగ్గేసింది.

"ఆ కథ చదవాలని ఉంది. త్వరగా రాయండి. దాంతో నేనుకూడా మీ అభి

గతము గతంబె

బిచ్చగాడు : "కాఫీ తాగుతాను, అణాడబ్బు లిప్పించండయ్యా."

పెద్దమనిషి : "ఇందాకేగా నీకు అణా ఇచ్చాను, పదినిమిషాలు కూడా కాలేదు ?"

బిచ్చగాడు : "జరిగిందేదో జరిగిపోయింది, మర్చిపొండి బాబూ"

మానుల్లో చేరిపోతానేమో!" అంటూ సర స్వతి లేచింది.

"అప్పుడే? ఇంకా ఏడు కాలేదు!" అన్నా డతను.

"నేను ఇంటికి పోయి ఎనిమిది మందికి వంట చెయ్యాలి....మళ్ళీ మీరు మా ఇంటి కేసి రాలేదు. శలవు రోజుగా చూసిరండి?" అంటూ అతని పక్కనుంచి కూరల సంచీ తీసుకున్నది.

"నాతో ఒకకప్పు కాఫీ తాగరాదూ?" అన్నాడు కనకం.

"పదండి." అన్న దామె.

ఇద్దరూ ఫామిలీస్ గదిలోచేరి కాఫీ ఆర్డరిచ్చాక సరస్వతి బల్లమీదికి వంగి "నా విమర్శను సీరియస్‌గా తీసుకోకండి. ప్రపంచమంతటా కమ్యూనిజం వచ్చినా స్త్రీల యుగం ఆరంభంకాదు స్త్రీల అధిక్యత మాట కాదు. మగవాళ్లూ, ఆడవాళ్లూ ఒకే స్థాయిలోకి రావటం మాటే చెబుతాను. రేపో ఎల్లుండో కమ్యూనిజంలోకి అడుగు పెడుతున్నా మనే రష్యనులు చూడండి. ఎంత సేపూ సాహిత్యంలో హీరోగురించి మాట్లాడతారు. హీరోయిన్ ప్రసక్తే లేదు .... అందుచేత నేమిటంటే, మీరు నాతో పంతంపట్టి అనాకారి హీరోయిన్ కథమాత్రం రాయకండి" అన్నది.

"రాస్తానేమోనని భయమల్లే ఉందే?" అన్నాడు కనకం పుట్టెడు ఆత్మ విశ్వాసంతో కూచుంటూ.

"భయమేగాని — రాయలేరని, రాస్తారని కాదు" అన్నది సరస్వతి నిటారుగా కూచుంటూ.

సర్వరు కాఫీ తెచ్చాడు.

5

అనాకారి హీరోయిన్‌తో కథ రాయటం అనుకున్నంత తేలికగా కనిపించలేదు కనకానికి. మొదట్లో ఆషామాషీగా— ఇదొక బ్రహ్మాండమా అన్నట్టు—ఆలోచించాడు. తరవాత దీక్షగా ఆలోచించటానికి యత్నించాడు. కాని ఆలోచన సాగలేదు. ఎవరిచేతనైనా ఇష్టంలేని పని చేయించవచ్చు గాని మనసుచేత చేయించలేం. చెట్లమీదుగా వెళ్ళే కోతి ఒక కొమ్మనుంచి ఇంకో కొమ్మకు వెళ్ళినట్టుగా మనసు తనకు నచ్చని ఆలోచన వదిలేసి చల్లగా ఇంకో ఆలోచనను పట్టుకుంటుంది.

మళ్ళా రెండువారాల అనంతరం అతను పానగల్ పార్కులో కూచుని ఉండగా సరస్వతి ఇంకొకావిడను వెంటబెట్టుకుని అక్కడికి వచ్చింది. రెండో ఆమెకూడా సరస్వతి వయసుదే. అరవావిడ. కొద్దిగా ఎం. ఎస్. సుబ్బులక్ష్మి టైప్. సరస్వతి కన్న చాలా రెట్లు కుదురైన మొహమే అయినా కనకం కళ్ళకు సరస్వతి మొహంలోనే చురుకెక్కువ కనిపించి ఆశ్చర్యం కలిగింది.

సరస్వతి ఆమెను పరిచయం చేస్తూ, "సుందరీ సత్యనాథన్. వీళ్ళ నాన్నగారు మన జిల్లాలో చాలా ఏళ్ళున్నారు. తెలుగు దేశపు బళ్ళల్లో చదువుకున్నది. తెలుగు బాగావచ్చు. తమిళం సంగతి చెప్పనే అక్కర్లేదు. ఈవిడ వ్యాసాలు చాలా తమిళ పత్రికల్లో పడతాయి. మీ కథల్లో తనకు



నచ్చిన వాటిని అరవంలోకి అనువదించమని సలహా ఇచ్చాను" అన్నది.

తాను కనకం రాసిన కథ ఒకటి చదివాననీ, బాగున్నదనీ, తమిళులకు అటువంటి కథలైతే నచ్చుతాయనీ, చెప్పి "మీ కథల కట్టింగులన్నీ ఉంటే ఇయ్యండి" అన్నది.

"మీ ఎడ్రసివ్వండి. పంపిస్తాను" అన్నాడు కనకం.

"ఈ పక్కనే కోట్స్‌రోడ్డులో" అంటూ సుందరి ఇంటి నంబరు చెప్పింది.

"అలా చెప్పండి. నేను ఆ వెనక వీధిలోనే ఉంటున్నాను. నేనే తెచ్చి మీ ఇంటి దగ్గిర ఇస్తాను" అన్నాడు కనకం.

"చెయ్యండి" అన్నది సుందరి.

"ఇక నేను వెళ్ళాలి. ఇంకా కూరలు తీసుకోలేదు." అంటూ సరస్వతి లేచింది.

సుందరికూడా ఆమె వెంట వెళ్ళిపోయింది. వెళ్ళేటప్పుడామె సుందరి వెనకగా నిలబడి, వెళ్ళొస్తా నన్నట్టు కళ్ళు, తలా ఎగరేసింది. అందులో ఉన్న ఆత్మీయతకు అర్థం తెలుసుకుంటే బాగుంటుందనిపించింది కనకానికి. పది నిమిషాల తరువాత ఇద్దరూ మళ్ళీ అటుగానే వచ్చారు.

"సరసూని బస్సెక్కిద్దాం రండి." అన్నది సుందరి కనకంతో, ఎంతో చనువున్నదానిలాగా.

ముగ్గురూ బస్‌స్టాండు దగ్గిరకి వచ్చారు. త్వరలోనే 13 నంబరు బస్సు వచ్చి సరస్వతిని ఎగరేసుకు పోయింది.

"మనం ఒకపని చెయ్యగూడదూ? ఏదే అయింది నేను మీ వెంటవచ్చి మీ కథలు తీసుకుంటాను." అన్నది సుందరి.

"అయితే పోదాం. ఆడది అడుగుపెడితే బ్రహ్మచారి గదికి కళవస్తుంది."

"తమాషాగా మాట్లాడతారండీ మీరూ!"

తెలుగు కథలు తమిళంలోకి తర్జుమాచేసి పత్రికలలో వేయించటంలోగల ఒకచిక్కు ఏమిటో సుందరి అతనికి దారిలో వివరించింది. కథ తెలుగువాడు రాసినట్టు పత్రికలకి తెలియగూడదు. పాత్రలపేర్లూ తమిళ దేశానికి సంబంధించినట్టుగా మార్పటం అవసరం.

"ఇందుకు మీకేమీ అభ్యంతరం లేదు గద?" అన్నది సుందరి.

"మీరేం చేసినా నా కభ్యంతరం లేదు." అన్నాడు కనకం.

తన ఏకాకి బ్రహ్మచారి జీవితంలో కనకం చాలామంది ఆడవాళ్ళకు ఎరలువేసి కొందరిని చిక్కించుకున్నాడుగాని సుందరి అంత సులువుగా చిక్కిన చేప అతనికి జ్ఞాపకం రాలేదు. ఒక అరగంట ఉండి, కటింగులు పట్టుకుని వెళ్ళిపోయాక కనకానికి పెద్ద సందేహం వచ్చింది. చేప ఎవరు? ఎరవేసిన దెవరు?....

రెండు రోజుల అనంతరం సరస్వతి ఉత్తరం రాసింది.

....మీ కొత్త కథ ఇవాళే చదివాను. అందులోకూడా అందమైన హీరోయిన్ ఉన్నందుకు చాలా సంతోషం.....సుందరి కటింగులు తీసుకున్న దనుకుంటాను. మీకు తరవాత నిరాశ పడకుండా ముందుగానే ఒక విషయం చెప్పాలి. సుందరి ఇదివరకు చాలా తెలుగు కథలు 'తస్కరించి' తన పేర తమిళ పత్రికలో అచ్చేసుకున్నది. తెలుగు

పత్రికలకన్న తమిళ పత్రికలు హెచ్చు డబ్బిస్తాయని బహుశా మీకు తెలిసే ఉంటుంది. ఆమెకు అదే సంపాదన.......మా అన్నయ్యకు ట్రాన్స్‌ఫర్ అయేటట్టున్నది. అయేట్టయితే నేను ఇల్లు ఖాళీచేసి ఏ హాస్టలుకో మారాలి. వీలు చూసుకుని పై ఆదివారం మా ఇంటికేసి రండి...."

ఇంకేం? సుందరి అందుకే మళ్ళీ మొహం చూపించలేదు. కథలు పుచ్చుకున్న ప్రతిఫలం ముట్టజెప్పి వెళ్ళిపోయింది. కనకం కొద్దిగా మాత్రమే నిరాశపడ్డాడు. సుందరి హృదయాలు దొంగిలించగలది కాదు. ఆమె కాలాటి ఉద్దేశం ఏ కోశానా లేదేమో కూడానూ. అతని ఎదుడగా నెత్తిన ఒక ప్రశ్నార్థకపు గుర్తు వేసుకుని నిలబడి ఉన్న మనిషి సరస్వతి—సుందరి కాదు. సరస్వతిని ఆవరించి ఉన్న సమస్య ఏమిటో, దాని బరువు తన కెందుకో కనకానికి స్పష్టంగా అర్థంకాలేదు.

అన్నట్టు ఆమె ఛాలెంజి అట్లాగే వుంది. తను ఆ కురూపి కథ రాయాలి...ఆలోచించటానికి వ్యవధి చిక్కకుండా వుంది.

సరస్వతి తన జీవితాని కింకేదో పరీక్ష పెట్టినట్టు కనకానికి అస్పష్టంగా తోచి,కొద్దిపాటి ఆందోళన కలిగింది. పనిపెట్టుకుని నోటివెంట ఆమె అనకపోవచ్చుగాని ఆమె తన జీవిత లక్ష్యాలనూ, నమ్మకాలనూ, రచనావిధానాన్నీ, ఛాలెంజి చేస్తున్నట్టే వున్నది. వాటిని ఏ విధంగా సమర్థించుకునేట్టు? అంటే వాటి సత్యాన్ని రుజువు చెయ్యటానికి ఏం చెయ్యాలి?

"నాన్సెన్స్! ఏమీ ఛాలెంజి లేదు. అంతా నా భ్రమే. అవకాశం ఇస్తే మనలో వందమంది వంద తప్పులు చూడగలరు. వాళ్ళకోసం మనం ఎక్కడ మారగలం! మన అంతరాత్మ ప్రబోధం వల్ల మనం మారాలి" అనుకున్నాడు కనకం.

కథకుడుగా కనకానికి ఏస్థానం వున్నదనుకున్నప్పటికీ అతని రచనలో "మారువేషం" లేదు. ఆ రచనలకు బురఖాలేదు.

రాయటం అతని జీవితంలో ఒక భాగం. అతని జీవితం తాలూకు రంగంతా—దాని మంచి చెడ్డ సారం యావత్తూ—రచనల్లో విధిగా కలిసింది. అందుచేత అతను తన రచనలనుగురించి అంటీ అంటనట్టుండేవాడు కాడు. అతని రచనలను విమర్శించటమంటే అతని జీవితాన్ని ఒకవిధంగా విమర్శించటమే.

చిక్కు ప్రశ్న

"అయిదుగురు కుర్రాళ్ళు ఒకే గొడుగులో ధూలి నడుస్తున్నారు. వారిలో ఎవరు ఎక్కువ తడుస్తారో చెప్పు"

"తెలియదు. ఎవరు?"

"ఎవరూ తడవరు. వాన లేందే?"

సరస్వతి వేసిన ప్రశ్నను తర్జుమా వేస్తే "నన్ను గురించి కథ రాయగలవా ?" అవుతుంది. ఆ ప్రశ్నకు సమాధానం ఏమిటి ? తన జీవితంలో సరస్వతివంటి దానికి ఎటువంటి స్థానం ఉండేదీ తెలుసుకోగలిగిన మరుక్షణం కథ రాసెయ్యవచ్చు. ఆమెకు ఏస్థానమూ లేని పక్షంలో తాను "అల్ప సంఖ్యాక వర్గం" (అందమైన వాళ్ళు) పై ఆధారపడి రచన చేస్తున్నట్టు ఒప్పేసుకోవటం మంచిది.

సూర్యనారాయణ వాళ్ళింటికి ఆ సాయంకాలమే వెళదామనుకున్నాడుగాని, కనకానికి సుందరి ఇవాళయినా వస్తుందేమోనని ఆశపుట్టింది. ఏడుగంటలకల్లా తన గదికి వచ్చి ఎనిమిదిన్నర దాకా దీపమైనా వెలిగించకుండా కూచున్నాడు. ఆ తరువాత ఇల్లు కదిలి సుందరి ఉండే రోడ్డు ఈ చివరనుంచి ఆ చివరకు నడిచాడు. ఆమె ఉండే ఇంట నాలుగైదు కుటుంబాలుంటున్నాయి. సుందరిజాడ కనిపించలేదు. కనకం తిన్నగా హోటలుకు వెళ్ళి భోజనం చేసి గదికివెళ్ళి పడుకున్నాడు.

కాని అతనికి వెంటనే నిద్ర రాలేదు. నిద్ర రాకపోగా కథకు ఒకచిన్న పాయింటు అందింది. అదేమిటంటే — కాలమూ, కర్మమూ కలిసివచ్చి తానూ, సరస్వతీ ఏకాంతంగా ఒకచోటనే వుండటం జరిగితే తాను ఆమె స్త్రీత్వాన్ని ఎంతకాలం నిరోధించగలడు ? రెండు రోజుల్లో, వారం రోజుల్లో, పది రోజుల్లో—ఏదో ఒక పరిమితి వుంటుంది; ఆపైన ఆత్మనిగ్రహం పని చెయ్యదు. కనకం రాసిన ఒక కథలో ఒకడు ఒకతెమీద తనకుగల ఏవగింపు తెలపటానికి "ఈ మనిషి నావెంట వుంటే ఒక వారం పాటు నా శీలం నిలబెట్టు కోగలను" అంటాడు. కనకం ఆ వాక్యం ఆషామాషీకి రాసినదికాదు. అది అతని జీవితసత్యం. అతనికి సౌందర్య పిపాస లేకపోలేదు. తన ప్రణయాలను సౌందర్య పిపాసతో ముడిపెట్టాలని అతనెన్నడూ ప్రయత్నించలేదు. ప్రయత్నించినా సాధ్యపడదు. శరీరంలోని అంతస్రావాల ప్రోద్బలం వల్ల తత్కాలానికి అందుబాటులో ఉన్న కుబ్జ కూడా నవమోహిని అవుతుంది. ఈనిజాన్ని నిరాకరించటంవల్ల మనిషి వున్నతుడవుతాడని కనకానికి ఏకోశానా నమ్మకంలేదు.

ఆమాటని కనకం స్వైర విహారాలు చెయ్యలేదు. తన అంతరాత్మయొక్క గౌరవ మర్యాదలు కాపాడటానికి అతను కొన్ని నియమాలు పెట్టుకున్నాడు. అతనెన్నడూ స్నేహితుల భార్యల మీద మనసు పోనివ్వలేదు. సమాజం యొక్క నీతి కాంతి జీవితమంతటా ప్రసరించదు. అందులోని నీడల్లో నీతినియమాలుండవు. సంఘాన్ని బాధించకుండా నీతిని వుల్లంఘించ దలచిన వాళ్ళు ఈ నీడలో చేరుతారు. డబ్బుగల వాళ్ళవెంట తిరగటంచేత కనకం అలాటి నీడపట్లు బాగా ఎరుగును.

ఇంతకూ కథాంశం—హీరో కురూపి అయిన హీరోయిన్‌తో ఒంటరిగా ఒకవారం గడపవలసివస్తుంది. మొదట హీరో ఏమాత్రమూ చలించడు. హీరోయిన్ అతని కొక మగస్నేహితుడల్లేనే వుంటుంది. అతను క్రమంగా ఆమె గొంతులోనూ, ఆలోచనలోనూ, మాటలోనూ, చేష్టలోనూ ఆడతనం గమనించి ఒక అస్పష్టమైన ఆనందం అనుభవిస్తాడు. ఆఖరు దశలో అతనికి ఆమెలో దైహిక ఆకర్షణ కూడా కనిపించి అంతకంతకూ బలీయంగా పరిణమిస్తుంది....కాస్త కిటికీలోంచి మలయమారుతం వదులు ! దాని వెంట నైట్ క్వీన్ ఘుమ ఘుమలు చేర్చు !.... మొత్తానికి కురూపిని గురించి కథ రాయటానికి పథకమంటూ చిక్కింది.

కనకం కళ్ళు మూసుకుని నిశ్చింతగా నిద్రపోయాడు.

6

మర్నాడు ఎనిమిదిన్నరకు కనకం ఇడ్లీ కాఫీల పని ముగించుకుని బస్సెక్కి సూర్యనారాయణ ఇంటికి వెళ్ళాడు. అతన్ని చూస్తూనే జయలక్ష్మి "ఏమండోయ్ మీకు మేనల్లుడు కలిగాడు" అన్నది గొప్ప శుభవార్త చెబుతున్నట్టుగా.

ఆవార్త అర్థం కావటానికి కనకానికి పూర్తిగా అరనిమిషం పట్టింది.

"మా చిన్నక్కకి మొత్తం సంతానం ఎంతమంది ?" అని అడిగాడు.

జయలక్ష్మి దవడలు నొక్కుకుని ఆశ్చర్యపోతూంటే సరస్వతి చిరునవ్వు నవ్వింది. సూర్యనారాయణ రాయల్లే ఉండిపోయాడు. అతను మాట మార్చటానికల్లే, "అన్నట్టు నాకు ట్రాన్స్‌ఫరయేట్టే వుంది. ఇక్కడినుంచి కదలకుండా వుండటానికి విశ్వప్రయత్నం చేస్తున్నాను. ట్రాన్స్‌ఫర్‌తో బాటు ఇంక్రిమింటూ, అప్‌గ్రేడింగూ వున్నదనుకోండి. అయినా మా సరస్వతి ఒంటరిదై పోతుంది. మేం విడిగా ఇంతవరకుండలేదు మరి" అన్నాడు.

కనకానికి అకస్మాత్తుగా ఎరగని చోటికి వచ్చిన భావం కలిగింది. ఈ సూర్యనారాయణ తనతో స్వవిషయాలెందుకు చెబుతున్నాడు? అతని భార్య తనకు దగ్గిర బంధువల్లే నటిస్తుం దెందుకు ? అతని చెల్లెలు తనతో సాహిత్యపు సవాళ్లు చేసే చనువు ఎట్లా సంపాదించుకుంది? వీళ్ళకు తను మనసివ్వలేదు. సూర్యనారాయణ కనీసం తన అభిమాని—ఫాన్. అయినా అతను తన రచనల గురించి ఒక్కముక్క మాట్లాడలేదు, అతనిది ఒక రకం మూగ ఆరాధనలాగుంది. తపో్ఫ. ఒపో్ఫ. తన కథలు గురించి సరస్వతే కొన్ని అభ్యంతరాలు లేవదీసింది. వాటిని కొట్టిపారెయ్యటానికి కూడా లేదు.తాత్వికంగాచూస్తే ఆ లోపాల వేళ్ళు తన స్వభావంలోనూ, జీవితంలోనూ కూడా వుండవచ్చు. ఇది కనకాన్ని సన్నగా తొలుస్తున్న భయం. అతను కథలు రాస్తున్నాడంటే ఆ రాయటం వెంబడి కొంత ఆత్మ సంతృప్తి —కాంప్లెసెన్స్—లేకపోలేదు. అందులో ఆత్మ వంచన ఏమైనా

అతిశయోక్తులు—

తృతీయ ప్రపంచ యుద్ధచరిత్ర, కాశ్మీర్ సమస్యా పరిష్కారం, పంచదార పంపిణీ, గోల్డు కంట్రోలు, అవినీతి నిర్మూలన

ఉన్నదా ? అవకాశం తీసుకుని తరిచి అడిగితే సరస్వతి తనలోని లోపాలను మరింత బాగా వివరించ గలుగుతుందా !

"ఆ తెలుగు- అరవావిడకి కథ లిచ్చేశాను. ఏం చేసుకున్నా నాకేమీ అభ్యంతరం లేదు....ఆవిడకి పెళ్ళి పెటాకులూ లేవా ?" అన్నాడు కనకం సరస్వతితో.

సరస్వతి నవ్వి, తల అడ్డంగా ఆడించింది.

"అయితే నేను బయలు దేరుతాను. మీరిద్దరూ వుద్యోగాలు చేసుకోబోయే వాళ్ళు కద. తొమ్మిది దాటింది." అంటూ కనకం లేచి నిలబడి చేతి గడియారం చూసుకున్నాడు.

"నాకు మధ్యాహ్నం తరవాతనే పని కూచోండి. కాఫీ అయినా తాగకుండా ఎలా వెళతారు ?" అన్నది సరస్వతి.

"ఇదేనా నీ ఆతిధ్యం ? భోజనానికి ఉండమనక కాఫీయూ ఇస్తున్నావు?" అంటూ సూర్యనారాయణ లేచి నిలబడి. నేను వెళ్ళి అన్నం తినేస్తాను. మీరు సరస్వతితో మాట్లాడుతూండండి." అన్నాడు.

ఇద్దరూ బయటి వరండాలో దిగబడిపోయారు.

ఈ ట్రాన్స్‌ఫర్ మా అన్నయ్యకి ఆర్థికంగా దెబ్బ. ఇక్కడ ఇద్దరిసంపాదనా కలబోసుకుని కాలక్షేపం చేస్తున్నాం. కావలిస్తే నేను నెల నెలా కొంత డబ్బు పంపుతానన్నాను. పంపినా డబ్బు నష్టం ఉండనే ఉంటుంది. నేను వీళ్ళతో ఉంటే నా కింద నెలకో యాభై అయేను. విడిగా ఉంటే కనీసం వంద ఖర్చుకాక తప్పదు." అన్నది సరస్వతి.

కనకానికి డబ్బు గురించి ఇంత వివరంగా ఆలోచించే అలవాటు లేదు. కాని, వాళ్ళిద్దరి సంపాదనా చేరి ఏ అయిదు వందలో ఉంటుందనుకుంటే అందులో యాభై పెద్ద మొత్తమేనని అతను అనుకున్నాడు.

"మా వదినె పెద్ద చిక్కులోపడిపోయింది. ఆవిడకి నా సంపాదన కావాలిగాని నే నక్కర్లేదు. నేను చదువుకునే రోజుల్లో చాలా సూటిపోటి మాటలనేది. ఉద్యోగం వచ్చినాక కాస్త తగ్గింది." అన్నది సరస్వతి చిన్నగా.

"మీ అన్నయ్య ? ఊరుకుంటాడా ?" అన్నాడు కనకం. తనుకూడా రహస్యంగా మాట్లాడుతూ.

"పెళ్ళినాడే నల్లపూసల మధ్య మా అన్నయ్యను కూడా గుచ్చి మెడలో వేసుకున్నది. ఆడదానికి మగాళ్ళుగాని, ఆడవాళ్ళుగాని అంత హీనంగా ఎందుకు లొంగిపోతారో ?....మరే విధంగా చూసినా మా అన్నయ్య యోగ్యుడు....ఇటువంటి దాస్యం ప్రేమగా చలామణీ అవుతున్నది!"

"ఇది ప్రేమ కాదు. వ్యామోహం."

"అనటానికి మనమెవరం ? మా అన్నయ్య నడగండి—ప్రేమేనంటాడు."

"అందానికి కట్టుపడ్డాడేమో ?"

"అందమంటే మొహానే ఉండాలిటండీ? ఇల్లంతా నేను పొద్దునా సాయంకాలమూ సర్దుతాను. ఎక్కడపడేసిన వస్తువు అక్కడే రోజుకు తొంభైసార్లు చూసుకునే అద్దం మీద కుంకమూ. పౌడరూ, నూనె మరకలూ చేస్తుంది. తుడుచుకోవాలని కూడా తెలీదు. చూసి నేర్చుకోదు. మా అన్నయ్య నిజంగా

ఏలూరు బదిలీ అయివెళ్ళి అక్కడ కాపరం పెట్టాడో, రెండు రోజుల్లో ఇల్లు గొడ్ల పాకకన్న హీనంగా తయారవుతుంది! .... నా మాదిరిగానే మా అన్నయ్యకూడా ఇల్లు చక్కగా ఉండాలి. కళ్ళంలాగుంటే భరించలేడు....పిలుస్తున్నారు. కాఫీ రెడీ అయిందిలాగుంది;" అంటూ సరస్వతి లోపలికి వెళ్ళింది.

సరస్వతి జయలక్ష్మిని గురించి చెప్పిన మాటలు నిజంకాక పోవచ్చుననిగాని, అందులో అతిశయోక్తులుండ వచ్చునని గాని కనకానికి ఏ మాత్రమూ అనిపించలేదు. తనతో అబద్ధాలు చెప్పటంవల్ల ఆమెకు ఒరిగేదేమీలేదు. అసలు తనతో ఆ విషయం చెప్పటమే వింత. సరస్వతి మాటలు కనకానికి నిజంగా తోచటానికి అసలు కారణం సరస్వతి స్వభావమే. ఆమె తన కథలను తప్పు పట్టినప్పుడు కూడా చెప్పదలుచుకున్న దానికంటె తక్కువే చెప్పిందిగాని ఒకరి తప్పును ప్రచారం చెయ్యటంలో తనకు ఆనందం ఉన్నదానిలాగా మాట్లాడలేదు.

ఆమె చెప్పిన రెండు ముక్కలను బట్టే సరస్వతి ఎంతఒంటరి జీవితం జీవిస్తున్నదో ఎంత ఓర్పుతో సహిస్తున్నదో ఊహించటానికి కనకం ప్రయత్నించాడు. పిల్లలంటే ఇష్టం ఉండికూడా పెళ్ళి చేసుకోకూడదని నిశ్చయించుకున్నదంటే తనకు భవిష్యత్తులో కూడా ఏ ఆనందమూ లేకుండా చేసుకుంటున్నదన్నమాట ! ముసలిది కాదు. ముతకది కాదు—భవిష్యత్తుపైన ఎన్ని ఆశలైనా ఉండవచ్చు ! తన జీవితాన్ని ఏం చెయ్యదలుచుకున్నదీ తెలుసుకుంటే బాగుండును.

సరస్వతి కాఫీ రెండు కప్పుల్లో తెచ్చింది. ఒకటి కనకానికిచ్చి రెండోది తాను తీసుకుని అతనికెదురుగా కూచున్నది.

"ఆ కథ...." అన్నాడు కనకం. "అది మనం పార్కులో కలుసుకోక మునుపే రాశాను. మనం మాట్లాడుకున్నాక ఇంకా కథ రాయలేదు. ఆలోచిస్తున్నాను."

"ఓ. నా వుత్తరానికి సమాధానం చెబుతున్నారా ? నేను చెయ్యి ఊరుకోక రాశాను. పోనివ్వండి. నన్ను మీరు సీరియస్‌గా తీసుకుంటే డిజప్పాయింటవుతారు" అన్నది సరస్వతి.

"ఊరికే విషయం చెప్పాను. అందమైన హీరోయిన్ లేకుండా నేను కథ రాయలేదన్నది అబద్ధం కాదుగద ? అట్లా ఎందుకు చేస్తున్నానాని ఆలోచిస్తున్నాను. కారణం మంచిదైతే నా పద్ధతి మార్చు

● పల్లెటూరి రోడ్డుమీద ఒక చిన్నకారు ఆగివుంది. దారేపోతున్న ఒక గాడిద దానికేసి ఆశ్చర్యంగా చూసి చూసి అడిగింది : "నువ్వెవరు?" అని.

"నన్ను ఫియట్ అంటారు" అంది గర్వంగా చిన్నకారు. "నువ్వెవరు ?"

గాడిద అటూ ఇటూ చూసి మెల్లిగా "నేను గుర్రాన్ని" అంది.

కోను. మంచిది కాకపోతే తప్పక మార్చు కుంటాను. ఈవిషయం నా దృష్టికి తెచ్చి నందుకు నేను మిమ్మల్ని థాంక్ చెయ్యాలి."

"లోకంలో లేని విషయం మీరు చెయ్యటంలేదు. ఈనాటి సమాజంలో ప్రయోజకుడైన మగవాడంటే ఆర్జించగలవాడు. ప్రయోజకురాలంటే అందంగావుండే ఆడది. నే చెప్పేదీ, అందం కాకపోతే దాని స్థానంలో ఇంకో క్వాలిటీ వస్తుంది. ఏప్రత్యేకతా లేని వాళ్ళకు కళలో స్థానం ఉండటం కష్టం. వాళ్ళలో గొప్పతనం వుండాలి లేదా వాళ్ళు ఒక గొప్పపని చెయ్యాలి. మామూలు మనుషులు ఎక్స్ట్రాలుగా కూడా పనికి రారు"

కాఫీ తాగేసి కప్పు కిందపెడుతూ కనకం "నా హీరోయిన్ లందరూ అందంగానే ఎందుకుండాలి? వాళ్ళలో ఇంకో గొప్ప తనం ఎందుకుండరాదూ? గొప్ప ఆటగత్తో, పాటగత్తో" అంటూ ఆలోచనలో పడ్డాడు.

"మన తెలుగు కథల్లో వృత్తివిద్యలుగల ఆడవాళ్ళు హీరోయిన్‌లుగా పనికి రారేమో. ఈ నిర్బంధం మగవాళ్ళకు లేదు. మీ హీరోలు చూడండి— వాళ్ళలో అందం అంతగా లేనివాళ్ళుకూడా వున్నారు .... చూశారా? మళ్ళా వాగేస్తున్నాను నన్ను దయచేసి మీరు సీరియస్‌గా తీసుకోకండి."

"నిజం నాకు కాంప్లిమెంటరీగా ఉండా లని నాకు లేదు. నిజమైతే నాకు అనుకూలంగా వున్న విషయమైనా వింటాను. నే నేమనుకుని పోతానో అని నోరుకట్టేసు కోవద్దు" అన్నాడు కనకం.

లోపలినుంచి ఫైటర్ విమానాలల్లే పందెం వేసుకుని పరుగెత్తుకుంటూ పిల్లలిద్దరూ వచ్చి సరస్వతిమీద పడ్డారు. ఇద్దరి చేతులూ మూతులూ తడిగా వున్నాయి. అప్పుడే అన్నం తిన్నట్టున్నారు. సరస్వతి పమిట చెంగు చెరొక మూలా పట్టుకుని మూతులు తుడుచుకున్నారు.

ప్రపంచంలో అమ్మకన్న అందగత్తె ఉండదుట. ఈ ఇద్దరుపిల్లల్నీ అడిగితే ప్రపంచంలోకల్లా సరస్వతే అందగత్తె అంటారు కాబోలనుకున్నాడు కనకం పిల్లల చేష్టలు సూక్ష్మంగా గమనిస్తూ. వాళ్లు సరస్వతిమీదికి ఎక్కటానికి యత్నించారు. కొండలెక్కేవాళ్ళు దొరికిన రాళ్ళనూ, చెట్లనూ పట్టుకున్నట్టు ఆమె బుజాలూ, జుట్టూ తలా ఉపయోగించుకున్నారు.

సరస్వతి వాళ్ళను చెరొక దెబ్బవేసిన తరవాత కుదురుగా కూచున్నారు.

"అమ్మా, నాన్నా ఊరికెళ్ళి పొయ్యే దెప్పుడు?" అని అడిగింది ఆడపిల్ల.

"ఏమో, ఏం తొందర?" అని సరస్వతి అడిగింది.

నాకు రైలెక్కా లనుంది," అన్నాడు కుర్రాడు.


నువ్వు వెళ్ళనంటివే?" అని సరస్వతి అన్నది.

"మనం రైలెక్కి ఇంకో వూరు పోదాం అంతగా అయితే," అన్నది ఆడపిల్ల.

"కాదు. అందరం కలిసి పోదాం. నువ్వు కూడారా!" అంటూ కుర్రాడు, అప్పుడే బయలుదేరే వాడల్లే సరస్వతిని చెయ్యి పట్టుకు గుంజ నారంభించాడు.

"నీకు వెళ్ళాలనుంటే అమ్మతో నాన్నతో నువ్వెళ్ళు. నేనూ, అత్తా ఇక్కడే ఉంటాం హాయిగా!" అన్నది పిల్ల.

కొంచెంసేపు కూచుని కనకం వస్తానని సరస్వతికి చెప్పి బయలుదేరాడు.



7

కనకానికి కొన్ని రకాల సన్నివేశాలు సరిపడవు. వాటిని తప్పించుకుని తిరగటం అలవాటు చేసుకున్నాడు. పెళ్ళిళ్ళ అప్పగింతలు చిన్నతనంలోనే అతనికి భయంకర మనిపించింది. వేదాంతులు చెప్పినట్టు అన్ని బంధాలూ బాధాకారమైనవే. కాని ఆ బంధాల్లోనే మానవులకు తృప్తి, ఆనందమూ ఉండటంచేత మనుషులు వాటిని తెంచుకోరు. తల్లీ-బిడ్డలూ, భార్యా-భర్తా-ఈ బంధాలు సాహిత్యంలోనూ, సినిమాల్లోనూ మరీ గాఢంగా చూపిస్తారు. అందుచేత వాటి వల్ల కలిగే బాధ మరింత దుర్భరంగా ఉంటుంది. జీవితంలో ఈ బంధాలు మిశ్రమంగా వుంటాయి. కూతురి అప్పగింతలకు బావురుమని ఏడిచే తల్లి కూతురిని అస్తమానమూ ముద్దు చెయ్యలేదనీ, ఎప్పుడో ఒక ప్పుడు, ఎందుకో అందుకు పెట్టవలసిన శాపనార్థాలుపెట్టి వుంటుందని మనం

ఊహించవచ్చు. అట్లాగే భర్త పోతే ఏడిచే భార్య భర్తే లోకంగా జీవించలేదని అనుకోవచ్చు. అయినాకూడా ఈ బాధలు దుర్భరమైనవి. ఇటువంటి బాధలు ఎరగకుండా దాటిపోయే వాళ్ళే నిజమైన అదృష్టవంతులని అతనికి గట్టి నమ్మకం.

అటువంటప్పుడు అతను, సూర్యనారాయణ భార్యాబిడ్డలతో రైలెక్కుతుంటే సాగనంపటానికి వెళ్ళకుండా ఉండవలిసింది. సూర్యనారాయణ కూతురు అంత ఏడుపు ఏడుస్తుందని అతనికి ముందుగా ఏం తెలుసు ! ఆ పిల్ల సరస్వతిని వెనకవేసుకుని వెళ్ళనంటే వెళ్ళనన్నది.

"శలవు లివ్వగానే నేనూ వస్తానే. పిచ్చిదానా? ముందుగా వెళ్ళి నువు ఆ వూరంతా చూడు. నేను వచ్చాక నాక్కూడా చూపిద్దువుగాని !" అని సరస్వతి ఆ పిల్లను సమదాయించ యత్నించింది.

"నువు అబద్ధం ఆడుతున్నావు ! నువు రావు !" అన్నదాపిల్ల.

ఆ పిల్ల పట్టుదల సరస్వతిని ఎంత బాధిస్తున్నదీ కనకానికి అర్థమయింది. సరస్వతి తన వికారాలను పైకి ఏ మాత్రమూ కనబరిచే మనిషి కాదుకూడానూ. "రైలు త్వరగా బయలుదేర గూడదా ?" అనుకున్నాడు కనకం—సరస్వతి కోసం.

చివరకు రైలు వెళ్ళిపోయింది. సూర్యనారాయణ పిల్ల లిద్దరూ కిటికీదగ్గిర కూచుని సరస్వతికేసి చాలా సేపు చేతులూపారు. సరస్వతి చేతిలో రుమాలు ఎత్తిపట్టుకుని ఊపింది. చిట్ట చివరకు సరస్వతి. తానూ వెనక్కు తిరిగి నప్పుడు కనకానికి కొ౦క పెద్ద ధర్మ సందేహం పట్టుకున్నది. ఈ ఆపేక్షలు అనివార్యమా? ఆ పిల్ల సరస్వతిని వాటేసుకుని ఏడ్చినప్పుడు, తన నరాలన్నీ బిగదీసుకుపోయి ఉన్నప్పు డతనికి ఈ తాత్విక దృష్టి కలగలేదు. ఆపేక్షలూ, బాధలూకూడా అనివార్యాలే అనిపించాయి. వాటిని అనుభవించక తప్పేది లేదనిపించింది. ఇప్పు డతని వెంట తల వంచుకుని నడుస్తున్న సరస్వతి మొహాన్ని పక్కగా చూసి అతను, "పిల్లల్ని తెగమాలిమిచేసి తాను బాధపడి వాళ్ళను బాధ పెట్టింది. ప్రేమలో క్రౌర్యం ఉంది........కాని ఈ మనిషి క్రూరమైనదంటే ఎవరూ నమ్మరు !" అనుకున్నాడు.

కనకానికి ఇంకొక వైపరీత్యం స్ఫురించింది—ప్రేమలో విశ్వాసం ఉన్నవాడతను, లేని మనిషి సరస్వతి. తమ పాత్రలు ఎప్పుడు మార్పు చెందినట్లు? నిజానికి తాను ప్రేమ అనుకున్నది స్త్రీ పురుష ప్రణయ ప్రేమ. సరస్వతికి అందులో నమ్మకంలేదు. కాని ఆమెకు ఇతర ప్రేమలలో నమ్మకం ఉన్నట్టున్నది. తాను వాటినుంచి ఏనాడో విముక్తి పొందాడు. కానైతే సరస్వతి ఉన్న పరిస్థితిలో ఒక్కక్షణం కూడా సూర్యనారాయణ ఇంట ఉండడు.

"ఇప్పుడెక్కడికి ? ఇంటికేనా ?" అని అడిగాడు కనకం.

"ఎక్కడికి వెళ్ళినా ఫరవాలేదు ఇంకా రెండు రోజుల వ్యవధి ఉంది ఇల్లు ఖాళీ చెయ్యటానికి. వై డబ్ల్యూ సీ ఏ కు పోదామా అనుకుంటున్నాను."

"ఇంటికి వెళ్ళితే మాత్రం ఏముంది ? బావురుమంటుంది. మా ఇంటికి రాగూడదూ నేను మీ యింటి కిన్నిసార్లొచ్చాను. మీరు మా యింటికి రాలేదు.

"పోదాం పదండి."

ఇద్దరూ సెంట్రల్ నుంచి టాక్సీలో బయలుదేరారు.

"ఆ పిల్లల్ని అంతగా ముద్దు చెయ్యకుండా ఉండవలిసిందేమో ?" అన్నాడు కనకం.

"పిల్లలకి ఆహారం ఎంత అవసరమో ఆపేక్షలంత అవసరం. మా వదినెకు చేతకాదు. మా అన్నయ్యకి బిడియం. మరీ గోపాలుగాణ్ణి ఇద్దరూ వదిలేసి ఊరుకున్నారు. మా వదినెకు పిల్లల ఉచ్చాం దొడ్డి అంటేనే పడదు. ఎక్కడి కన్నా బయలుదేరేటప్పుడు పిల్లల నెత్తుకుంటే చీరె నలుగుతుందని గునిసేది. మా అన్నయ్య ఎప్పుడన్నా పిల్లల్ని దగ్గిరకి తీస్తే, వాళ్ళను దిక్కుమాలిన అలవాట్లన్నీ నేర్పి పాడు చెయ్యొద్దనేది. అది నా మీద విసురు !" అన్నది సరస్వతి.

"మా భవానీ ప్రసాదు పిల్లలు నాదగ్గిరకి ఎప్పుడూరారు. వాళ్ళు ఎవరి ఆపేక్షతో బతుకుతున్నారో తెలీదు." అన్నాడు కనకం.

భవానీ ప్రసాదు భార్య మందాకినీదేవి సరస్వతికిఆప్యాయంగా స్వాగత మిచ్చింది ఫ్రిజిడేర్ లోనుంచి రాస్ప్బెరీ జూస్ సీసా తీసి డ్రింకు తయారు చేసింది. బిస్కట్లు ప్లేట్లలో అమర్చింది. "సురేష్," 'కుమార్' అని పిలవగానే ఇద్దరు పిల్లలు, ఏడేళ్ళ వాడూ, అయిదేళ్ళవాడూ పైనుంచి దిగి వచ్చారు. కుమార్ కనకంకేసి చూసి ఒక పక్కన చిరునవ్వు నవ్వాడు.

కనకం మందాకినీ దేవికి సరస్వతి పరిస్థితిని సంగ్రహంగా చెప్పాడు.

"ఇంట్లో పిల్లలు లేకపోతే తోచదు. నాకలాగే వుంటుంది" అన్నదావిడ. కాని అది లాంఛనంగా అంటున్న మాటల్లేనే ధ్వనించింది.

సరస్వతి వేరే చోటు చూసుకోవటం గురించి ఆవిడ, "పఫో తేదీన మైసూరు బొంబాయి పోతున్నాం; రెండు నెల్ల దాకా రాం. మీ కభ్యంతరం లేకపోతే మీరిక్కడే ఉండొచ్చు. పనిమనుషు లిద్దరూ ఉంటారు. ఏమీ ఇబ్బందీ వుండదు" అన్నది.

"ఎందుకులెండి ? నేను ఈ నెలాఖరు లోపుగానే ఖాళీచెయ్యాలి. మధ్యలో పది రోజులు ఎక్కడుంటానూ ?" అన్నది సరస్వతి.

మందాకినీదేవి నవ్వి "ఇల్లు పెద్దదేలెండి. మేముండగానే మీరుండవచ్చు. కనకం గారుంటున్నారు కాదా ? ఈ పక్క గదులాయనవి. ఆయన ఎప్పుడొచ్చేదీ, ఎప్పుడు పోయ్యేదీ కూడా మాకు తెలీదు. అలాగే మీక్కూడా ఎవరితోనూ సంబంధంలేకుండా రెండుగదులు ఏర్పాటు చెయ్యగలం. నా

ఉద్యోగంకోసం వచ్చినవాడితో మేనేజరు :—" మా ఆఫీసులో మీరు చెయ్యగల పనులేవీ లేవండి."
"అయితే నాకు మరీ మంచిది, ఉద్యోగమిప్పించండి"

ఊహించవచ్చు. అట్లాగే భర్త పోతే ఏడిచే భార్య భర్తే లోకంగా జీవించలేదని అనుకోవచ్చు. అయినాకూడా ఈ బాధలు దుర్భరమైనవి. ఇటువంటి బాధలు ఎరగకుండా దాటిపోయే వాళ్ళే నిజమైన అదృష్టవంతులని అతనికి గట్టి నమ్మకం.

అటువంటప్పుడు అతను, సూర్యనారాయణ భార్యాబిడ్డలతో రైలెక్కుతుంటే సాగనంపటానికి వెళ్ళకుండా ఉండవలిసింది. సూర్యనారాయణ కూతురు అంత ఏడుపు ఏడుస్తుందని అతనికి ముందుగా ఏం తెలుసు ! ఆ పిల్ల సరస్వతిని వెనకవేసుకుని వెళ్ళనంటే వెళ్ళనన్నది.

"శలవు లివ్వగానే నేనూ వస్తానే. పిచ్చిదానా? ముందుగా వెళ్ళి నువు ఆ వూరంతా చూడు. నేను వచ్చాక నాక్కూడా చూపిద్దువుగాని !" అని సరస్వతి ఆ పిల్లను సముదాయించ యత్నించింది.

"నువు అబద్ధం ఆడుతున్నావు ! నువు రావు !" అన్నదాపిల్ల.

ఆ పిల్ల పట్టుదల సరస్వతిని ఎంత బాధిస్తున్నదీ కనకానికి అర్థమయింది. సరస్వతి తన వికారాలను పైకి ఏ మాత్రమూ కనబరిచే మనిషి కాదుకూడానూ. "రైలు త్వరగా బయలుదేర గూడదా ?" అనుకున్నాడు కనకం—సరస్వతి కోసం.

చివరకు రైలు వెళ్ళిపోయింది. సూర్యనారాయణ పిల్లలిద్దరూ కిటికీదగ్గిర కూచుని సరస్వతికేసి చాలా సేపు చేతులూపారు. సరస్వతి చేతిలో రుమాలు ఎత్తిపట్టుకుని ఊపింది. చిట్ట చివరకు సరస్వతీ, తానూ వెనక్కు తిరిగి నప్పుడు కనకానికి కొత్త పెద్ద ధర్మ సందేహం పట్టుకున్నది. ఈ ఆపేక్షలు అనివార్యమా? ఆ పిల్ల సరస్వతిని వాటేసుకుని ఏడ్చినప్పుడు, తన నరాలన్నీ బిగదీసుకుపోయి ఉన్నప్పు డతనికి ఈ తాత్విక దృష్టి కలగలేదు. ఆపేక్షలూ, బాధలూకూడా అనివార్యాలే అనిపించాయి. వాటిని అనుభవించక తప్పేది లేదనిపించింది. ఇప్పు డతని వెంట తల వంచుకుని నడుస్తున్న సరస్వతి మొహాన్ని పక్కగా చూసి అతను, "పిల్లల్ని తెగమాలిమిచేసి తాను బాధపడి వాళ్ళను బాధ పెట్టింది. ప్రేమలో క్రౌర్యం ఉంది.........కాని ఈ మనిషి క్రూరమైనదంటే ఎవరూ నమ్మరు !" అనుకున్నాడు.

కనకానికి ఇంకొక వైపరీత్యం స్ఫురించింది—ప్రేమలో విశ్వాసం ఉన్నవాడతను, లేని మనిషి సరస్వతి. తమ పాత్రలు ఎప్పుడు మార్పు చెందినట్లు? నిజానికి తాను ప్రేమ అనుకున్నది స్త్రీ పురుష ప్రణయ ప్రేమ. సరస్వతికి అందులో నమ్మకంలేదు. కాని ఆమెకు ఇతర ప్రేమలలో నమ్మకం ఉన్నట్టున్నది. తాను వాటినుంచి ఏనాడో విముక్తి పొందాడు. కానైతే సరస్వతి ఉన్న పరిస్థితిలో ఒక్కక్షణం కూడా సూర్యనారాయణ ఇంట ఉండడు.

● ఉద్యోగంకోసం వచ్చినవాడితో మేనేజరు :—" మా ఆఫీసులో మీరు చెయ్యగల పనులేవీ లేవండీ."
"అయితే నాకు మరీ మంచిది, ఉద్యోగమిప్పించండి"

"ఇప్పుడెక్కడికి ? ఇంటికేనా ?" అని అడిగాడు కనకం.

"ఎక్కడికి వెళ్ళినా ఫరవాలేదు ఇంకా రెండు రోజుల వ్యవధి ఉంది ఇల్లు ఖాళీ చెయ్యటానికి. వైడబ్ల్యూ సీ ఏ కు పోదామా అనుకుంటున్నాను."

"ఇంటికి వెళ్ళితే మాత్రం ఏముంది ? బావురుమంటుంది. మా ఇంటికి రాగూడదూ నేను మీ యింటి కిన్నిసార్లొచ్చాను. మీరు మా యింటికి రాలేదు.

"పోదాం పదండి."

ఇద్దరూ సెంట్రల్ నుంచి టాక్సీలో బయలుదేరారు.

"ఆ పిల్లల్ని అంతగా ముద్దు చెయ్యకుండా ఉండవలిసిందేమో ?" అన్నాడు కనకం.

"పిల్లలకి ఆహారం ఎంత అవసరమో ఆపేక్షలంత అవసరం. మా వదినెకు చేతకాదు. మా అన్నయ్యకి బిడియం. మరీ గోపాలుగాణ్ణి ఇద్దరూ వదిలేసి ఊరుకున్నారు. మా వదినెకు పిల్లల ఉచ్చాం, దొడ్డి అంటేనే పడదు. ఎక్కడి కన్నా బయలుదేరేటప్పుడు పిల్లల నెత్తుకుంటే చీరె నలుగుతుందని గునిసేది. మా అన్నయ్య ఎప్పుడన్నా పిల్లల్ని దగ్గిరకి తీస్తే, వాళ్ళను దిక్కుమాలిన అలవాట్లన్నీ నేర్పి పాడు చెయ్యొద్దనేది. అది నా మీద విసురు !" అన్నది సరస్వతి.

"మా భవానీ ప్రసాదు పిల్లలు నాదగ్గిరకి ఎప్పుడూరారు, వాళ్ళు ఎవరి ఆపేక్షతో బతుకుతున్నారో తెలీదు." అన్నాడు కనకం.

భవానీ ప్రసాదు భార్య మందాకినీదేవి సరస్వతికిఆప్యాయంగా స్వాగత మిచ్చింది ఫ్రిజిడేర్‌లోనుంచి రాస్ప్‌బెరీ జూస్ సీసా తీసి డ్రింకు తయారు చేసింది, బిస్కట్లు ప్లేట్లలో అమర్చింది. "సురేష్," 'కుమార్' అని పిలవగానే ఇద్దరు పిల్లలు, ఏడేళ్ళ వాడూ, అయిదేళ్ళవాడూ పైనుంచి దిగి వచ్చారు. కుమార్ కనకంకేసి చూసి ఒక పక్కన చిరునవ్వు నవ్వాడు.

కనకం మందాకినీ దేవికి సరస్వతి పరిస్థితిని సంగ్రహంగా చెప్పాడు.

"ఇంట్లో పిల్లలు లేకపోతే తోచదు. నాకలాగే వుంటుంది" అన్నదావిడ. కాని అది లాంఛనంగా అంటున్న మాటల్లానే ధ్వనించింది.

సరస్వతి వేరే చోటు చూసుకోవటం గురించి ఆవిడ, "పళ్ళో తేదీన మేం బొంబాయి పోతున్నాం; రెండు నెల్ల దాకా రాం. మీ కభ్యంతరం లేకపోతే మీ రిక్కడే ఉండొచ్చు. పనిమనుషు లిద్దరూ ఉంటారు. ఏమీ ఇబ్బందీ వుండదు" అన్నది.

"ఎందుకులెండి ? నేను ఈ నెలాఖరు లోపుగానే ఖాళీచెయ్యాలి. మధ్యలో పది రోజులు ఎక్కడుంటానూ ?" అన్నది సరస్వతి.

మందాకినీదేవి నవ్వి "ఇల్లు పెద్దదేలెండి. మేముండగానే మీరుండవచ్చు. కనకం గారుంటున్నారు కారా ? ఈ పక్క గదులాయనవి. ఆయన ఎప్పుడొచ్చేదీ, ఎప్పుడు పోయ్యేదీ కూడా మాకు తెలీదు. అలాగే మీక్కూడా ఎవరితోనూ సంబంధంలేకుండా రెండుగదులు ఏర్పాటు చెయ్యగలం. నా

పెళ్ళి అయేనాటికి ఈ ఇంటో చిన్నా పెద్దా కలిసి పదిహేనుమంది ఉండేవాళ్ళు. అప్పుడిల్లు కళ కళ లాడేది. ఇప్పుడంటే బిక్కు బిక్కు మంటున్నదిగాని" అన్నది.

సరస్వతి తనకేసి చూస్తుందేమో, సరేననమని సంజ్ఞ చేద్దామనుకున్నాడు కనకం. కాని సరస్వతి నేలకేసీ, మందాకినికేసీ మాత్రమే చూస్తున్నది. మందాకిని అదొక రకం మనిషి. సరస్వతి తమఇంటికి రాకపోయినా బాధపడదుగాని, వస్తావని అనకపోతే బాధపడుతోంది. వాళ్ళవన్నీ అదో తరహా మర్యాదలు. ఆవిడ సరస్వతికి చేసే మర్యాదలన్నీ పరోక్షంగా కనకానికే — అతనిమీద తమకుగల మమత్వాన్ని సరస్వతికి తెలియబరచటానికే. సరస్వతిని తమ ఇంటికివచ్చి వుండమనటం కూడా అటువంటిదే. "మీఇద్దరూ స్నేహితులు గదా ? ఒకేచోట వుండటం మీకు బాగుండేపక్షంలో ఆ అవకాశం నే నిస్తాను" అని మందాకిని మాటల అంతరార్థం. సరస్వతి కూడా తమ అంతరంగికులలో చేరాక ఆమెవెంట వచ్చే వారికి ఇలాటి సత్కారాలే జరుగుతాయి. వాళ్ళ ప్రపంచం విశాలంగా విస్తరిస్తుంది.

"థాంక్స్. చూద్దాంలెండి. ఇవాళ నేనా విషయం ఆలోచించే స్థితిలో లేను" అన్నది సరస్వతి.

"నాకుతెలుసు. మీరు పిల్లల్ని మిస్ చేస్తున్నారు. నేనైనా అంతే" అన్నది మందాకిని.

8

"ఇదా మీగది ?" అన్నది సరస్వతి కనకం ఉండేగదిని కలయజూస్తూ "పెద్దదే. బాగానే అరేంజి చేసుకున్నారు"

"ఆ తలుపు వెనకే బాత్‌రూం. ఈ తలుపువెనక చిన్న వరండా ఉంది"

సరస్వతి పుస్తకాల రాక్ దగ్గిరికివెళ్ళి అతను చదివే పుస్తకాలేవో పరీక్షించింది. వాటిలో ఒకటీ ఆమె చదవలేదు. సరికొత్త రచయితలవై ఉండాలి. ఖరీదైనవి కూడాను. ఒకటి రెండిటి అట్టలు తెరిచి చూస్తే వాటిమీద కనకం పేరు లేదు. ఇంకెవరెవరి పేర్లో ఉన్నాయి.

"అవన్నీ స్నేహితులిచ్చినవే. నేనై పుస్తకాలు సామాన్యంగా కొనను"

"తెలుగు పుస్తకాలేమీ ఉన్నట్టు లేదే ?"

"ఇంటర్నేషనలిజం నుంచి నేషనలిజంకు రావటం వెనకడుగేమో ?" సరస్వతి చివ్వింది. ఆమె కళ్ళు బల్లమీదవున్న కాగితాల బొత్తిమీద పడాయి. "కొత్త కథ ఏదో రాస్తున్నట్టున్నారే. చూడవచ్చా ?"

"పూర్తి కాలేదు. పూర్తికాగానే ముందు మీరే చూడాలి. ఇది మన ఛాలెంజి కథ."

సరస్వతి కాగితాల బొత్తి తీసి మొదటి పేజీకోసం వెతికి "'ఆమె అనాకారిది.' ఓ అనాకారి హీరోయిన్ కథా? తప్పక చదువుతాను. ఇంకా రాయవలసింది చాలాఉందా?" అని అడిగింది.

"లేదు. కొంచెమే. ముగింపు కోసం ఆలోచిస్తున్నాను.

"అయితే చదివేస్తాను ?" అన్నది సరస్వతి.

"చదవండి. చదివి ముగింపు చెబితే చాలా సంతోషిస్తాను. అప్పుడిది మీరు కోరిన కథేకాక మీకునచ్చిన కథకూడా అవుతుంది."

సరస్వతి చదవటం ఆరంభించిన క్షణం నుంచీ కనకం రిజల్ట్స్ కోసం ఎదురుచూసే విద్యార్థిలాగా అయిపోయాడు. ఆమె మొహాన కలిగే ప్రతి సున్నితమైన మార్పూ అతని తలలో మీటరు ఆడిస్తున్నది. ఒకసారి ఆమె మొహం చిట్లించేది. ఇంకోసారి చిరునవ్వు నవ్వబోతున్నట్టు కనబడేది.

కథలో పెద్ద విశేషమేమీలేదు. ఇద్దరు స్నేహితురాళ్ళు విప్రనారాయణ సినిమా చూసి వచ్చి, దేవదేవి నిజంగా అందగత్తె కావాలా అని చర్చించుకుంటారు. ఒంటరిగా దొరికిన మగవాణ్ణి ఎంత అనాకారి ఆడదైనా చెడగొట్టవచ్చు నంటుంది ఒకతె. ఆ తరవాత ఆ పిల్లా, అందగాడైనా హీరో ఒకచోట ఏకాంతంగా తటస్థ పడతారు. వాళ్ళిద్దరూ నిర్జనమైనచోట ఏకాంతంగా చేరగలందులకు కనకం ఒకరైలు ప్రమాదమూ, ఒక ఉప్పెనా సృష్టించాడు. ఆ అనాకారిదాన్ని వారం రోజులపాటు "రెసిస్ట్" చేసిన హీరో ఒకరాత్రి రెసిస్ట్ చెయ్యలేక పోతాడు. అతను హీరోయిన్‌ని ఆలింగనం చేసుకుని. "ఏమిటో అనుకున్నాను. నీలో ఎంత ఆకర్షణ ఉందీ!" అంటాడు. అక్కడ కథ ఆగిపోయింది.

చివరి వాక్యం చదివి సరస్వతి కనకంకేసి ప్రశ్నార్థకంగా చూసింది.

"చదవటం పూర్తి అయిందా ?" అన్నాడతను.

"అయింది. మీ హీరోయిన్ — ఆఫ్టరాల్ — ఆకర్షణ గలదిగానే కనిపిస్తుంది ?" అన్నది.

"లేదే ?"

"మీ హీరో అలా అంటాడేం ?"

"అతను చెప్పేది అందంగురించే అని ఎందుకనుకోవాలి ?" అన్నాడు కనకం.


సరస్వతి మాట్లాడలేదు. మాట్లాడే పక్షంలో ఆమె "ఇంకే ఆకర్షణ ?" అని అడగాలి. అడిగితే బహుశా కనకం చెప్పలేడు. అందుకే ఆమె అడగలేదు.

"ఇంతకీ కథ ఎట్లా ముగిస్తే బాగుంటుందంటారు ?" అన్నాడు కనకం.

"మీ హీరోయిన్ పుస్తకాలు చదువుకున్నదైతే 'ఇది ప్రేమేనా? నన్ను పెళ్ళాడే ఉద్దేశం మీకున్నదా ?' అంటుంది. తన సుఖమే కోరుకున్నదైతే, మీ సుఖం కోసం ప్రాణాలైనా అర్పిస్తాను. అంటుంది. పెడసరం మనిషైతే 'మీరింకా పెద్దమనిషి అనుకున్నాను. మీరూ అందరు మొగాళ్ళంటి వారేనే !' అంటుంది. వెకిలిదైతే, 'ఇదెప్పట్నుంచీ ?' అంటుంది—"

కనకం సరస్వతికేసి కళ్ళు పెద్దవిచేసి

● మంగలిషాపు యజమాని కొత్తగా పనిలో చేరిన వాడితో :
"అడుగో ఎవడో గడ్డానికొస్తున్నాడు."
"ఆయనతో మొదలెడతాను పని"
"జాగర్త ! చెయ్యి కోసుకునేవు"



చూశాడు. సరస్వతికి ఇంత లోకానుభవం ఎట్లా వచ్చింది ? ఈమె ఎటువంటి మనిషి?

సరస్వతి అతన్ని చూసి విరగబడి నవ్వుతూ "ఎందు కాశ్చర్యపడతారు? మొదటివి పుస్తకాలలో చదివినవి, చివరవి నా చెవులారా గోడవతలి నుంచి విన్నవీనూ " అన్నది.

"నా కథ మీకు నచ్చలేదన్నమాట ?"

"నా మాటకేమిటి ? మీకు నచ్చిందా?"

"లేదు. నాకు అసహ్యం వేసింది. పళ్ళు బిగువున రానుకుంటూ వచ్చాను"

"పూర్తి చెయ్యండి. ఇటువంటి కథలు నచ్చేవాళ్ళున్నారు. ఎటువంటి కథలైనా నచ్చేవాళ్ళున్నారు. చచ్చు కథ అనేది లేదు" అన్నది సరస్వతి.

కనకానికి ఒళ్ళంతా కారం రాచినట్టయింది. అతను పాపం ! తనకీర్తిని తెగ మోసుకు తిరిగేవాడు కాడు. తెలుగు దేశంలో తన కన్న బాగారాసే వాళ్ళెందరున్నారో. తన కన్న తక్కువగా రాసేవాళ్ళెందరున్నారో అంచనాలు కట్టటం అతనికి అలవాటు లేదు. సాధారణంగా తెలుగు కథలు చదివేవాడు కాడు—వాటి ప్రభావం తనపైన పడుతుందేమోనని భయం.

అయినా అతను కొంత ఆత్మ సంతృప్తితో ఉంటూ వచ్చాడు. సరస్వతి అడుగడుగునా అతన్ని నిరుత్సాహ పరుస్తూనే వచ్చింది. తనమీద ఆమె కెందుకు పగ ? తన కథల్ని. శస్త్ర చికిత్స చేసేటప్పుడు తప్ప మిగతా సమయాలలో ఈ పగ చూపదేం ?

క్షణాలమీద అతని బుర్ర సుడిగుండంలా అయిపోయింది. అతను తనకే ఆశ్చర్యం కలిగేటట్టుగా సరస్వతిని చప్పున దగ్గిరికి లాక్కుని ముద్దుపెట్టుకున్నాడు.

సరస్వతి తూలినమనిషి తూకం నిలబెట్టుకోవటానికి తన్నుకున్నట్టు తన్నుకుని అతని చేతులను తోసేసి వినబడీ వినబడకుండా "థాంక్స్ !" అని బయటికి వెళ్ళిపోయింది.

తన హీరోయిన్‌ను వెటకారం చేసిన సరస్వతి అదే పరిస్థితులలో ఏం చేస్తుందో తెలుసుకోవటం కనకం ఉద్దేశంఅయితే ఆ ఉద్దేశం సఫలమయింది.... తన హీరోయిన్ శారదకాక సరస్వతి అయితే-రెంటికీ ఒకటే అర్థం. హీరోతో "థాంక్స్!" అంటుందన్న మాట !

కనకం బల్ల దగ్గిరికి వెళ్ళి తన కథ కాగితాలన్నీ తెరిచి. వణుకుతున్న చేత్తో. వంకర టింకర అక్షరాలతో. "థాంక్స్!" అన్నది శారద అని రాసి కింద డాష్ గీసేశాడు.

9

"నన్నడిగితే కనకశ్రీ రాసిన కథలన్నిటిలోకీ బెస్ట్! లవాన్ సోమర్సెట్ మామ్ రాయదగిన కథ. చివర ఆట్విస్టు! రిమార్కబుల్ !"

"కథ బాగానే ఉందిగాని. ఎక్కడో చదివినట్టుందోయ్ ?"

"పోనిస్తూ—బూర్జువాస్టఫ్ ! జీవితాన్ని వొదిలేసి ఎక్కడికో పలాయనం చేసే కథలంటే నాకు చెడ్డమంట."

"నాన్సెన్స్ ! నువ్వు ఎక్కడికి పలాయనం చేసినా జీవితం నిన్ను వదలదనేది ఆ కథ నిరూపిస్తుంది. అది సింబాలికల్ స్టోరీ ! ఆ అనాకారి మనిషి జీవితం. దానిమీద ఎంత రోత ఉన్నా జీవితేచ్ఛ నిన్ను దానికేసి లాగుతుంది. ఆ భ్రమనుంచి తప్పించుకోలేవు. ఇది మాస్టర్ పీస్. నువు లక్ష చెప్పు."

ఆ హైదరాబాదు హోటల్లోకి అంతకు మునుపే వచ్చిన కనకం పక్క టేబిల్ దగ్గిరఉన్న కుర్రాళ్లు తన సరికొత్త కథ గురించి చర్చించటం విని కంగారు పడ్డాడు. మనుషులు కథలను గురించి ఆలోచిస్తారని అతనికి తెలుసు. వాళ్ళ చర్చలు కథకులు వినే అవకాశం ఉంటుందని అతను కలలో కూడా అనుకోలేదు. ఆసీసం అతని కెన్నడూ అనుభవం కాలేదు. తాను ఫలానా అని ఆ మాట్లాడే వాళ్ళకి తెలీదు. తెలిస్తే తనను విమర్శించే వాళ్ళు, సమర్థించే వాళ్ళు కూడా కాస్త జోరు తగ్గించి ఉందురేమో.

భవానీ ప్రసాదు పక్కబల్లవద్ద జరిగే సంభాషణ విన్నట్టులేదు. విన్నా అతనికి అర్థంకాలేదో. ఈ హైదరాబాదు ప్రయాణం కేవలమూ కనకం కోసమే భవాని పెట్టాడు. కనకానికి పట్నంలో ఉండటం అసంభవమయింది. తాను సరస్వతిపట్ల చాలా తేలిక మనిషిలాగా ప్రవర్తించాడు. అతని అసలు స్వరూపం ఇంకెవరికీ తెలియకపోయినా

దాగుడు మూతలు

రావణుడు, కుంభకర్ణుడు. ఖరుడు, దూషణుడు, విద్యుజ్జిహ్వుడు వాళ్ళు చిన్నతనంలో ఒకసారి విభీషణుడితో దాగుడుమూతలాడుతున్నారు. విభీషణుడికి వాళ్ళకోసం వెతికి, వెతికి విసుగు పుట్టింది. చివరికి "దాగుడుమూతలంటే ఎక్కడన్నా దాక్కోవాలిగాని, ఇలా నిజంగా మాయమైపోతే నే నసలు ఆడను" అన్నాడు.

సరస్వతికి తెలుసు. ఎట్లా ఆమె మొహం చూడటం ?

కనకం పశ్చాత్తాపం వెంటనే ప్రారంభం కాలేదు. ఆ దిక్కుమాలిన కథను పత్రికకు పంపిన తరవాత ఆరంభమయింది. తన భార్యా పిల్లలూ ప్లేనులో బొంబాయి వచ్చే ఏర్పాటు చేసి భవానీప్రసాదు కనకంతో కారులో హైదరాబాదు వచ్చాడు. తీరా వచ్చినాక భవానీప్రసాదుకు హైదరాబాదులో ఏవో పని తగలనే తగిలింది. వాళ్ళు వారం రోజుల నుంచీ హైదరాబాదులోనే ఉన్నారు.

మానవజన్మ అన్నాక అందరూ ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సిగ్గుపడే పని చేస్తారు. కనకం జీవితంలోనే దరిను సంఘటనలున్నాయి — జ్ఞాపకం రాగానే తనమీద తనకే అసహ్యం వేసే పనులు. సరస్వతిని మొదటి రోజునే పలకరించినప్పుడు తాను అతితెలివిగా అన్నమాట వాటిలో ఒకటి. అటువంటి సంఘటనలను మనసు మరిచి పోవటానికి ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నంలో ఆ సంఘటనతోబాటు దానికి సంబంధించిన మనుషులను కూడా మరవ యత్నిస్తుంది. అయితే కనకానికి సరస్వతి మరుపురాలేదు.

ఘోరమేమిటంటే తాను ఆమెను ముద్దు పెట్టుకోవడం మరవరాని అనుభవం అయి కూర్చుంది. దానికి కారణం చచ్చినా తెలియడంలేదు. సుందరితో అనుభవం జ్ఞాపకం రాదేం ? ఇటువంటి వాటికి కారణాలు వెతకటం వృథా. మనిషి స్వభావపు లోతుల్లోకి పోతే హేతువాదం పని చెయ్యదు.

క్షమాపణ చెబుతూ సరస్వతికి ఒక ఉత్తరం రాద్దామని కనకం పది సార్లయినా ప్రారంభించాడు. కాని ఒక్కసారీ ఉత్తరం పూర్తిచెయ్యలేదు. ఒకసారి. "నా మనసులో ఎక్కడో నీ మీద ప్రేమ ఉన్నదనుకుంటాను. ఈ మాట నీవు విశ్వసించాలనికాదు. నేనే పూర్తిగా నమ్మలేనిమాట. నిన్ను నమ్మమని ఎలా అడగను" అని కూడా రాశాడు. ఇంకో ఉత్తరంలో, "శ్రీ సూర్యనారాయణ గారి ఇంటి ఎడ్రసు తెలిస్తే వెళ్ళి చూసి వస్తాను ఆయన హైదరాబాదులో ఎక్కడ ఉన్నదీ నాకు తెలియదు." అని రాశాడు.

కాని ఒక్క ఉత్తరమూ పూర్తి కాలేదు పోస్టు అసలే కాలేదు. ....

ఇప్పుడీ హోటల్లో కూచుని తన కథ గురించి కుర్రాళ్ళు మాట్లాడుకునే మాటలు వింటుంటే సరస్వతి చేసిన ఎద్దేవా జ్ఞాపకం వచ్చింది. ఇటువంటి కథలు నచ్చేవాళ్ళుంటారని సరస్వతి అన్నది. తాను ఆ కథ అసహ్యంగా ఉందని సరస్వతి దగ్గిర ఒప్పుకున్నాడు. కాని దాన్ని ఎవరో తెగమెచ్చుకుంటుంటే కనకానికి సంతోషమే కలిగింది. ఇంకెవరో విమర్శిస్తూ అన్నమాటలు చెవిని పెట్ట బుద్ధికాలేదు.

హోటల్లో పనిముగించుకుని కనకమూ, భవానీప్రసాదూ కారులో బయలుదేరి రెండు ఫర్లాంగులు వెళ్ళారో లేదో కనకం, "కారాపు ! కారాపు !" అని కేకపెట్టాడు. వాళ్ళకారు ఒక సైకిల్ రిక్షాని దాటివచ్చింది. ఆ రిక్షాలో సూర్యనారాయణ ఉన్నాడు.

కనకం ఆగిన కారులోంచి దిగి, సమీపానికివచ్చిన సూర్యనారాయణతో, "వెదక బోయిన తీగె కాళ్ళకు తగిలింది. మీ ఎడ్రసు —" అని ఆగిపోయాడు. సూర్యనారాయణ పెద్ద ఆపదలో ఉన్నట్టుగా కనిపించాడు. మొహం పీకులాగా వుంది. హీనస్వరంతో "మీరా ?" అని ఊరుకున్నాడు.

"ఎక్కడికైనా తొందర పనిమీద వెళుతుంటే, మా కారుంది. రండి" అన్నాడు. కనకం.

సూర్యనారాయణ చప్పున దిగి రిక్షావాడికి డబ్బు లివ్వటానికి తొందరపడుతూ జేబులో చెయ్యిపెట్టాడు. కనకం రిక్షావాడికి చేతిలో ఒక అర్ధరూపాయపెట్టి, సూర్యనారాయణను కారులోకి ఎక్కించాడు.

"మా పిల్లకి బ్రెయిన్ ఫీవర్.... మెనింజైటిస్....హాస్పటల్‌లో నిన్ననే చేర్చాం" అన్నాడు సూర్యనారాయణ.

"హాస్పిటలుకు పోదామా ?" అన్నాడు కనకం.

"అవును. పోదాం. దగ్గిరే ఈ మలుపు తిరిగితే—"

వాళ్ళు హాస్పిటలుకు వెళ్ళిన అరగంటకు సూర్యనారాయణ కూతురు పోయింది. కనకం ఎందుకంతగా షాక్ అయినాడో భవానీప్రసాదుకూడా ఊహించలేకపోయినాడు. కనకం ఏడుపు మొహం పెట్టలేదన్నమాటేగాని అతని కళ్ళనిండా నీళ్ళు!....

"భవానీ, నేను వెంటనే పట్నం వెళ్లాలి" అన్నాడు కనకం ఆ సాయంకాలం హోటల్లో.

"నేను ?"

"నీ యిష్టం. నువు బొంబాయి వెళ్ళిపో."

"ఒక్కణ్ణేనా ?"

"అయామ్ సారీ, భవానీ నేను బొంబాయి రాలేను. సరస్వతికి ఎవరూ లేరు"

"సరస్వతి ?

"సూర్యనారాయణ సిస్టర్‌మీద బెంగపట్టుకుందేమిటి ?"

"నీకు చెప్పలేను. చెబితే అర్థం చేసుకోలేవు. ఈ పిల్ల చావు సరస్వతికి పెద్ద షాక్. ఆమె ఏ అఘాయిత్యమన్నా చెయ్యొచ్చు."

"సరే ఇద్దరం పోదాం పద."

మరో గంటకు వాళ్ళకారు హైదరాబాదు పరిసరాలు దాటింది.

10

సరస్వతి కాలేజీలో దొరికింది. అప్పటికే ఆమెకు టెలిగ్రాం అందింది. మనిషిని చూస్తే ఏదో దయ్యం పట్టిన దానల్లే ఉంది.

"నేను హైదరాబాదు నుంచే వస్తున్నాను ఈ ఘోరం జరిగేసరికి నేనక్కడే వున్నాను." అన్నాడు కనకం.

"నా మూలంగానే అది పోయింది.... దాన్ని చంపాను." అన్నది సరస్వతి మొహానికి చేతులడ్డం పెట్టుకుని

కనకం కంగారుగా చుట్టూ చూశాడు.

"ఇక్కడెందుకు ? మా యింటికిపోదాం రండి."

హిప్నొటైజు అయిన మనిషిలాగా సరస్వతి లేచి అతని వెంట వచ్చింది ఇద్దరూ కారు వెనకసీటులో కూచున్నారు అంతవాకా బలవంతాన అణిచిపెట్టుకున్న సరస్వతి దుఃఖం కట్టలు తెంచుకుని వచ్చింది. కనకం ఆమె చేతులు రెండూ తన కుడి చేతితో గట్టిగాపట్టుకుని ఎడమచేతి

ఆమె వీపు నిమిరాడు.

"టెర్రిబుల్ థింగ్! హారిబుల్! నేను హాస్పిటల్‌లోనే ఏడిచేవాణ్ని! దుఃఖం ఆగలా!....మీ రెంతబాధ పడతారో నాకు తెలుసు. వెంటనే కారులో బయలుదేరి వచ్చేశాం. భవానీ ప్రోగ్రామంతా పాడు చేశాను....ఇటువంటి బాధలు పంచుకునే వాళ్ళుండాలి."

కనకం అతికీ అతకకుండా చెప్పే మాటలు సరస్వతికి కొంత ఉపశాంతి కలిగించినట్లు కనబడ్డాయి. ఆమె చాలా ఆత్మనిగ్రహం గలది. టెలిగ్రాం అందినాక మూడుసార్లు బాత్‌రూమ్‌లోకి వెళ్ళి ఏడిచి, మొహం కడుక్కుని వచ్చిందట. అదృష్టవశాత్తూ క్లాసులేదు. క్లాసున్నా పిల్లలకు ఏదో పని కల్పించి తాను మెదలకుండా కూచోగలదే. ఆమెకు ఆగకుండా దుఃఖం వచ్చేసింది కనకాన్ని చూశాకనే;

వాళ్ళిద్దరినీ ఇంటిదగ్గిర దించి భవానీ ప్రసాదు కారు తీసుకుని ఎక్కడికో వెళ్ళిపోయాడు.

ఇద్దరూ కనకం గదిలో కూచున్నారు. సరస్వతి ఆ పిల్లను గురించి ఎన్నో విషయాలు జ్ఞాపకం తెచ్చుకుని చాలా సార్లు ఏడ్చింది. కనకం ఆమెను అంతగా ఓదార్చటానికి యత్నించలేదు. ఏడవటం తప్ప సరస్వతికి మరో బాధా నివారణోపాయం లేదు.

అతను రైలు స్టేషనులో జరిగిన సంగతులు జ్ఞాపకం చెయ్యగానే సరస్వతి వివశురాలై ఏడ్చింది. కనకం ఆమె ప్రక్కన కూచుని గట్టిగాపట్టుకుని. "అట్లా కుళ్ళిపోవద్దు. ఏం చేస్తాం? జీవితం చాలా క్రూరంగా ఉంటుంది. ఈ కష్టం ఇంతలో ఆరేదికాదు. ఏడవటానికి బోలెడంత టైముంది." అన్నాడు.

"నా గుండెలు మండిపోతున్నాయండీ, నా కోసం దిగులుపడే దానికి మెదడు చెడి ఉంటుంది. తనను చూడటానికి నేను రానని

కాలమానం

వింధ్యపర్వతాలలో ముగ్గురు ఋషులు తపస్సు చేసుకుంటున్నారు. ఒకరోజున వారుండే గుహముందునుంచి ఒక గుర్రం పరుగెత్తుకుంటూ పోయింది. ఆరునెల్ల తరువాత ఒక ఋషి "తెల్లగా బావుంది గుర్రం" అన్నాడు.

రెండేళ్ళ తరవాత రెండో ఋషి "అది తెల్లదెందుకయింది? గోధుమ రంగుది" అన్నాడు.

ఒక ఏడాది గడిచాక మూడో ఋషి లేచి "మీరిలా దెబ్బలాడుకునేట్టయితే నా తపస్సు సాగదు. నే పోతున్నాను" అని వెళ్ళి పోయాడు.



అది అప్పుడే చెప్పింది. పాపిష్టి దాన్ని వెధవ ఉద్యోగం కోసం పిల్లను పోగొట్టుకున్నాను. ఈ బాధతో ఎట్లా బతకటం?" అంటూ సరస్వతి మరింత ఏడ్చింది.

"అదే పొరపాటు. మెనింజెస్ ఎఫెక్ట్ కావటానికి ఆపేక్షలకూ ఏమీ సంబంధం లేదు."

ఆమెను ఆలోచించకుండా చెయ్యటానికి కనకం తడుముకోకుండా తనకు తెలిసిన విషాద గాథలన్నీ చెప్పుకుపోయాడు. ఆమె వింటున్నదా, లేదా అనికూడా చూడలేదు.

కొంచెం సేపటికి సరస్వతి కాస్త తేరుకున్నది.

"మీ భోజనం మాట?" అన్నాడు కనకం.

"నాకేమీ వద్దు. నేనేం తింటాను. గొంతులో ఈలావు వుండ!" అన్నది సరస్వతి.

కనకం నౌకరును కేకేసి కాఫీ తీసుకు రమ్మన్నాడు. వాడు తెచ్చిన కాఫీని సరస్వతి విషం దిగమింగినట్టు మింగింది.

చీకటిపడే సమయానికి కనకం దీపం వెలిగించాడు.

"ఇక నేను నా లాడ్జికి పోతాను." అన్నది సరస్వతి.

"లాడ్జిలో ఏముంది? ఇక్కడ అన్నీ జరిగి పోతాయి. స్నానం చెయ్యొచ్చు. భవానీ వచ్చాక మీ చీరెలూ అవీ తెచ్చిపెడతాడు. కాలేజీకి కూడా శలవు పెట్టండి. కొంపమునిగిపొయ్యేదేమీ లేదు."

"చాలా ఉపకారం చేశారు. నేనేమీ కాను. నన్ను వెళ్ళనివ్వండి."

"అందుకేనా హైదరాబాదునుంచి అడావుడిగా వచ్చాను."

సరస్వతి దీనంగా నవ్వి. "నేనేమీ అగాయిత్యం చెయ్యను లెండి. మీరు రాకముందు చాలా మోర్బిడ్‌గా ఉన్నాను గాని ఇప్పుడు లేను." అన్నది.

"ఒంటరిగా వుంటగానే మళ్ళీ మోర్బిడిటీ రావచ్చు. మీ రిక్కడ ఉండి పోవటానికేమీ మొహమాట పడక్కర్లేదు"


నౌకరు కారియర్‌లో భోజనం తెచ్చాడు. సరస్వతికి తిండి మింగుడు పడ లేదు. కొంచెం చారన్నం తిని వదిలేసింది. కనకం కూడా తిండి సరిగా తినలేక పోయినాడు.

ఆ రాత్రికి పడుకునేటందుకు భవానీ ప్రసాదు సరస్వతికి మంచమూ పక్కా ఇచ్చాడు. దీపం ఆర్పేసి ఎవరి పక్కమీద వారు పడుకున్నాక కనకం కన్ను మూయలేదు. సరస్వతి నిద్రపోయినట్టే కనిపించింది. కాని ఒక అరగంట అవతల ఆమె నిశ్శబ్దంగా ఏడుస్తున్నట్టు అతనికి పొడగట్టింది. అతను లేచివెళ్ళి ఆమె పక్కన పడుకుని తలా, వీపూ నిమిరాడు.

కొంతసేపటికి సరస్వతి శాంతించి "నాకీ సేవంతా ఎందుకు చేస్తున్నారు? ఇటువంటి ఋణాలు తీరటం చాలా కష్టం, నా బోటి దానికి అసలు చేతగాదు." అన్నది.

"అటువంటిదేమీలేదు. నా దికూడా మోడు బ్రతుకే. నాకే ఇటువంటి కష్టం వస్తే అర్థం చేసుకుని ఆదుకునే వాళ్ళుంటే వద్దంటానా?" అన్నాడు కనకం.

సరస్వతికి క్రమంగా నిద్రపట్టేసింది. కనకం చాలాసేపు నిద్రపోలేదు. ఆమె



ఉచ్ఛ్వాసనిశ్వాసాలు లెక్కపెడుతున్నవాడల్లే అయిపోయి. ఆమె దీర్ఘ నిశ్వాసం విడిచి నప్పుడల్లా వీపు నిమురుతూ వచ్చాడు. గాఢనిద్రలో సరస్వతి అతని డొక్కలోకి దూరింది. ఎప్పుడో చిన్ననాడు ఆ విధంగా ఎవరిడొక్కలోనో దూరిపడుకుని ఉంటుంది.

తాను సరస్వతికి తల్లి అయినట్టుగా తోచి తనకానికి నవ్వొచ్చింది. ●

దాశరధి  మధుమంజరి

ఇంద్రతులనుగూడ నీవు మోహింపజేతు,
వింక మాగతి చెప్పుట కేమిగలదు ?

అంచ నడకలదాని వీక్షించగానె
మంచి మామిడి పండ్లు నా మదిని మెరసె

వర్ష కాలమేగి బహుకాలమైనను
తరుణి కనులు వాన కురియుచుండె

మధువు కావలె ననెడి ఓ మాన్యులార !
మధువు త్రావిన పెదవులు మాకు పలయు

యౌవనమునందు నీవు నా కందబోవు,
పిదప నీవంది యందక భేదమేమి ?

విరహ రాత్రులు లెక్కించి విసిగి నాడ,
అంకెలైపోయె, లెక్కించుటనగ నెట్లు ?

ప్రేమ యననేమొ తెలియని వెర్రినేను,
గుండెలో మాత్రమేమియో గ్రుచ్చుకొనును

పెదవి తాంబూలమున ఎరుపెక్కెననెదు,
నీవు నా గుండె నెత్తురు త్రావినావు

దంతములు ముత్తెములటంచు తలచగలనె ?
కుత్తుకలు కోయ జాలెడి కత్తులోయి



చిత్రరంధుని

చైత్రయాత్ర

అందమైన చిత్రం "అనురాగం"

రామినీడు దర్శకత్వాన తయారైన సాంఘిక చిత్రం అనురూపావారి "అనురాగం" కథ ఇది : సంపన్న కుటుంబంలో పుట్టిన యువకుడు తన తండ్రి కంతగా యిష్టంలేకపోయినా ఒక బీద పిల్లను చేసుకుంటాడు. కొన్ని కారణాలవల్ల తన కళ్ళ ముందరే ఆ పిల్లను తన తండ్రి వెళ్ళగొడతాడు. తరువాత రెండవ పెళ్ళి చేస్తాడు. మొదటి భార్యకు పుట్టింట్లో కొడుకు పుడతాడు. రెండవ భార్యకు పిల్లలు కలగరు. మొదటి భార్య కొడుకంటే రెండవ భార్యకు తగని వాత్సల్యం. కాని ఆ కొడుక్కి తన తల్లి స్థానాన్ని అక్రమంగా ఆక్రమించిన సవతి తల్లిపై ద్వేషం. ఇదే కథ :

వాస్తవికతకు యెంతో దూరానున్న ఈ కథకు పంచప్రాణాలు పోసింది ముగ్గురి నటన, ఆత్రేయ కథనం, సంభాషణలు, రామినీడు దర్శకత్వం.నటన గురించి వ్రాసే ముందు ఒక మాట మనసులో వుంచుకోవాలి. బాగా నటించిన ఆ ముగ్గురిలో ఎవరి పేరు ముందు చెప్పినా, యెవరి పేరు వెనకేసినా అది ఒకరికి ప్రాముఖ్యమిచ్చి నట్టు, మరొకరిని వెనక్కి నెట్టినట్టే అవుతుంది. వారి వారి నటనలో యేమాత్రం వ్యత్యాసం వున్నా, అవి పాత్రల పరిధుల ననుసరించినవే. అయినా యేదో వొక వరుసలో వ్రాయాలి కాబట్టి ఈ వరుసలో వ్రాయడం జరిగింది.

గుమ్మడి ధరించిన పాత్ర మనస్తత్వం చిత్రమైనది. కొంత బలహీనమైనది. తాను ప్రేమించి చేసుకొన్న మొదటి భార్యను యింటినుంచి తండ్రి వెళ్ళగొట్టుతుంటే ప్రేమించిన వారిని మోసం చేసినందు కదే తగిన శిక్షని బలవంతంగా తనకు తానే నచ్చజెప్పుకుంటాడు. తరువాత తన రెండవ భార్య కొడుకు ప్రేమకోసం తల్లడిల్లి పోతుంటే నోరారా ఒక ఓదార్పు మాటయినా అనలేడు. ఎందుకు ? ఆమె బాధంటే జాలి లేకకాదు. తన గుండెల్లో వున్న బాధ యెక్కడ బయట పడుతుందోనన్న భయంతో. గుమ్మడి ఈ పాత్రను అత్యద్భుతంగా నిర్వహించారు. "మాయింటి మహలక్ష్మి" తరువాత అదే దర్శకునితో యిటువంటి పాత్ర చేయడాని కవకాశం గుమ్మడికి కలగడం ప్రథమంగా వారిరువురి అదృష్టం. ద్వితీయంగా ప్రేక్షకులది.

మోసగింపబడిన మొదటి భార్యగా, దగా చెందిన ప్రేయసిగా జి. వరలక్ష్మి ఆ పాత్ర

లో జీవించిందనటం ఆమె నటనా కౌశలాన్ని ఉత్ప్రేక్షించటం కాదు. కొంతవరకు ఉపేక్షించటమే. నిజ జీవితంలో కంఠంలో యెవరికీ బాధతో అన్ని సుఖాలు తిరగవు. కన్నుల్లో అన్ని కష్టాలు కరడుగట్టి కనిపించవు. పెదవులను అన్ని విధాల భయాలు, యెండిన ఆకుల్లాగ వణికించవు. కాని జీవితాన్నే సినిమా తీస్తే చూసే నాథుడుండడు. ఇక సినిమా నటనలో పరాకాష్ఠ నందుకోవాలి అంటే జి. వరలక్ష్మిలా నటించాలి.

ఇక భానుమతి. తర్కంతో అడుగడున తగవులాడే ఈ పాత్రను ధరించి. విషాదంలో హాస్యాన్ని. హాస్యంలో విషాదాన్ని అవలీలగా మేళవించి. తన భావనా బలంతో ఆ పాత్రకు సంపూర్ణ ప్రాణం పోసి, ప్రేక్షకులను దిగ్భ్రాంతులను జేసి. సహజ రూప లావణ్యాలతో ఆ చిత్రంలోవున్న పదహారేళ్ళ కన్యలనే గాక ప్రపంచంలోవున్న జవరాండ్ర నందరిని మరపించి. తన గాన మాధుర్యంతో గంధర్వులనే మెప్పించి. చిత్రం చూసిన పావుగంట వరకు తన పేరే, తన రూపే, తన మాటే తప్ప మరొకటి ప్రేక్షకుల మనసులో మెదలనివ్వని భానుమతి తన వంటి నటి మరి లేరని మరొకసారి రుజువు చేసింది.

ఈ ముఖ్యమైన త్రిభుజంలో జరిగిన సంఘర్షణకు కారకుడైన పాత్రలో హరనాథ్ కనిపించాడు. తనకు తెలిసినంతలో బాగానే నటించాడు. వాసంతి వ్రాయని ఉత్తరం చదివే సీనులో చాలా సహజత్వాన్ని చూపించింది. మాటల్లో ముద్దు కొంత తగ్గిస్తే మరింత రాణిస్తుంది. కథకు పూర్తిగా అనవసరమైన పాత్రలో ప్రజల కడుపుబ్బేలా

"సెంచినప్రేమ"లో భానుమతి, హరనాథ్.





"విష్ణుమాయ" లో కృష్ణకుమారి, కాంతారావు.

నవ్వించి పేరు సంపాదించుకున్నాడు చలం. అతనిలో కొంతచేసి గిరిజ. రేలంగి. రమణారెడ్డి మోతాదు మించని హాస్యం. జానకి మోతాదు మించని విషాదం అందించారు.

దర్శకుడుగా రామినీడు ఈ చిత్రం తీయడం నూటికి తొంభైమందికి సంతోషం కలిగిస్తుంది. ఒకరిద్దరికి విచారం కూడా కలిగిస్తుంది. కారణాలు : హాస్యం యెక్కడా అసహ్యంగా లేదు. ప్రతి మలుపుకి వెనకా ముందులు జాగ్రత్తగా ఆలోచించి యేర్పరిచారు. ముఖ్యమైన మూడు పాత్రలకు వాటి వాటికి తగిన ప్రాముఖ్యం యిచ్చారు. చిన్న పాత్రల చెయిదాలు కూడా ప్రధాన సూత్రంలో కలిపి మెలివేశారు. కాని యింతకు ముందు చిత్రాలకు దీనికి తేడా : వాటిలో దర్శకుడు చెప్పినట్లు సినిమా అంతా పరిభ్రమిస్తే. ఇందులో పాత్రల పోషణకో దర్శకుడు పరిభ్రమిస్తాడు. అయితే యిందులో ఘనత యేమిటీ అంటే యెక్కడా ఒక పాత్రకోసం మరొక పాత్ర బలికాకపోవటం.

లోపాలెంచాలంటే చిన్న తరహావి ఒక అక్కడ ఉన్నవి. రానివారిచే నృత్య

చేయించాలని ప్రయత్నించడం మొదటిది. ఉండవలసిన ఒకటి రెండుచోట్లడిస్సాల్వ్యులు లేకపోవటం మరొకటి. కొద్దిక్షణాలు మాత్రమే కనిపించే రెండు అనవసర దృశ్యాలు వుండటం యింకొకటి. ఇంకా ఒకటో రెండో జాబితా కోసం వేయవచ్చును గాని అవి కూడా చాల స్వల్పమైనవే. కోర్టు వ్యవహారంలో మాత్రం హాస్యం కోసం కొంత అవకతవక ప్రవేశ పెట్టబడిందని మాట మాత్రం అనక తప్పదు.

చిత్రానికి మరొక రెండు భూషణాలు. ఆత్రేయ సంభాషణలు, పెండ్యాల సంగీతం. వాస్తవికత కంటే ఒక మెరుగు వాడిగానే మొదలంటా సాగిన సంభాషణలు ఈ చిత్ర విజయానికి తోడ్పడగలవు. ముఖ్యంగా ముఖ్య పాత్ర త్రయానికి వ్రాయబడినవి హృదయాన్ని, మనసుని ఒకేసారి చూరగొంటాయి. పెండ్యాల సంగీతం అత్యంత ఆహ్లాదకరంగా వుంది. వారి స్వయంప్రతిభ స్పష్టంగా ప్రకాశిస్తున్న ఈ పాటలు మరింత వెలుగొందటానికి తోడ్పడినవి. యివి: అంవానికి మారుపేరైన మల్లాది రచన "సన్న జాజి తీవరోయ్. సంపెంగ పువ్వులోయ్" అర్థవంతమైన ఆత్రేయ ఆక్రోశం "ప్రేమ "పిచ్చి. "అమ్మా అమ్మా." యువతకు, నవతకు చిహ్నమైన సి. నా. రె. శృంగార గీతాలు, వయారానికి మరోమాటైన కొసరాజు పాటలూ. పాడిన వారందరూ- ఘంటసాల, సుశీల, శ్రీనివాస్, స్వర్ణలత, పిఠాపురం, మాధవపెద్ది-బాగా పాడారు. జమునారాణి - బి. గోపాలం కంఠాలు ప్రథమంగా కలిపిన ఘనత పెండ్యాలదే.




"దిల్ ఏక్ మందిర్"లో
మీనాకుమారి

ఆప్తమిత్రులు

శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ వారు నిర్మించిన "ఆప్తమితృలు" చిత్రంలో యన్. టి. రామారావు. కాంతారావు. రేలంగి. మిక్కిలినేని. లంకసత్యం, పెరుమాళ్ళు, కృష్ణకుమారి. రాజసులోచన. కన్నాంబ. ఋష్యేంద్రమణి. రత్నపాప మొదలైనవారు నటించారు. ఈ చిత్రానికి మాటలు పాటలు జూనియర్ సముద్రాల. సంగీతం ఘంటసాల, నృత్యం పసుమర్తి. ఛాయ లక్ష్మణ్‌గోరే. శబ్దం కోటేశ్వరరావు. దర్శకత్వం కె. బి. నాగభూషణం నిర్వహించారు.

ఇందులో వారివారి పాత్రలు చక్కగా నిర్వహించింది కృష్ణకుమారి. గిరిజ కొంత వరకు నయం.



"కానిస్టేబుల్ కూతురు" లో కృష్ణకుమారి, కాంతారావు.

కానిస్టేబుల్ కూతురు

చిత్రకళావారి తెనిగింపు చిత్రం "కానిస్టేబుల్ కూతురు" క్రిందటి నెల విడుదలయింది. ఈ చిత్రంలో చెప్పుకోదగ్గ విషయం : ఇంటర్వల్ ముందు యెంత నిరుత్సాహ పరచింతో, నిర్జీవంగా వుందో, యింటర్వల్ తరువాత అంత రాణింపుకు వచ్చింది. విరామ సమయంలో బయటికి వచ్చి పెదవి విరిచిన పెద్దమనుష్యులే చిత్రం పూర్తిగా చూసిన తరువాత వహ్వా అన్నారు.

కథలో కొత్తదనం కొంత వున్నది. బీద కుటుంబంలో పెరిగిన పిల్ల ఒక ధనవంతుల యువకుని మాటలకు మోసపోవడం. ఇది పాత విషయమే అయినా దీనికి కల్పిన చిలవ పలవలు కొంత కొత్తగానే వున్నవి. నాయిక తండ్రి కానిస్టేబులవటం ఒక విశేషం కాదు. కథలో తండ్రి పాత్రకు యేదో ఒక ఉద్యోగం వుండాలి. అది కానిస్టేబుల్ ఉద్యోగమైంది అంతే. ఎలాగా కానిస్టేబుల్‌ని చేశాముకదా అని ఒకటి రెండు దృశ్యాలలో ఆ పదవిని ఉపయోగించుకున్నారు.

ఎన్నో చిత్రాలకన్నా కొన్ని విషయాలలో యెంతో బాగున్న ఈ చిత్రంలో ముఖ్యమైన లోపం పూర్తిగా అరవవాసన వేస్తున్న హాస్య సన్నివేశాలు. సాఫీగా నడుస్తున్న కథను యివి మొదటి భాగంలో ఎన్ని యిక్కట్లు పెట్టినవో చూసి. విసుగెత్తితే

కాని తెలియదు. రాజబాబు, రమణారెడ్డి, సురభి బాలసరస్వతుల నటన అప్పుడప్పుడు నవ్వు తెప్పించినా అది సరదాగా వచ్చే నవ్వు కాదు. చిరాగ్గా, విసుగ్గా వున్నప్పుడు నిస్పృహలా వచ్చే నవ్వు.

నాయిక అన్న పాత్ర జగ్గయ్య నటనా పటిమకు తగిన పాత్ర. ప్రతి పలుకులో సోదర వాత్సల్యం ఉట్టిపడేలా, ప్రతి చేష్టలో భ్రాతృప్రేమ తొణికిసలాడేలా వీరు చూపిన వెలుగు వేనోళ్ళ కొనియాడదగినది. గుమ్మడికి యిటువంటి పాత్ర కొత్తకాదు. ఆ విధంగా నటించటమూ కొత్తకాదు. కాని అందులోనే ఒక వింతరంగు చూపటం వారికి రివాజైన పని. కాబట్టే పెద్దగా చెప్పుకోనవసరం లేదు కృష్ణకుమారికి యింత విషాదమైన పాత్ర ఈ మధ్యస్తే దొరకలేదు. ఏమధ్యా కూడా యింత యింపుగా విషాదరసాన్ని పోషించలేదు. కాంతారావు, శాంతకుమారి ఫరవాలేదనిపించారు. రాజశ్రీ మేకప్ సరిగాలేదో, సరిగా ఫొటోగ్రాఫ్ చేయబడలేదో కాని చూడటానికి పూర్వమంత ఆకర్షణీయంగా లేదు. క్రొత్త నర్తకి జయలలిత (సంధ్య కుమార్తె) నాట్యం చేసినంత చక్కగా అభినయం చేయలేకపోయింది.

ఇంతకు సంగీతం అసన్య విశ్వనాధన్, రామ్మూర్తి. నకళ్ళ (ఒక్కటి మినహాగా) ఆర్. గోవర్ధనమ్. తమిళ సువాసనలు మొదట ఆస్వాదించటంవల్లనేమో, అంత కమ్మగా లేవు. ఆత్రేయ, చెరువు ఆంజనేయ శాస్త్రి రచనలు కొన్నిచోట్ల బాగా

పి. ఎ. పి. వారి చిత్రంలో నాగేశ్వరరావు, సూర్యకాంతం.



వున్నాయి. తాపీచాణక్య దర్శకత్వం మొదటి భాగంలో తాపీగా, రెండవ సగంలో ధీమాగా సాగింది. విషాద సన్నివేశాలు వీరి చేతిలో మితిమీరకుండా అతిచక్కగా రాణించాయి. "పూవులలె" పాట చిత్రీకరణ, (అన్నయ్య) చాలా మధురంగా, మధుర స్వప్నానికి ప్రతిబింబంలా వుంది.

ఈ నెల విడుదలైన రికార్డులలో ముఖ్యమైనది చిట్టిబాబు వీణాగీతం. వాయించినది త్యాగరాజకృతి 'సామజవరగమన.' 'హిందోళ రాగం. రికార్డు నంబరు జిఇ. 22702, అటు శాస్త్రజ్ఞులనూ, యిటు శాస్త్రం తెలియని వారిని మెప్పించే కత్తిమీద సాము పద్ధతిలో వుంది చిట్టిబాబు వీణా వాదన.

వచ్చే నెల నుంచి
కొత్త శీర్షిక
స్వరలహరి

శ్రీ సుషమవారి "ఈడూ-జోడూ" శతదినోత్సవాల మాటేమోగాని, ఒక మాదిరిగా విజయవంతమైనదనే తెలుస్తున్నది. "మంచి సినిమాలో" అని మొరలెత్తే వాళ్ళందరు సంతోషించదగ్గ విషయం. ప్రతిసారీ యేదో కొత్త కథావస్తువుని తీసుకొని సాహసం చేసే దర్శకులలో తిలక్ ఒకరు. వారి చిత్ర విజయం చిత్రసీమకే విజయం. వ్యక్తిగతంగా నాకూ యెంతో ఆనందంగా వుంది. ఇటువంటి చిత్రాలకు వేలకువేలు డబ్బు రాకపోయినా కనీసం నిర్మాతకు నష్టం రాకపోతే తిరిగ్గా కూచ్చుని మహదానందం పొందడం (మరింకొకరైనా కొత్త యితివృత్తాన్ని పట్టి నిర్మిస్తారేమోనని), యే మదాంరాణీ కథలో విజయవంతమైతే ఓపిగ్గా విచారించడం (అందరూ అదే పని మొదలెడతారేమోనని) పరిపాటయింది. తిలక్‌కి ఒక గులాబీ చెండు.

కోడంబాకం నుంచి మా నిగూఢచారి వ్రాసిన రహస్యలేఖ. రాజ్యలక్ష్మీవారి 'బంది పోటు' ఈ మధ్యనే రషెస్ వేసి నిర్మాతలైన సహతా, డూండీ చూసుకున్నారు. ప్రతి ఫ్రేములోవిఠలాచార్య యోక్షనూ, నిర్మాతల ఆర్థికబలం, యన్.టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, నాగయ్య కళాసంపత్తి, దాశరథి, నారాయణరెడ్డి, ఆరుద్ర కవనసంపద, మహారథి సంభాషణాశక్తి, రవికాంత నగాయిచ్ ఛాయాచిత్ర యుక్తి, ఘంటసాల స్వరలహరి కనబడుతున్నాయి. చిత్రం ఎన్నోచోట్ల శతదినోత్సవాలు జరుపుకోక మానదు. ఇటువంటి శుభ్రమైన చిత్రం విఠలాచార్య తీయటం ఆనందదాయకం.

మనమాట

ఈ నెలనుంచి "జ్యోతి"లో ఉత్తరాల శీర్షిక మొదలుపెట్టాము. జ్యోతిలో పడే సరుకుపై విమర్శగానో, పరామర్శగానో, పొగడ్తగానో, తెగడ్తగానో ఉత్తరాలు రాయాలనే నియమం ఏమీ లేదు. మీ యిష్టం వచ్చిన దానిపై మీ యిష్టం వచ్చినట్టు (ఎవరినీ నొప్పించకుండా) చమత్కారాలూ, మిరియాలూ నూరచ్చు. మాకు నచ్చిన వాటినే ప్రచురించగలమని మనవి.

"జ్యోతి" లో సీరియస్ స్టఫ్ వేసుకోరా? అంతా హాస్యమేనా? అని కొందరు ప్రశ్నిస్తుంటే, "ఏంటి సార్! బొత్తిగా జోకులు తగ్గించేస్తున్నారు?" అని మరికొందరి ఆరోపణ. కనుక చెల్లుకు చెల్లు.

కథలు బావుంటాయి. నిలకడగా కాస్సేపు చదువుకోవచ్చు. కాని, వీలైనంత వెరైటీ చూపించాలని మా ఆశయం. అంచేత రచయితలు అస్తమానం కథలే కాకుండా, చిన్న చిన్న స్కిట్స్, స్కెచెస్, ఎస్సేస్, ఒకటి, రెండు, మూడు పేజీలలో ఇమిడిపోయేవి కూడా పంపించవలసిందిగా మా అభ్యర్థన.

ఉత్తరాలు రాస్తూండండేం? [ఉత్తరాయణానికి]